www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక
శనివారం 31 మే 2025
సంపుటి :07 సంచిక : 05 , పేజీలు : 12 వెల:రూ.5/-



## ఆ దయ్యాలు ఎవరో కవితే చెప్పాలి

- ప్రజల్లో దయ్యాల గురించి ఆసక్తి
- బిఆర్ఎస్-బిజెపి బంధంపై కవితనే చెప్పారు
- మంత్రి పొంగులేటి ఆసక్తికర వ్యాఖ్యలు

# బ్రహ్మోస్‌తో పాక్‌కు నిద్రలేని రాత్రులు



- వందల మైళ్లు చొరబడి ఉగ్రస్థావరాలపై దాడి
- స్వదేశీ తయారీ ఆయుధాలతోనే బుద్ది చెప్పాం
- మన సాయుధ సంపత్తి సత్తాను గుర్తించిన ప్రపంచం
- ఆపరేషన్ సిందూర్ ముగియలేదు
- కాన్పూర్ సభలో ప్రధాని మోడీ ప్రసంగం

కాన్పూర్,మే 30( వెలుతురు):
ఆపరేషన్ సిందూర్ సమయంలో స్వదేశీ ఆయుధ శక్తికి యావత్ ప్రపంచం కళ్లారా చూసిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పాక్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలను మన క్షిపణి వ్యవస్థలు ధ్వంసం చేశాయన్నారు. బ్రహ్మోస్ క్షిపణులు.. శత్రువులకు నిద్రలేని రాత్రులు మిగిల్చాయని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా బ్రహ్మోస్ క్షిపణులు మన దేశ శత్రువులకు నిద్ర లేకుండా చేశాయని ప్రధాని మోడీ అన్నారు. శుక్రవారం ప్రధాని మోడీ ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మోడీ ప్రసంగిస్తూ త్రివిధ దళాలను, ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సోదరీమణుల కోపాన్ని ప్రపంచమంతా చూసిందని తెలిపారు. పాకిస్థాన్ లోపల.. వందల మైళ్ల లోపల.. వారి ఇళ్లల్లోకి చొరబడి ఉగ్రవాద స్థావరాలను నాశనం చేసినట్లు- తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్ గజగజలాడిందని.. దెబ్బతో పాకిస్థాన్ కాళ్ల బేరానికి వచ్చి కాల్పుల విరమణకు విజ్ఞప్తి చేసిందని వెల్లడించారు. ఈ సందర్భంగా భారత సైన్యం పనితీరుపై ప్రధాని ప్రశంసలు కురిపించారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. స్వదేశీ ఆయుధ సామర్థం, మేకిన్ ఇండియా శక్తిని ఇది ప్రపంచానికి చూపించింది. పాకిస్థాన్‌లో

## ఉగ్రచర్యలకు ప్రతీకారం తీర్చుకుంటామని వాగ్దానం చేసా

- వాగ్దానాన్ని నెరవేర్చాక మళ్లీ ఇక్కడకు వచ్చా
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్ పీచమణిచాం
- బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ



## కాళేశ్వరంపై మరోమారు కుట్రలు

- ఈటెలతో హరీష్ రావు రహస్య భేటీ
- కమిషన్ ముందు ఒక్కటే సమాధానం చెప్పాలని నిర్ణయం
- కెసిఆర్ ఆదేశాలతోనే ఈటెలతో హరీష్ భేటీ
- ట్రంప్ ఒత్తిడితో పాక్‌తో యుద్ధం విరమించడం దారుణం
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు విమర్శలు



హైదరాబాద్, మే 30( వెలుతురు):
కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని హరీష్ రావు, ఈటెల రాజేందర్ అవగాహనకు వచ్చారని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు షామిర్ పేటలో

## ప్రధాని ఇమేజ్‌ను డ్యామేజ్ చేసేందుకు కుట్ర

- విదేశీ అజెండాను మోస్తూ శిఖండి రాజకీయాలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి
- ఏలేటి మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్ వెలుతురు మే 30:
సీఎం రేవంత్ రెడ్డి గారు పాకిస్తాన్, అమెరికా అనుకూల విదేశీ అజెండాను మోస్తున్నారనడానికి ఇవాళ కాంగ్రెస్ పార్టీ బాచుపల్లిలో నిర్వహించిన జైహింద్ ర్యాలీలో



## ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు గట్టిగా బుద్ది చెప్పాం

- మరో పదేళ్లయినా కోలుకోకుండా దెబ్బతీసాం
- భద్రతా దళాలకు అమిత్ షా ప్రశంసలు
- కాశ్మీర్ అభివృద్దిని కొనసాగిస్తామని ప్రకటన

శ్రీనగర్,మే 30( వెలుతురు):
పాక్‌పై ప్రతీకార దాడిలో భరాత దళాల సామర్థ్యం అభినందనీయమని, మన సత్తా ఏమిటో చాటాని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. భారత్‌పై దాడిచేస్తే ధీటుగా సమాధానం ఇస్తామన్న ప్రధాని మోడీ





## నేవీ రంగంలోకి దిగివుంటే పాక్ ముక్కలయ్యేది

- నేవీ మౌనంగా ఉంటూనే శత్రువుకు దడ పుట్టించింది
- ఐఎన్ఎస్ విక్రాంత్‌పై నుంచి పాకిస్థాన్‌కు రాజ్‌నాథ్ వార్నింగ్

న్యూఢిల్లీ,మే 30( వెలుతురు):
పాకిస్థాన్‌కు భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాస్ వార్నింగ్ ఇచ్చారు. పాకిస్థాన్‌తో యుద్ధం జరిగినప్పుడు భారత నేవీ కనుక రంగలోకి దిగి ఉంటే.. పాకిస్థాన్ నాలుగు ముక్కలై ఉండేదని అన్నారు. యుద్ధం సమయంలో భారత నేవీ మౌనంగా

## హుస్నాబాద్ కేంద్రంగా ఆయిల్ ఫాం ఉత్పత్తి

- రైతులు ఆయిల్ ఫాం సాగు పై దృష్టి సారించాలి
- రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది..
- మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ వెలుతురు మే 30:
పోతారం ఎస్ శుభం గార్డెన్స్ లో ఆయిల్ ఫాం సాగు మరియు విస్తరణ పై రైతులకు అవగాహన సదస్సు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి ,జిల్లా కలెక్టర్ మను చౌదరి,అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ ఇతర ముఖ్య నేతలు, అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫాం సాగు పై దృష్టి సారించాలి 5 ఎకరాలు ఉన్న వారు మీకు నచ్చిన పంట వేసుకోండి ఐదు ఎకరాల పైన ఉన్నవారు ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఆయిల్ ఫాం సాగు చేయండి ఆయిల్ ఫాం ద్వారా లాభాలు వస్తున్నాయి వరి,పత్తి,మామిడి,మిరప ఏ పంటలు వేసిన ఇబ్బందులు వస్తున్నాయి





## రాజకీయ కక్షతోనే కాళేశ్వర కమిషన్ ఏర్పాటు

- కమిషన్ ముందు చర్చించే అంశాలపై కెసిఆర్ చర్చలు
- హరీష్ రావుతో సుదీర్ఘంగా చర్చించిన కెసిఆర్

గజ్వేల్,మే 30( వెలుతురు):
కేవలం రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం విచారణ కమిషన్ ఏర్పాటు- చేసిందని కేసీఆర్ ఆరోపణలు చేశారు. జూన్ 5న కేసీఆర్, జూన్ 9న హరీష్ రావు కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణలో వినిపించాల్సిన వాదనలు, వివరణలపై చర్చలు



## సైన్యం సాహసాన్ని తక్కువ చేస్తారా

- ఆపరేషన్ సిందూర్‌పై విమర్శలా
- పివోకెను పాక్ అప్పగించింది కాంగ్రెస్ కాదా
- రేవంత్, రాహుల్ విమర్శలు దేనికి సూచన
- పాక్‌కు మద్దుతుగా మాట్లాడడం దుర్మార్గం
- కవిత వ్యవహారంతో బిజెపికి సంబంధం లేదు
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




న్యూఢిల్లీ,మే 30( వెలుతురు):
భారత సైన్యం విజయాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్‌రెడ్డికి అది భాజపా కార్యక్రమంగా

## సంపద సృష్టిలో పారిశ్రామికవేత్తలే కీలకం

- ఎఐలో పెట్టుబడులకు వారు ముందుకు రావాలి
- పివి దార్శనికతతోనే ఆర్థిక సంస్కరణల ఫలాలు
- ఇంటర్‌నెట్‌తో మొదలు అనేక విప్లవాలు రాక
- అమరావతిలో తొలి క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు
- సిఐఐ సదస్సులో సిఎం చంద్రబాబు కీలక ఉపన్యాసం

న్యూఢిల్లీ,మే 30( వెలుతురు):
సంపద సృష్టి జరగకపోతే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేమని.. సంపద సృష్టి పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమవుతుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సంపద సృష్టిలో ఏపీకి పారిశ్రామిక వేత్తలు సహకరించాలని కోరారు. పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు దేశగతిని మార్చేశాయన్నారు. 1990లో ఇంటర్‌నెట్ విప్లవం వచ్చిందని, దాన్ని ముందుగా అందుకున్న వాళ్లలో తానూ ఒకడినని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్‌కు జనాభా అనుకూలత ఉందన్న చంద్రబాబు.. డెమోగ్రాఫిక్ డివిడెండ్‌ను భారత్ సరిగ్గా ఉపయోగించుకోవాలన్నారు. దిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రభుత్వ విధానాలు, ఏపీలో అభివృద్ధి, పెట్టబడుల అవకాశాలను వివరించారు. గతంలో ఉమ్మడి ఏపీ సీఎంగా ఉన్నప్పుడు వరుసగా 7-8 ఏళ్లు సీఐఐ సదస్సులు నిర్వహించాం. మొదటి నుంచి పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ వచ్చానని చంద్రబాబు వివరించారు.




## గిరిజన గ్రామానికి రాచబాట

- ఇచ్చిన హామీ మేరకు రహదారి నిర్మాణం
- వెల్లడించిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

అమరావతి,మే 30( వెలుతురు):
ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ మేరకు అల్లూరి జిల్లా లక్కవరం నుంచి చీడిగొండ వరకూ రహదారిని నిర్మించినట్లు పవన్ తెలిపారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా



## బిఆర్ఎస్ హయాంలో రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు

- లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు
- కాళేశ్వరం ప్రపంచ అద్భుతాల్లో ఒకటి
- తొమ్మిదేళ్ల తెలంగాణ విజయంపై కెటిఆర్ ప్రసంగం




హైదరాబాద్,మే 30( వెలుతురు):
తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. పదేండ్లలో

https://epaper.velthuru.com



(మొదటి పేజీ తరువాయి..)

## ఆ దయ్యాలు ఎవరో కవితే చెప్పాలి

హైదరాబాద్,మే 30( వెలుతురు):

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యవహారం ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యవహారంపై తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పందించారు. శుక్రవారంగాంధీభవన్‌లో మీడియాతో మంత్రి పొంగులేటి చిట్‌చాట్ చేశారు. కవిత ఎపిసోడ్ టీ- కప్పులో తుఫాన్ అని కొట్టిపారేశారు. ఒకరు ఆడమంటారు మరొకరు ఆడతారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కటి కాదు చాలా తప్పులు చేశారని... అన్నిటికి శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ దగ్గర దెయ్యాలు ఉన్నాయని కవిత అంటున్నారని.. ఆ దెయ్యాలు ఎవరో కవితనే చెప్పాలని అన్నారు. దేవుడు, దెయ్యాలు అంటున్న కవిత నోరు ఎందుకు విప్పడం లేదని ప్రశ్నించారు. కవిత నోరు విప్పాలని.. ఆమె ఏం చెబుతుందో వినాలని తాము కూడా చూస్తున్నామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌కి బీజేపీతో బంధం ఉందని కవిత స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. బీజేపీ ఎమ్మెల్యే కూడా ఈ విషయాన్ని అంగీకరించారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. మాజీమంత్రి కేటీఆర్‌కు ఈడీ అంటే ఉత్సాహం ఎక్కువగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈడీ అధికారులు తన ఇంటికి ఎప్పుడూ రాలేదని... వారు తన ఇంటికి ఎందుకు రావట్లేదో.. కేటీఆర్ అడిగితే బాగుంటుందని చెప్పారు. ఢిల్లీలో బీజేపీ, బీఆర్ఎస్‌కు దోస్తానా ఉందని ఆరోపించారు. కవితనే ఆ విషయం స్వయంగా చెబుతున్నారని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం లేదని ప్రతిపక్షాలు చెబుతున్నాయి.. కానీ అర్ధరాత్రయినా రాహుల్‌గాంధీని కలిసే చనువు రేవంత్‌రెడ్డికి ఉందని స్పష్టం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలోని భూభకాసురుల సంగతి త్వరలో తెలుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు ఎవరిని పిలవాలో తమ ప్రభుత్వం చెప్పదని తేల్చిచెప్పారు. ప్రభుత్వమే చెప్పేది ఉంటే కేసీఆర్‌నే ముందు పిలవాలని చెప్పేవాళ్లమని అన్నారు. కాళేశ్వరంలో ఎల్ అండ్ టీ- కంపెనీ కూడా ముద్దాయిగా ఉందని చెప్పారు. తప్పు చేసి దొరికి కూడా తండ్రి, కొడుకులు(కేసీఆర్, కేటీ-ఆర్) దబాయిస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ వచ్చిన తర్వాత తప్పుచేసిన వారిపై సీరియస్ యాక్షన్ ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.

## ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం

ప్రకటన మేరకు పాక్‌కుమన దెబ్బను చూపామని అన్నారు. పాకిస్థాన్ దుశ్చర్యలను దీటుగా తిప్పికొట్టిన భారత సరిహద్దు భద్రతా దళాలపై అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అలాగే కాశ్మీర్‌లో చేపట్టిన అభివృద్ధి కొనసాగుతుందన్నారు. దీనిని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు. ఉగ్రదాడులతో ఆపాలనుకుంటే కఠినంగా జవాబిస్తామని హె÷-చరించారు. ఇటీవల చేపట్టిన సైనిక ఆపరేషన్ సమయంలో పాక్‌లోని 118 పోస్టులను మన దళాలు ధ్వంసం చేశాయని అన్నారు. వారి సమాచార, నిఘా నెట్‌వర్క్‌ను కూల్చివేశాయన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారిగా జమ్మూ కశ్మీర్‌లో పర్యటించిన ఆయన.. బీఎస్ఎఫ్ కొట్టిన దెబ్బకు శత్రుదేశం కోలుకునేందుకు ఏళ్లు పట్టే అవకాశం ఉందన్నారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా మనం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిస్పందనగా పాకిస్థాన్ సైన్యం మన సరిహద్దులోని పౌరులపై దాడులు చేసింది. వీటిని మన బీఎస్ఎఫ్ దళాలు దీటుగా తిప్పికొట్టాయి. దాదాపు 118 పాక్ పోస్టులను ధ్వంసం చేశాయి. శత్రువుల నిఘా వ్యవస్థను ఒక్కొక్కటిగా కూల్చివేశాయి. వాటిని పునరుద్ధరించేందుకు శత్రువులకు దాదాపు నాలుగు నుంచి ఐదేళ్లు పడుతుందని అమిత్ షా పేర్కొన్నారు. బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ నుంచి తనకు అందించిన సమాచారం ప్రకారం.. పాక్ సైనిక సమాచార, నిఘా వ్యవస్థలకు భారీ దెబ్బ తగిలిందన్నారు. కొంతకాలం పూర్తి సమాచార ఆధారిత యుద్ధాన్ని చేసే పరిస్థితిలో వారు లేరన్నారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ సంసిద్ధతపై అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అప్రమత్తంగా ఉంటూ స్పష్టమైన వ్యూహాలను విజయవంతంగా అమలు చేశారని కొనియాడారు. భారత సరిహద్దులో ఎటు-వంటి దాడులు జరిగినా మొదట ఆ భారాన్ని మోసేది బీఎస్ఎఫ్ జవాన్లేనని అన్నారు. జమ్మూ కశ్మీర్‌లో రెండు రోజుల పర్యటనలో భాగంగా.. ఇటీ-వల పాకిస్థాన్ జరిపిన దాడుల సందర్భంగా నష్టపోయిన కుటు-ంబాలను అమిత్ షా పరామర్శించారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న ఇళ్లు, వ్యాపార కేంద్రాలు, ప్రార్థనా మందిరాలకు సంబంధించిన పరిహార ప్యాకేజీని కేంద్రం త్వరలో ప్రకటిస్తుందన్నారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న పలు ప్రాంతాలను పరిశీలించిన ఆయన అక్కడి స్థానికులతో మాట్లాడారు.

## నేవీ రంగంలోకి దిగివుంటే పాక్ ముక్కలయ్యేది

ఉంటూనే.. శత్రువుల గుండెల్లో దడ పుట్టించిందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా నేవీ పాత్రను ఆయన కొనియాడారు. రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం ఐఎన్ఎస్ విక్రాంత్‌ను సందర్శించారు. ఐఎన్ఎస్ విక్రాంత్‌పై నిలబడి పాకిస్థాన్‌కు వార్నింగ్ ఇచ్చారు. కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ' 1971లో భారత్, పాకిస్థాన్‌ల మధ్య యుద్ధం జరిగినప్పుడు భారత నేవీ కూడా యుద్ధంలో పాల్గొంది. భారత నేవీ దెబ్బకు పాక్ రెండుగా చీలిపోయింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత నేవీ రంగంలోకి దిగి ఉంటే.. ఈసారి పాక్ నాలుగు ముక్కలు అయ్యేది. ఆపరేషన్ సిందూర్ సమయంలో నేవీ మౌనంగా తన పని చేసుకుపోయింది. ప్రతీ భారతీయుడ్ని ఆశ్చర్యపరిచింది. మౌనంగా ఉంటూనే .. పాక్ ఆర్మీని ఓడించటంలో విజయవంతం అయింది. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా ఎయిర్‌ఫోర్స్ పాక్ టెర్రర్ బేస్‌లను ధ్వంసం చేసింది. అప్పుడు భారత నేవీ బలగాలు ఎంతో దూకుడుగా అరేబియా మహా సముద్రంలో మోహరించాయి. పాక్ నేవీ.. నీటి సరిహద్దులు దాటి ఇటు-వైపు రావడానికి ధైర్యం చేయలేకపోయింది. పాకిస్థాన్ చాలా అదృష్టం చేసుకుంది. ఒకవేళ ఆపరేషన్ సిందూర్ సమయంలో నేవీ రంగంలోకి దిగి ఉంటే పాక్ పరిస్థితి దారుణంగా ఉండేది. ఇప్పటి వరకూ జరిగిందంతా వామ్ అప్ మాత్రమే. ఈసారి పాకిస్థాన్ యుద్ధానికి దిగితే.. నేవీ కూడా రంగంలోకి దిగుతుంది. అప్పుడు పాక్ పరిస్థితి ఏమవుతుందో ఆ దేవుడికే తెలియాలని అన్నారు.

## రాజకీయ కక్షతోనే కాళేశ్వర కమిషన్ ఏర్పాటు

జరిపారు. ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో కేసీఆర్, హరీష్‌రావు భేటీ ముగిసింది.. సుమారు మూడున్నర గంటలపాటు సమావేశం కొనసాగింది. కాళేశ్వరం కమిషన్ ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన విచారణపై కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరంపై ఎన్‌డీఎస్ఏ ఇచ్చిన రిపోర్టును నిర్మాణ సంస్థను తప్పు పట్టడంపై చర్చించారు. ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా బ్యారేజీపై రిపోర్ట్ ఎలా ఇస్తారన్న ఎల్ అండ్ టీ సంస్థ ప్రశ్నని కమిషన్ ఎదుట ప్రస్తావించాలని నిర్ణయించారు. నిర్మాణ సంస్థ లేఖతో ఎన్‌బీఎస్ఏ నివేదికలో డొల్లతనం బయటపడిందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు శంకుస్థాపన నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకు జరిగిన పక్రియనంతా వివరించేందుకు వీలుగా తగినంత సమయం ఇవ్వాలని కమిషన్ కోరనున్నట్లు నిర్ణయించారు.కాగా.. కాళేశ్వరం బ్యారేజీలపై న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కావాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇటీ-వల తెలిసింది. జూన్ 5న కమిషన్ ఎదుట విచారణకు హాజరుకావాలని ఈ నెల 21న జస్టిస్ ఘోష్ నోటీసు పంపారు. దానికి స్పందించి హాజరుకావాలా లేదా అన్నదానిపై కేసీఆర్ న్యాయ నిపుణులతోనూ, పార్టీ నాయకులతోనూ చర్చిస్తున్నారు. కమిషన్ ఎదుట హాజరై అభిప్రాయాలను చెప్పడమే మంచిదని, కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాధాన్యం, తక్కువ సమయంలోనే నిర్మించిన తీరు ఇలా అనేక అంశాలను కమిషన్‌కు వివరించవచ్చని నాయకులు చేసిన సూచనతో ఏకీభవించిన కేసీఆర్ హాజరుకావాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

## గిరిజన గ్రామానికి రాచబాట

రోడ్డు నిర్మాణానికి సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. ఎన్నికల హామీ మేరకు లక్కవరం నుంచి చీడిగొండ వరకూ రూ.87.19 లక్షల వ్యయంతో 1.01కి.మీ. రహదారిని నిర్మించినట్లు పవన్ పేర్కొన్నారు. గిరిజన గ్రామాలు, ÷ుఏ ప్రాంతాలకు రహదారులు నిర్మించాలనే ఉద్దేశ్యంతో కేంద్రం చేపట్టిన ఃఓఆకఃఆక పథకంలో భాగంగా ఈ రహదారిని నిర్మించినట్లు- తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం ద్వారా దాదాపు 183 మంది గిరిజనులకు రహదారి సమస్య పరిష్కారం అయ్యిందని పవన్ వెల్లడించారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా గిరిజన ప్రాంతాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని పవన్ చెప్పారు. అందులో భాగంగా రూ.1000 కోట్ల నిధులతో అడవి తల్లి బాట కార్యక్రమం చేపట్టి మౌలిక సదుపాయాలు కల్పిస్తూ గిరిజనులను అభివృద్ధికి చేరువ చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు.

# బ్రహ్మోస్‌తో పాక్‌కు నిద్రలేని రాత్రులు

వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉగ్రస్థావరాలను నాశనం చేశాం. భారత ఆయుధాలు, క్షిపణి వ్యవస్థలు పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి శత్రువులను గడగడలాడించాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కాన్పుర్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ఆయన.. అమేథీలోని ఏకే203 రైఫిల్ ఉత్పత్తి ప్రారంభమైందన్నారు. భారత సైన్యం దాడులకు దిగివచ్చిన పాకిస్థాన్.. యుద్ధాన్ని ముగించాలంటూ వేడుకుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అణ్వాయుధ బెదిరింపులకు భారత్ బయపడదని, దాని ఆధారంగా నిర్ణయాలు తీసుకోదన్నారు. పాకిస్థాన్ కుట్రలు, కుతంత్రాలు ఇక పనిచేయవని స్పష్టం చేశారు. ప్రతి ఉగ్రదాడికి తగిన సమాధానం చెప్పడమే భారత్ సిద్ధాంతమన్నారు. అందుకు సమయం, అనుసరించే విధానాన్ని సాయుధ బలగాలే నిర్ణయిస్తాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉగ్రదాడులపై భారత్ ఎప్పుడూ తీవ్రంగా స్పందిస్తుందని.. సైన్యం సమయం, ప్రణాళికలు వేసుకుని దాడి చేస్తుందని చెప్పుకొచ్చారు. ఇక అణు బెదిరింపులకు భారత్ ఎప్పుడూ భయపడదని తెలిపారు. స్వచ్ఛమైన కాన్పూర్ శైలిలో చెప్పాలంటే.. శత్రువు ఎక్కడున్నా వాళ్ల అంతు చూస్తామని మోడీ హెచ్చరించారు. కేవలం స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఆయుధాలనే ఆపరేషన్ సిందూర్‌లో ఉపయోగించినట్లు- చెప్పారు. ప్రపంచమంతా మేక్ ఇన్ ఇండియా శక్తిని.. మన దేశీ ఆయుధాలను చూసిందన్నారు. ఇక మన బ్రహ్మోస్ క్షిపణులు శత్రు భూభాగంలోకి ప్రవేశించి లక్ష్యాలను గుర్తించి విధ్వంసం సృష్టించిందని వెల్లడించారు. రక్షణ రంగంలోని పెద్ద కంపెనీలన్నీ ఉత్తరప్రదేశ్‌లోనే ఉన్నాయని.. అమేథీకి సమీపంలోనే ఏకే-203 రైఫిల్ ఉత్పత్తి ప్రారంభమైందని చెప్పారు. బ్రహ్మోస్ కొత్త చిరునామా ఉత్తరప్రదేశేనని మోడీ ప్రకటించారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్ర దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో భారత ప్రభుత్వం.. పాకిస్థాన్‌పై కఠిన నిర్ణయాలు తీసుకుంది. సింధు జలాలు నిలిపేసింది. వీసాలను రద్దు చేసింది. అలాగే అటారీ సరిహద్దు నిలిపేసింది. ఇక మే 7న పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. అంతేకాకుండా పాకిస్థాన్ వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయి. ఈ కార్యక్రమంలో సిఎం యోగి ఆదిత్యానాథ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉగ్రచర్యలకు ప్రతీకారం తీర్చుకుంటామని వాగ్దానం చేసా

పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేస్తామని బిహార్ పర్యటన సందర్భంగా గతంలో తానిచ్చిన హామీ నెరవేర్చానని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ప్రతిదాడి చేసి ప్రతీకారం తీర్చుకున్నామని అన్నారు. భారత్ మహిళల సిందూరం శక్తి ఎలా ఉంటుందో పాకిస్థాన్ చూసిందని ప్రధాని మోదీ అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ తమకు రక్షణగా ఉందని ఉగ్రవాదులు భావిస్తున్నారని, వారికి సైతం భారత్ దెబ్బ ఎలా ఉంటు-ందో రుచి చూపించామని ఎద్దేవా చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ బిహార్ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఆయన కరకట్‌లో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. శ్రీరాముడు ఒక్కసారి మాట ఇచ్చారంటే.. దానికి కట్టుబడి ఉంటారన్నారు. అదే విధానాన్ని తామూ అనుసరిస్తున్నట్లు తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి జరిగిన రెండో రోజు అంటే మే 24వ తేదీన బిహార్‌లో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేస్తామంటూ బిహార్‌లోని మధుబన్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రకటించారు. నాడు ఇచ్చిన మాటకు కట్టు-బడి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ వాగ్దానం చేసిన 35 రోజులకు మళ్లీ తాను బిహార్‌కు వచ్చానని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. అంతేకాదు.. పాకిస్థాన్‌ను మోకాళ్లపై నిలబెట్టామని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇది నయా భారత్ శక్తి అంటూ ఆయన అభివర్ణించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు భారత్ శక్తి బాగా అర్థమైందన్నారు. అయితే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ జరుపుతున్న పోరు ఆగలేదని స్పష్టం చేశారు. మరోసారి ఈ తరహా దాడి జరిగితే మాత్రం పాము తలను నాశనం చేస్తామని ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌ను ప్రధాని మోదీ పరోక్షంగా హెచ్చరించారు. మరికొన్ని నెలల్లో బిహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి అధికారం చేజిక్కించుకోవాలని ఎన్డీయే కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్న సంగతి తెలిసిందే. జేడీయూ అధినేత నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 80 స్థానాలను గెలుచుకుని అతి పెద్ద పార్టీగా అవతరించింది. ఇవే ఎన్నికల్లో జేడీయూ 45 స్థానాలకు కైవసం చేసుకుంది. మిత్ర ధర్మంలో భాగంగా సీఎం పదవి నితీశ్ కుమార్ చేపట్టారు. అదీకాక.. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 29 స్థానాలను ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు గెలుచుకున్న విషయం విదితమే.


## కాళేశ్వరంపై మరోమారు కుట్రలు

రహస్యంగా కలిశారని అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు ఒక ఫామ్ హౌస్ లో సీక్రెట్‌గా కలిశారని ఆరోపించారు. కేసీఆర్ చెప్పారు కాబట్టే హరీష్, ఈటల కలిశారన్నారు. కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని మాట్లాడు కున్నారన్నారు. ఈ అంశంపై ఈటల రాజేందర్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని వందసార్లు చెప్పామన్నారు. కవిత బీజేపీ మీద సర్జికల్ సర్జికల్ స్ట్రయిక్ర్ చేస్తోందని.. దానిపై బీజేపీ సమాధానం చెప్పాలన్నారు. భాజపా, భారాస సయోధ్య గురించి కవిత ఇప్పుడు బయటపెడుతున్నారు. బండి సంజయ్‌ను భాజపా అధ్యక్ష పదవి నుంచి అన్యాయంగా తొలగించలేదా? భారాసతో దోస్తీకి అడ్డుగా ఉన్నందుకే సంజయ్‌ను తొలగించింది వాస్తవం కాదా? భాజపా నేతల ప్యాకేజీల గురించి రాజాసింగే చెబుతున్నారు. రాజాసింగ్ మాటలకు ఆ పార్టీ పెద్దలు సమాధానం చెప్పాలి. షామీర్‌పేటలోని ఓ ఫామ్‌హౌస్‌లో ఈటల రాజేందర్, హరీశ్‌రావును కలిశారు. ఇద్దరూ కలిసి కేసీఆర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. ఈటల రాజేందర్.. మోదీ పార్టీలో ఉన్నారా?కేసీఆర్ పార్టీలో ఉన్నారా? కాళేశ్వరం స్కామ్ నుంచి బయటపడేందుకు ఈటల.. కేసీఆర్‌తో చేతులు కలుపుతున్నారని మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్ కేసీఆర్ కు ఏటీఎంలా మారిందని ఆనాడు జేపీ నడ్డా ఆరోపించారు. ఆ ఆరోపణలను ఈటల నిజం చేస్తారా? లేక కేసీఆర్ తో ఉన్న పాత దోస్తీతో అబద్ధాలు చెప్తారా? ఈటల బీజేపీ మనిషా.. ఎవరి మనిషో విచారణ రోజు బయటపడుతుందన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల వాస్తవాలు చెప్పాలి. దొంగలుదొంగలు ఊర్లు పంచుకున్నట్లు చేశారని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. భారత్- పాక్ అంశపై స్పందించారు. పాక్‌పై యుద్ధం సరిగా చేయక ట్రంప్‌కు భయపడి.. విరమించుకున్నారని ఆరోపించారు. ట్రంప్ తలదూర్చేందుకు ఎందుకు అవకాశం ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. యుద్ధంలో సాధించింది ఏంటి? కోల్పోయింది ఏంటి? చెప్పే బాధ్యత కేంద్రం మీద లేదా? అని ప్రశ్నించారు. సమాధానం చెప్పాల్సింది పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని.. ఇందిరమ్మ గొప్పతనం పార్లమెంట్ రికార్డ్స్ చూసి కిషన్ రెడ్డి మాట్లాడాలని కాంగ్రెస్ చీఫ్ మహేష్‌గౌడ్ అన్నారు. ఇందిరమ్మ అసలు సిసలైన ఉక్కుమనిషి అని కొనియాడారని... సర్జికల్ స్ట్రయిక్ సీక్రెట్ దాన్ని కూడా బీజేపీ నాయకులు రాజకీయాల కోసం బయటకి చెప్తున్నారన్నారు. సర్జికల్ స్ట్రయిక్స్ చేసి గొప్పలు చెప్పుకొంటున్నారు.. అప్పట్లో ఇందిరా గాంధీ వందల కొద్దీ సర్జికల్ స్ట్రయిక్స్ చేసినా ఏనాడూ చెప్పుకోలేదని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.. ఇందిరాగాంధీ గొప్పతనాన్ని ఆనాడు వాజ్‌పేయీ కూడా గుర్తించి.. అపర కాళీ అని మెచ్చుకున్నారని గుర్తు చేశారు. అసలు ఇందిరాగాంధీకి.. మోదీకి పోలిక ఏంటని ప్రశ్నించారు. భారత్-పాక్ యుద్ధం ఎందుకు ఆపారో చెప్పాలని డిమాండ్ చేశారు యుద్ధానికి తాము సంపూర్ణ మద్దతిచ్చామని చెప్పారు. యుద్ధం వాస్తవాలేంటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం కేంద్రంపైన ఉందన్నారు. రాహుల్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.

## సైన్యం సాహసాన్ని తక్కువ చేస్తారా

కనిపిస్తుందా అని మండిపడ్డారు. మన ఎంపీలు పార్టీలను పక్కన పెట్టి ప్రపంచమంతా తిరుగుతున్నారు. 'ఆపరేషన్ సిందూర్' ఎందుకు చేయాల్సి వచ్చిందో ప్రపంచానికి చెబుతున్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..అసలు పీవోకేను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు?. కాంగ్రెస్ కారణంగానే పీవోకే అంశం రావణ కాష్టంగా రగులుతూనే ఉంది. ఉగ్రవాదులు దాడి చేస్తే గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లాగా సంతాపాలతో సరిపుచ్చుకోలేదు. పాక్ భూభాగంలోకి వెళ్లి మరీ సర్జికల్ స్ట్రయిక్ర్ చేసింది మోదీ సర్కారు. పహల్గాం దాడి తర్వాత పాకిస్థాన్‌కు ఎలా నరకం చూపించామో ప్రపంచం చూసిందని కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గం అన్నారు.. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'మన పాకిస్థాన్' అని అన్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి మనస్సులో ఏముందో అదే బయటకు వచ్చిందని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీకి ఈ జన్మలో ప్రధాని అయ్యే అవకాశం లేదని పేర్కొన్నారు. అసలు పివొకెను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వల్లే పివొకె అంశం ఇంకా రావణ కాష్టంగా రగులుతూనే ఉందని అన్నారు. ఉగ్రవాదులు దాడి చేస్తే.. గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లా సంతాపాలతో సరిపుచ్చుకోలేదని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆపరేషన్ సిందూర్, కాల్పుల విరమణపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశ ప్రజలు కోరుకున్నారు.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదులకు ప్రధాని మోదీ తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ దెబ్బకు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం అయ్యాయన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను భారత సైన్యం స్పష్టంగా వివరించిందని.. ఇది ఎవరికీ తెలియకుండా జరిగింది కాదని పేర్కొన్నారు. భారత్ తమపై దాడులు చేసిందని పాక్ ప్రధాని కూడా ప్రపంచ దేశాల ముందుకు ఒప్పుకున్నారని.. కానీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, రాబర్ట్ వాద్రా ఈ విషయంలో వితండవాదం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్, రాబర్ట్ వాద్రా, రేవంత్‌రెడ్డి.. ముగ్గురూ దేశ సైనికశక్తిని తక్కువ చేసి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైన్యం విజయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని అన్నారు. ఏం సాధించారని తిరంగా ర్యాలీలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు.. సైన్యం విజయాన్ని తిరంగా ర్యాలీ పేరుతో దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్ రెడ్డికి అది బీజేపీ కార్యక్రమంగా కనిపిస్తుందా అని ప్రశ్నించారు. తిరంగా ర్యాలీలు బీజేపీ జెండాతో కాదని.. జాతీయ జెండాలతో నిర్వహిస్తున్నామని కౌంటర్ ఇచ్చారు. తిరంగా ర్యాలీ రాజకీయ కార్యక్రమం కాదని అనేక సార్లు చెప్పామని గుర్తు చేశారు. 1971లో భారత సైన్యం లాహోర్ వరకు వెళ్లితే.. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఆర్మీని తిరిగి వెనక్కి పిలిపించారని ఆరోపించారు. అప్పట్లో 91 వేల మంది పాక్ సైనికులను భేషరతుగా విడుదల చేశారని అన్నారు. కిషన్‌రెడ్డి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అంశంపై స్పందించారు. బీజేపీపై కవిత ఆరోపణలు చేయడం ఏంటి? కవిత ఎందుకు జైలుకు పోయింది? వాళ్లకు ఉన్న క్రెడిట్ ఏంటి? అని ప్రశ్నించారు. ఇది డాడీ డాటర్, సిస్టర్ బ్రదర్ సమస్య అని స్పష్టం చేశారు. అది ఓ డ్రామా.. వాళ్ళ డ్రామాలో తాము భాగస్వామ్యం కాదలచుకోలేదని తెలిపారు. ఆ సమస్య పార్టీ అంతర్గత, ఫ్యామిలీ అంతర్గత సమస్య కావొచ్చు.. తెలంగాణ ప్రజలకు సంబంధం లేని అంశమని.. కవిత ఎపిసోడ్ పై ఎవరు.. ఏ పార్టీ స్పందించొద్దన్నారు.. మా పార్టీ నేతలు కూడా ఇలాంటి అంశంపై స్పందించాల్సిన అవసరం లేదన్నారు. అది అధికారం, ఆస్తి కోసమో జరుగుతున్న ఘర్షణ.. దాన్ని రాజకీయ, తెలంగాణ అంశంగా చూడొద్దని కిషన్‌రెడ్డి తెలిపారు. బీజేపీలో మెర్జ్ కోసం ఎవరితో చర్చలు జరిపారో? డాడీ కేసీఆర్ బయట పెట్టాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ఓ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, ఆ కంపెనీలో వీరంతా డైరెక్టర్లు, వాళ్ల మధ్యలో ఆస్తుల కొట్లాట. లేక అధికార ఘర్షణలపై మేము ఎందుకు మాట్లాడాలి? తెలంగాణ ప్రజలకు సంబంధించి విషయం వస్తే తప్పకుండా మాట్లాడుతాం అని కిషన్ రెడ్డి అన్నారు.

## సంపద సృష్టిలో పారిశ్రామికవేత్తలే కీలకం




ప్రస్తుతం ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. సీసీ కెమెరాలు, సెన్సార్లు, ఐఓటీలు.. ఇలా చాలా టెక్నాలజీ వచ్చింది. ఇప్పుడు సమాజానికి కావాల్సింది పారిశ్రామికవేత్తలే. నేను నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఉన్నా.. చాలా మంది నాయకులను చూశాను. సరైన సమయంలో సరైన నాయకుడిగా మోదీ ప్రధానిగా ఉన్నారు. మోదీ నాయకత్వం.. దేశానికి ఓ ప్రధాన బలం అన్నారు. అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాం. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నాను.. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటున్నాను. విశాఖలో టీసీఎస్ మొదలవుతోంది.. ఆర్సెల్లార్ మిట్టల్ పరిశ్రమ ప్రారంభం కాబోతోంది. విశాఖకు గూగుల్ రాబోతోంది. ఏపీలో గ్రీన్ ఎనర్జీకి మంచి అవకాశాలు ఉన్నాయని వివరించారు. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ.. అన్నింటిలోనూ ఏపీ ముందు వరుసలో ఉంది. గ్రీన్ ఎనర్జీ కోసం ఎన్నో కంపెనీలు చాలా ఆసక్తిగా ఉన్నాయి. ఏడాదిలో రూ.5లక్షల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు అందుకున్నాం. ఈ ప్రాజెక్టుల ద్వారా నాలుగున్నర లక్షల ఉద్యోగాలు వస్తాయి. మైనింగ్, టూరిజంలోనూ ఏపీలో మంచి అవకాశాలు ఉన్నాయని బాబు అన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటవుతోంది. 175 నియోజకవర్గాల్లో 175 పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తాం. ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త రావాలన్నదే నా లక్ష్యం అన్నారు. దావోస్‌లో ఏటా పారిశ్రామికవేత్తల సదస్సు జరుగు తుందని, అక్కడికి వెళ్లొద్దని కొందరు తనకు సూచించారని చంద్రబాబు తెలిపారు. అక్కడ ప్రముఖులతో సంబంధాల దృష్ట్యా పేదలు ఓట్లు వేయరని చెప్పారని గుర్తు చేశారు. ఆ సమయంలో ప్రధాని కూడా దావోస్ వెళ్లలేదని పేర్కొన్నారు. 1995 నుంచి తాను మాత్రమే దావోస్‌కు తరచూ వెళ్తున్నానని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. సంపద సృష్టి జరగాలని, అది పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమని ఉద్ఘాటించారు. సంపద సృష్టి ద్వారానే పేదల ఆదాయం పెరుగుతుందని స్పష్టం చేశారు. ఏపీ అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వ విధానాలపై ప్రసంగించారు. ఆదాయం పెరిగితే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చని వెల్లడించారు. సరైన సమయంలో దేశానికి ప్రధానిగా నరేంద్రమోదీ ఉన్నారని ప్రశంసించారు. భారత్‌కు మోదీ నాయకత్వం ప్రధాన బలమని కొనియాడారు. చైనా ఆర్థిక వ్యవస్థ భారత్‌కు నాలుగున్నర రెట్లు-, అలాగే అమెరికా ఆర్థిక వ్యవస్థ ఏడు రెట్లు ఎక్కువని వివరించారు. సరైన పాలసీలు రూపొందిస్తే మన ప్రగతిని ఎవరూ ఆపలేరని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. దేశానికి రానున్న పదేళ్లు అత్యంత కీలకమని అన్నారు. హైదరాబాద్ బ్రౌన్ ఫీల్డ్ సిటీ-.. అమరావతి గ్రీన్ ఫీల్డ్ సిటీ- అని అభివర్ణించారు. ఐటీ- పరిశ్రమల వల్లే హైదరాబాద్‌కు లబ్ధి జరిగిందని స్పష్టం చేశారు. 2047 విజన్ లక్ష్యంగా భారత్ ముందుకు సాగుతోందని వివరించారు. సాంకేతిక విప్లవంలో చాలా మార్పులు వచ్చాయని, ఏపీలో 15 శాతం వృద్ధి రేటు- తన లక్ష్యమని వెల్లడించారు. డెమోగ్రాఫిక్ డివిడెండ్‌ను భారత్ సరిగా ఉపయోగించుకోవాలని.. ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, డ్రోన్లదే నేడు కీలకపాత్ర అని వివరించారు. ఇప్పుడు సమాజానికి కావాల్సింది పారిశ్రామికవేత్తలేనని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ఆపరేషన్ కగార్ దుర్మార్గం

- నంబల డెడ్ బాడీని ఇవ్వకపోవడం దారుణం
- బిజెపి ప్రభుత్వంపై మండిపడ్డ కవిత

మంచిర్యాల,మే 30( వెలుతురు):



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట దుశ్చర్యలకు పాల్పడుతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. వారితో చర్చలు జరపకుండా మట్టుబెట్టే కార్యక్రమం చేపట్టిందని మండిపడ్డారు. శుక్రవారం మంచిర్యాలలో పర్యటించిన ఆమె మీడియాతో మాట్లాడారు. మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీ నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌లో మృతి చెందితే కనీసం మానవత్వాన్ని చూపించకుండా, మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా బీజేపీ సంస్కారాన్ని కోల్పోయిందని విమర్శించారు. కగార్‌ను ఆపాలని పదేపదే కోరినా స్పందించకుండా మారణకాండను కొనసాగించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఇటీవల నిర్వహించిన సరస్వతి పుష్కరాల్లో స్థానిక ఎంపీ గడ్డం వంశీని ఆహ్వానించకపోవడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. గతంలో యాదగిరిగుట్టలో కూడా రేవంత్ రెడ్డి కుటుంబాన్ని ఆసనాలలో కూర్చుండబెట్టి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కింది ఆసనాలలో కూర్చోబెట్టి అవమానించారని దుయ్యబట్టారు. అనంతరం ఇటీవల మృతి చెందిన సీనియర్ జర్నలిస్టు మునీర్ కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు.

## వృద్ధులను జాగ్రత్తగా చూసుకోండి - రామ్మూర్తి గౌడ్



**తూర్కయంజాల్ వెలుతురు మే 30:** నల్గొండ జిల్లాకు చందంపల్లి గ్రామానికి చెందిన చంద్రమ్మ అనే ముసలమ్మ, అత్త కోడలు గొడవతో మనస్థాపానికి గురైన అత్త బయటకు వెళ్ళింది ఎటు పోవాలో తెలియక తూర్కయంజాల్ లో రామ్మూర్తి గౌడ్ కు ఎదురు పడడాము తో వివరాలు ఆరా తీసి తన కారులో కూర్చోబెట్టుకొని తన కూతురు కొడుకు వివరాలు సేకరించి ఆరా తీసి ముసలావిడను వల్ల మనవడు సాయి అనే వ్యక్తి దగ్గరకు చేర్చడం జరిగింది మన ఇంట్లో ఉండే ముసలి వాళ్ళు దేవుళ్ళతో సమానం దయచేసి కనిపించని దేవుడిని మొక్కే బదులు కనిపించే వృద్ధులని జాగ్రత్తగా చూసుకోవడం మాధవ సేవగా రామ్మూర్తి గౌడ్ అభివర్ణించారు మానవసేవే మాధవసేవ అని మాటల్లో కాకుండా ఇలాంటి చేతల్లో చూపించడం మనుషులు నేర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు మన ఇంట్లో ఉండే వృద్ధులు చిన్నపిల్లలతో సమానం చిన్నపిల్లలు తప్పులు చేస్తే సహించాలి, అలాగే ముసలి వాళ్లు కూడా తెలిసి తెలియక వయసు అయిపోయి తప్పుడు చేస్తుంటారు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతుంటారు అవన్నీ పరిగణంలోకి తీసుకోకుండా ఓపికతో వాళ్ళని చూసుకోవాలి దయచేసి మానవత్వంతో జీవించండి వృద్ధులని చిన్నపిల్లలని మానవీయ కోణంలో చూడండి అని హితువు పలికారు.

## విలేకరులు వార్తల సేకరణలో కనీస విధి పాటించాలి.

- పాత్రికేయులకు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం
- రెండవ రోజు విలేకరుల ముగింపు శిక్షణలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి




**వెలుతురు న్యూస్, అమ్రాబాద్:** పత్రికా విలేకరులు సమాజ హితం కోసం పనిచేస్తున్నప్పుడు కనీస విధి నిర్వహించాలని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అన్నారు. అమ్రాబాద్ మండలం మన్ననూర్ అటవీ శాఖ వనమాలికలో తెలంగాణ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విలేకరుల రెండవ రోజు ముగింపు శిక్షణలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సమస్యలపై వార్తలను వ్రాసినప్పుడే మనపై ప్రజలకు గౌరవం పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పాత్రికేయులకు మీడియా అకాడమీ ద్వారా కంప్యూటర్ పరిజ్ఞానం లేని వారికి హైదరాబాదులో వారం రోజులపాటు శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. క్రైమ్ వార్తలపై అవగాహన కల్పించిన టైమ్స్ ఆఫ్ ఇండియా ఎడిటర్ ఉడుముల సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయులు క్రైమ్ వార్తలు సేకరించేటప్పుడు కొంత ఓపిక పట్టి సమయం వెచ్చించి నట్లయితే మనకు గుర్తింపు తెచ్చే వార్తలను ప్రజలకు అందిస్తామని ఆయన తెలిపారు. ప్రతి అంశంపై పూర్తిస్థాయి అవగాహనతో వార్తలు రాయాలని అన్నారు. ఎలక్ట్రానిక్ మీడియాపై 99 టీవీ ఎడిటర్ తోట బావ నారాయణ మాట్లాడుతూ టీవీల చానల్స్ మా సమాచారం ముందు రావాలని పోటీ పడుతారే తప్ప సమాచారం పట్ల అవగాహన ఉండదు అవగాహన తో వార్తలు రాసినప్పుడే వాస్తవాలు అర్థమవుతాయని అప్పుడే సరైన వార్తలు తేవడానికి వీలుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ బాధావత సంతోష్, ఎస్పీ గైక్వాడ్ , డిఎఫ్ఓ రోహిత్ గోపిడి పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలో రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు

8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. దీంతో లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు. లండన్‌లో జరుగుతున్న బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. సదస్సులో.. 'స్థిరమైన వృద్ధితో ప్రపంచ ఆర్థిక రంగాన్ని నడిపించడం లో తెలంగాణ ఎందుకు ముఖ్య' అనే అంశంపై కేటీఆర్ ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. ఈ సదస్సులో వివిధ దేశాల రాజకీయ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కేంద్రంగా సాగిన పాలన, ఆలోచనలు అద్భుత ఆవిష్కరణలుగా మారిన విధానంతో పాటు- తెలంగాణ విజయ ప్రస్థానాన్ని కేటీఆర్ తన ప్రధానోపన్యాసంలో వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లో టాప్ 5 మల్టీనేషనల్ కంపెనీల అతిపెద్ద క్యాంపస్‌లు నెలకొల్పాయి. టీఎస్ ఐపాస్‌తో సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం ప్రవేశపెట్టాం. కేసీఆర్ తీసుకొచ్చిన టీ-ఎస్ ఐపాస్‌తో పెట్టు-బడులను భారీగా ఆకర్షించింది. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి విప్లవాత్మక విధానం లేదు. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టు-బడులు వచ్చాయి. తెలంగాణకు ఐటీ-కంపెనీలు తీసుకువచ్చి 10 లక్షల మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాము. మినిమమ్ గవర్నమెంట్.. మ్యాగ్జిమమ్ గవర్నెన్స్ మా విధానం. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టండి. తెలంగాణలో ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించామని కేటీఆర్ గుర్తు చేశారు. దృఢ నాయకత్వం, ప్రజల జీవితాలను మార్చాలన్న చిత్తశుద్ధి ఉంటే అద్భుతమైన ప్రగతి సాధ్యమని తెలంగాణ రాష్ట్రం నిరూపించిందని అన్నారు. తొమ్మిదేళ్ల భారాస పాలనలో తెలంగాణ సాధించిన విజయాలు దేశానికే కాదు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సంపద సృష్టించడంతో పాటు- సమాజంలోని అట్టడుగు వర్గాలకు సమానంగా పంచడమే తమ హయాంలో తెలంగాణను దేశంలోనే ప్రత్యేకంగా నిలిపిందని వివరించారు. భారాస హయాంలో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో విప్లవాత్మక పంథాను అనుసరించి వివిధ రంగాల్లో తీసుకొచ్చిన మార్పులు, విధానాలపై తన అనుభవాలు, ఆలోచనలను పంచుకున్నారు. కేసీఆర్ నాయకత్వంలోని భారాస ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి మధ్య అద్భుత సమతుల్యత సాధించిందన్నారు. తమ హయాంలో పాలనను ప్రజలకు చేరువ చేయడంతో పాటు- ప్రభుత్వ జోక్యాన్ని తగ్గించి వ్యక్తుల కంటే విధానాలకే ప్రాధాన్యత ఇచ్చామన్నారు. విప్లవాత్మక మార్పులను ఆహ్వానించడంతో పాటు- నిర్ణయాధికారాన్ని వికేంద్రీకరించడమే తెలంగాణను మిగతా రాష్ట్రాల కంటే ప్రత్యేకంగా మార్చిందని తెలిపారు. ఇంజనీరింగ్ అద్భుతంగా చెప్పుకొనే చైనాలోని త్రీ గోర్జెస్ డ్యామ్‌కు సరిసమానమైన ప్రాజెక్టు తెలంగాణలోని కాళేశ్వరం అని వివరించారు. ప్రతి సీజన్‌కు 45 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నామని... అన్ని రకాల అనుమతులను తీసుకొని, నిర్వాసితులకు సరైన పరిహారం ఇచ్చి కేవలం మూడేళ్లలోనే ప్రాజెక్టును పూర్తి చేసి దేశం మొత్తం నివ్వెరపోయేలా చేశామని పేర్కొన్నారు. కేసీఆర్ నేతృత్వంలో దేశంలోనే తొలిసారి కోటి ఇళ్లకు మిషన్ భగీరథతో సురక్షిత మంచినీటిని అందించినట్లు- వివరించారు.

## టీజేఎఫ్ రజతోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన అల్లం నారాయణ

- నేటి సభకు జలవిహార్ వేదిక సిద్ధం



**హైదరాబాద్ వెలుతురు మే 30:** జలవిహార్ లో మే 31న శనివారం జరగనున్న తెలంగాణ జర్నలిస్టుల ఫోరం 25 సంవత్సరాల సభా ఏర్పాట్లను శుక్రవారం సాయంత్రం పరిశీలించిన మీడియా అకాడమీ మాజీ చైర్మన్, టీజేఎఫ్ అధ్యక్షుడు అల్లం నారాయణ. టీజేఎఫ్ ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా జలవిహార్ లో రజతోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ ఏర్పాట్లను అల్లం నారాయణ తీయుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, టీజే ఎఫ్ వ్యవస్థాపక సభ్యుడు ఎ.రమణ కుమార్, టీయూ డబ్ల్యూ జే కోశాధికారి యోగానంద్, సహాయ కార్యదర్శి యార నవీన్, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్, అజేయ్ లతో కలిసి శుక్రవారం పరిశీలించారు. సభా నిర్వహణ ప్రధాన ప్రాంగణం, వేదిక, భోజ ఏర్పాట్లను వీరు పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా తరలివస్తున్న జర్నలిస్టులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను చేయాలని అల్లం నారాయణ నాయకులకు సూచించారు.

## కాశ్మీర్ సమస్యను రగిల్చిందే కాంగ్రెస్

- 75 ఏళ్లయినా రావణకాష్టంలా రగులుతోంది
- ఆనాడే ఇందిర పివోకేను ఎందుకు స్వాధీనం చేసుకోలే
- రేవంత్ వ్యాఖ్యలు దారుణమన్న ఎంపి ఈటెల రాజేందర్

**హైదరాబద్,మే 30( వెలుతురు):** స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయిన ఇంకా కశ్మీర్ సమస్య అలాగే ఉంది అంటే దానికి కారణం కాంగ్రెస్ పార్టీ కాదా అని ఎంపి ఈటెల రాజేందర్ ప్రశ్నించారు. కశ్మీర్ కి స్వతంత్రపతిపత్తి ఇచ్చి వివాదానికి ఆజ్యం పోసింది కాంగ్రెస్ పార్టీ కాదా అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రంగా స్పందించారు. ఆనాడు ఇందిర గాంధీ పాక్ ఆక్రమిత కశ్మీర్ ను స్వాధీనం చేసుకొని ఉంటే ఈనాడు భారత్ దేశానికి ఈ పరిస్థితి వచ్చి ఉండేదా అని నిలదీశారు. 370 ఆర్టికల్ ను రద్దుచేసి కశ్మీర్‌ని భారత దేశంలో అంతర్భాగం చేసిన ధీరుడు నరేంద్ర మోడీ అని.. మోడీ మీద విమర్శలు చేయడం సూర్యుని మీద ఉమ్మివేయడమనని తెలిపారు. ప్రపంచంలోనే నరేంద్ర మోడీ పెద్దన్న పాత్రను పోషిస్తున్నారని.. రష్యా ఉక్రెయిన్ యుద్ధం కూడా ఆగాలని కోరుకున్న వ్యక్తి మోడీ అని కొనియాడారు. సమస్య పరిష్కరించడం ముఖ్యమని.. దేశ భద్రత పట్ల కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నాయకులు మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందని దుయ్యబట్టారు. ప్రాసకోసం, రాజకీయంకోసం మీరు మాట్లాడుతున్న మాటలు సైనికుల ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. జైహింద్ పేరుతో సైనికుల కోసమని ర్యాలీ పెట్టి రాహుల్ గాంధీని ప్రధాని చేద్దాం అంటారు.. ఏం మాట్లాడుతున్నారో సోయి ఉండే మాట్లాడుతున్నారా అని మండిపడ్డారు. ఢిల్లీలో వెళ్లి మోడీని పొగుడుతారు.. గల్లీలో వచ్చి తిడతారని విమర్శించారు.. కేంద్ర ప్రభుత్వ చేస్తున్న పనులపై మీ మంత్రులు కొనియాడతారు.. మీరేమో తిడతారు.. ఇదేనా మీ నైజం? అని తీవ్రంగా మండిపడ్డారు. మల్కాజ్గిరి ప్రజలు అప్పట్లో గుండెల్లో పెట్టుకొని గెలిపించారని అంటున్నారు. అందుకేనా వారికి గుండె కోతను మిగుల్చుతున్నారు? అని ఎద్దేవ చేశారు. అందుకేనా హైడ్రాను తీసుకువచ్చి మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఉన్న ప్రజల ఉసురు పోసుకుంటున్నారని, గుండెల్లో పెట్టుకుని.. అభిమానించినందుకేనా ఆత్మహత్యలు చేసుకొనేలా చేస్తున్నారని నిలదీశారు. రక్తాన్ని చెమటగా మలచి గెలిపిస్తే వారి రక్తాన్నే కళ్ళు చూస్తున్నారన్నారు. ప్రజల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారని.. మీకు ఓట్లు వేసి గెలిపించినందుకా? ప్రజల కన్నీళ్లు చూసి సంతోషపడుతున్నారన్నారు.

## రైతులకు సూర్యాపేట జిల్లా ఎస్పీ కీలక సూచన..

- భూతగాదాలు ఉంటే పరిష్కరించుకోవాలి..!
- రైతులు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని పరస్పరం భౌతిక దాడులకు పూనుకోవద్దు
- సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ రైతులకు విజ్ఞప్తి

**సూర్యాపేట, వెలుతురు మే 30:** వర్షాకాలం సమీపిస్తున్న సమయం లో రైతులు వ్యవసాయ పనులు మొదలు పెడుతున్నారు, ఈ క్రమంలో వ్యవసాయ భూమి హద్దులు, దారి, విస్తీర్ణం, నీటివనరులు లాంటి సమస్యలతో రైతులు తగద పడ్తుంటారని ఈ సందర్భాల్లో రైతులు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని పరస్పరం భౌతిక దాడులకు పూనుకోవద్దు అని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ రైతులకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు రైతులు సామరస్య ధోరణితో ముందుకెళ్లాలని అన్నారు. సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించుకోవడానికి పెద్ద మనుషుల సమక్షంలో సున్నితంగా సమస్యలను పరిశీలించుకోవాలని, లేదా చట్ట పరిధిలో పరిష్కరించుకోవాలి అన్నారు. ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు అధికారులను ఆశ్రయించాలని, సివిల్ కోర్టులను ఆశ్రయించాలని అన్నారు. తీవ్రమైన సమస్యల్లో ఉన్న భూముల పైకి కోర్టు ఉత్తర్వులు లేకుండా ఎవరు కూడా వెళ్ళవద్దు అని, భూమిపై సేద్యంలో ఉన్న ఇతరులను ఇబ్బందులు పెట్టవద్దు అన్నారు. పంటలు నష్టం చేయడం, హద్దులు చెరపడం లాంటి క్రిమినల్ చర్యలకు పునుకోవద్దు అని హెచ్చరించారు. చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఒకరికొకరు భౌతిక దాడులకు దిగడం వివాదాలు పెట్టుకోవడం వల్ల శాంతిభద్రతల సమస్యలు వస్తాయని తెలిపారు. సివిల్ కోర్టు ఉత్తర్వులైనటువంటి అడ్వకేట్ కమీషన్, బేల్ లిఫ్ మరియు కోర్టు ద్వారా పోలీస్ ప్రొటక్షన్ లాంటివి పొందాలని అన్నారు. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కావున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## హుస్నాబాద్ కేంద్రంగా ఆయిల్ ఫాం ఉత్పత్తి



ఇటీవల ఋతుపవనాలు ముందు వచ్చి మార్కెట్ యార్డులో పంట నష్టం జరిగింది మామిడి పంటలు వడగండ్ల వానలు పడి పంట నష్టం జరిగింది పత్తి ,మొక్కజొన్న ప్రకృతి వైపరీత్యం లో అనేక పంటలు నష్టం జరుగుతున్నాయి.. కొన్ని పంటలు దొంగలు ,కోతుల బాధలు ఉన్నాయి ప్రకృతి వైపరీత్యాల్లో,దొంగలు కోతుల బాధలు లేకుండా పంటలు రక్షించుకునే అంశంలో ఆయిల్ ఫాం ముందుంటుంది.. 200 ఎకరాల్లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయిల్ ఫాం సాగు చేస్తున్నారు మేము వ్యవసాయమే చేస్తున్నాం రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది.. బలవంతంగా ఆయిల్ ఫాం పెట్టమని చెప్పడం లేదు.. పెడితే లాభాలు ఉంటాయి ఎకరాకు 42 వేలు సబ్సిడీ నాలుగు సంవత్సరాల వరకు వస్తున్నాయి నాలుగవ సంవత్సరం నుండి 60 వేల నుండి లక్షా యాభై వేల వరకు వస్తున్నాయి ఆయిల్ ఫాం పండించిన తరువాత మార్కెటింగ్ ఇబ్బందులు లేవు గత ప్రభుత్వం ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ తెస్తే మా ప్రభుత్వం దానిని పూర్తి చేసింది రైతులకు బాగు చేయాలనే మా ఎజెండా .. త్వరలోనే ఫ్యాక్టరీ ప్రారంభం చేస్తాం హుస్నాబాద్ కేంద్రంగా ఆయిల్ కొనుగోలు చేస్తాం రైతు ప్రభాకర్ రావు 20 ఎకరాల ఆయిల్ ఫాం వేసి ఆదర్శంగా నిలిచారు మీకు పంట దిగుబడు ఎక్కువ వచ్చేలా చేస్తున్నాం.. ఆయిల్ ఫాం క్వింటాలు కు ఏడు వేలకు పెంచాం వ్యవసాయ శాఖ అధికారులు , హార్టికల్చర్ ,పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ రైతులకు మోటివేట్ చేయాలి ఖమ్మం జిల్లాకు మించి మన దగ్గర ఆయిల్ ఫాం వేయాలి.. ఆయిల్ ఫాం ఉత్పత్తి హుస్నాబాద్ కేంద్రంగా పెంచండి ఒకసారి పంట వేస్తే 30 సంవత్సరాల వరకు దిగుబడి వస్తుంది.. ఆయిల్ ఫాం అత్యధికంగా మనం దిగుమతి చేసుకుంటుంది..ఆయిల్ ఫాం ను ప్రోత్సహించండి గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల కోసం భూసేకరణ జరుగుతుంది.త్వరలోనే పూర్తి చేస్తాం.. ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుంది..పంటలకు నీళ్లు ఇచ్చే బాధ్యత నాది న్యాయపరమైన అంశాలు అధిగమిస్తున్నాం.. మారుతున్న కాలానికి అనుగుణంగా పంటలు వేయాలి హుస్నాబాద్ మెట్ట ప్రాంతంలో ఆయిల్ ఫాం వేస్తే మంచి అవకాశం హుస్నాబాద్ ప్రాంత రైతులకు అండగా ఉండాం వ్యవసాయం లో రైతులను చైతన్యం చేద్దాం.. హుస్నాబాద్ భూముల్లో తొండలు గుడ్లు పెట్టడం కాదు బంగారం పండేలా చేద్దాం మార్కెట్ యార్డులో మూడు రోజుల పాటు యంత్రాల ప్రదర్శన ,సాంకేతిక అవగాహన సదస్సు జరుగుతుంది.. క్షేత్ర స్థాయిలో సాంకేతిక వ్యవసాయం చేయడం లో మీకు మించిన వాళ్ళు లేరు.. మూడు రోజుల వ్యవసాయ అవగాహన సదస్సులో పాల్గొనండి..

## ప్రధాని ఇమేజ్‌ను డ్యామేజ్ చేసేందుకు కుట్ర

ఆయన మాట్లాడిన అంశాలే నిదర్శనం. అమెరికా అధ్యక్షుడు ట్రంపు బెదిరింపులకు తలొగ్గి ఆపరేషన్ సింధూర్ ను ప్రధాని మోదీ గారు నిలిపి వేసారంటూ మరోసారి విమర్శించడం ద్వారా సీఎం రేవంత్ రెడ్డి గారు రాహుల్ గాంధీ గారి బాటలోనే నడుస్తూ తమది పాకిస్తాన్ అనుకూల విధానమని నిరూపించుకున్నారు. ఆపరేషన్ సింధూర్ ఆగిపోలేదని పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని అంతమొందించేంత వరకు కొనసాగుతూనే ఉంటుందని ప్రధాని మోదీ గారు చెప్పినప్పటికీ పట్టించుకోకుండా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన కంపు వ్యాఖ్యలను అడ్డం పెట్టుకుని ప్రధాని మోదీ ఇమేజ్ ను డ్యామేజ్ చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి శిఖండి రాజకీయాలు చేస్తున్నారు. ప్రధాని మోదీ గారు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడికి తలొగ్గి పాకిస్తానుతో యుద్ధం చేయకుండా కాల్పుల విరమణ పాటించారంటూ, 150 కోట్ల భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంపు వద్ద తాకట్టు పెట్టారంటూ సీఎం రేవంత్ రెడ్డి దేశ భద్రత, విదేశాంగ వ్యవహారాలకు సంబంధించిన అంశాలపై అజ్ఞానంతో అబద్దాలను ప్రచారం చేయడం అత్యంత దుర్మార్గం, ఇది దేశద్రోహ చర్యతో సమానం. పాకిస్తానులోని ఉగ్రవాద శిబిరాలను భారత సైన్యం పలు సార్లు ధ్వంసం చేయడమే పాక్ ప్రేరేపిత టెర్రరిజాన్ని అంతమొందించేందుకు కేంద్రంలోని మోదీ గారి సర్కార్ రాజీలేని పోరాటం చేస్తోందనడానికి నిదర్శనం. భారతీయులకు హాని తలపెట్టాలని చూసే పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద శక్తులను కేంద్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టదని, వాటి అంతు చూస్తుందని ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రధాని మోదీ గారు మరోసారి నిరూపించారు. ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్న, తన సమర్ధ నాయకత్వం ద్వారా ఆత్మగౌరవ భారత్ ను, దుర్భేధ్య భారత్ ను ఆవిష్కరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ గారికి దేశప్రజలంతా అండగా నిలబడి తిరంగా ర్యాలీలు నిర్వహిస్తుంటే, అది చూసి ఓర్వలేని కాంగ్రెస్ నేతలు మాత్రం జైహింద్ ర్యాలీల పేరుతో పాకిస్తాన్ పాట పాడుతూ ప్రధాని మోదీ గారిని విమర్శిస్తున్నారు.మన భారత సేనలు ఆపరేషన్ సింధూర్ చేపట్టి పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని అంత మొందించేందుకు సరిహద్దుల్లో పాకిస్తానుతో తలపడి సూపర్ సక్సెస్ సాధించాయి. పాకిస్తాన్ తోలు ఒల్చిన మన భారత సైన్యంలో మరింత జోష్ నింపేందుకే బిజెపి దేశ వ్యాప్తంగా రాజకీయాలకు అతీతంగా తిరంగా ర్యాలీలు నిర్వహిస్తుంటే, వాటిని చూసి ఓర్వలేక పోయిన కాంగ్రెస్ వీటికి కౌంటరుగా జైహిందూ పేరుతో ర్యాలీలు నిర్వహిస్తుండడం ఆ పార్టీ దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనం. దేశభద్రత, విదేశాంగ వ్యవహారాలను కూడా కాంగ్రెస్ రాజకీయం చేయడం సిగ్గుచేటు. పాకిస్తాన్ ప్రేరిపిత ఉగ్రమూకలు 2019లో పుల్వావాలో మన సైనికులను, ఇటీవల పెహల్గాంలో అమాయక టూరిస్టులను హతమార్చిన దురాగతాలకు ప్రతీకారంగా ప్రధాని మోదీ గారి ఆదేశాల మేరకు భారత సైన్యం పాకిస్తానుపై తీవ్ర స్థాయిలో అప్పుడు 2019లోనూ, తాజాగా ఇప్పుడు కూడా దాడులు చేసి ఆ దేశంలోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసిన ఉదంతాలను కాంగ్రెస్ ముఖ్యనేతలు మరచి పోయారేమో. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గారి ఒత్తిళ్లకు తలొగ్గితే పాకిస్తానుపై భారత సైన్యం చేసిన ఆ దాడులు జరిగేవి కావు కదా. భారత సైన్యం చేస్తున్న దాడులను తట్టుకోలేకనే పాకిస్తాన్ కాల్పుల విరమణ అంటూ కాళ్ల బేరానికి వచ్చింది. ఈ వాస్తవాలు తెలిసీ కూడా అమెరికా జోక్యం చేసుకుందంటూ కాంగ్రెస్ నేతలు తప్పుడు కూతలు కూస్తున్నారు. ఆపరేషన్ సింధూర్ చేపట్టిన మన సైన్యం పాకిస్తాను భూ భాగంలోకి చొచ్చుకు వెళ్లి మూడు ఉగ్రవాద సంస్థలకు చెందిన తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. పాకిస్తాన్ ఆర్మీకి చెందిన 11 మిలటరీ బేస్‌లను ధ్వంసం చేసింది. మన సైన్యం దాడిలో పాకిస్తాన్ మిలటరీ ఇన్ఫ్రా స్ట్రక్చరు 20 శాతం ధ్వంసమైంది. వంద మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఆపరేషన్ సింధూర్ మరో రెండు రోజులు కొనసాగి ఉంటే పాకిస్తాను విలవిలాడి పోయేది. మనతో పోరాడలేక పాకిస్తాను కాళ్లబేరానికి వచ్చింది. తన ఓటమిని అంగీకరించింది. మన సైన్యం విజయాలన్నీ కాంగ్రెస్ నేతలకు కనిపిస్తున్నా, వాటిని తక్కువ చేసి చూపడం ద్వారా కాంగ్రెస్ నేతలు మరోసారి తమ పాకిస్తాన్ అనుకూలతను చాటుకుంటున్నారు. కాంగ్రెస్ ముఖ్య నేతల తీరు చేస్తుంటే వారి పార్టీ పేరును భారత జాతీయ కాంగ్రెస్ (INC) ను కాస్తా పాకిస్తాన్ జాతీయ కాంగ్రెస్ (PNC) గా మార్చుకున్నారా అనే సందేహం భారతీయులకు కలుగుతోంది. ఎందుకంటే హస్తం పార్టీది ఎప్పుడూ పాకిస్తాన్ అనుకూల విధానమే. భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ అవలంభించిన హిందూ వ్యతిరేక, ముస్లిం అనుకూల వైఖరి, అమలు చేసిన కశ్మీరుకు స్వతంత్రప్రతిపత్తి వంటి విధానాల వల్లే అక్కడ పాకిస్తాన్ ప్రేరేపిత టెర్రరిజం వేళ్లూనుకుంది. కశ్మీరులోని కొంత ప్రాంతాన్ని పాకిస్తాను ఆక్రమించుకోవడానికి అప్పటి ప్రధాని నెహ్రూ అసమర్థ విధానాలే కారణం. దపాకిస్తానుతో యుద్ధం చేసిన ఇందిరాగాంధీ గారు కూడా పిఓకే - పాక్ ఆక్రమిత కశ్మీరును తిరిగి దక్కించుకోకుండా, ఆర్టికల్ 370 రద్దు చేయకుండా చారిత్రక తప్పిదానికి పాల్పడ్డారు. ఆనాడు వందలాది భారతీయ సైనికుల ప్రాణాలను పణంగా పెట్టి గెలిచిన యుద్ధంతో మన దేశానికి దక్కిన ఫలితమేంటి. పిఓకే మనకు దక్కలేదే. పైగా పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదం అప్పటి నుంచే మరింత బలపడింది. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని అణచివేయడంలో ఇందిర, రాజీవ్, మన్మోహన్ సింగ్ ల ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయనడానికి వారి పాలనా కాలంలో జరిగిన ఉగ్రవాద ఘటనలే నిదర్శనం. మన దేశంలో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదం వేళ్లూను కోవడానికి కాంగ్రెసు పాలకుల వైఫల్యమే కారణం. కాంగ్రెస్ చేసిన చారిత్రక తప్పిదాలను ఇపుడు ప్రధాని మోదీ గారు సరిదిద్దుతున్నారు. అందుకు ఆర్టికల్ 370 రద్దు ప్రబల నిదర్శనం. కశ్మీరులో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు మోదీ గారి సర్కారు చేస్తున్న కృషిని కాంగ్రెస్ నేతలు అభినందించక పోయినా ఫర్వాలేదు. కానీ, పాకిస్తాను అనుకూల ధోరణిలో మాట్లాడడం మాత్రం మన దేశ ప్రయోజనాలకు విఘాతం కలిగించడమే.కాంగ్రెస్ నాయకత్వంలో కేంద్రంలో యుపిఏ కూటమి 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు అధికారంలో ఉంది. 2008 నవంబరు 26న జరిగిన ముంబై ఉగ్రదాడిలో 174 మంది చని పోయారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు ముంబైలోని తాజమహల్ ప్యాలెస్ హోటలుపై, ఓబరాయ్ ట్రైడెంట్ హోటల్ పై దాడి చేస్తే అందుకు ప్రతీకారం తీర్చుకోలేక పోయింది అప్పటి కాంగ్రెస్ సర్కార్. యుపిఏ పదేళ్ల హయాంలో హైదరాబాద్ లో కూడా గోకుల్ చాట్, లుంబినీ పార్కు, దిల్ షుక్ నగరులలో బాంబు దాడులు జరిగాయి. కానీ అప్పటికాంగ్రెస్ సర్కార్ వేటికి ప్రతీకారం తీర్చుకోలేకపోయింది. కానీ ఇప్పటి మోదీ సర్కారు అలా కాదు, టెర్రరిస్టులు ఇటుకలతో మనపై దాడి చేస్తే.. మన సైన్యం రాళ్లతో టెర్రరిస్టులకు, వారిని స్పాన్సర్ చేస్తున్న పాకిస్తానుకు జవాబు ఇస్తోంది. కశ్మీరు విషయంలో అమెరికా జోక్యం చేసుకుందని కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. యుద్ధాన్ని ఆపమని పాకిస్తాన్ ప్రాధేయపడింది కాబట్టే తాత్కాలికంగా కాల్పులకు విరమణ ఇచ్చారు. పాకిస్తానులోని ఉగ్రవాద శిబిరాలను అంతమొందించేంత వరకు ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని రక్షణ, విదేశాంగ శాఖలు చెప్తున్నాయి. ఇప్పటికే మన దేశం నుంచి పాకిస్తానుకు వెళ్లే సింధూ నదీ జలాలను మనం నిలిపి వేసాం. ఈ దెబ్బతో ఇక పాకిస్తాన్ ఎడారి ప్రాంతంగా మారడం ఖాయం. మనదేశం నుంచి పాకిస్తానుకు వెళ్లే ఎగుమతులను, ఆ దేశం నుంచి మనకు వచ్చే దిగుమతులను మోదీ గారి సర్కారు నిలిపివేసింది. ఇలాంటి చర్యలతో పాకిస్తాన్ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. ఇలా పాకిస్తాన్ ను దెబ్బతీసేందుకు ఉన్న ఏ ఒక్క అవకాశాన్ని మోదీగారి సర్కారు వదులుకోదు. ఇప్పటికే పాకిస్తాన్ ఉగ్రవాదుల అడ్డా అని, టెర్రరిజాన్ని స్పాన్సర్ చేస్తున్నది పాకిస్తానే అని ప్రపంచ దేశాలకు తెలియజేస్తూ, అంతర్జాతీయ సమాజం ముందు పాకిస్తాన్ ను దోషిగా నిలబెట్టాం. ఈ క్రెడిట్ అంతా మన ప్రధాని మోదీ గారికే దక్కుతుంది. ప్రధాని మోదీ గారి ఆదేశాలతో సైన్యం పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని అణచివేసే పనిలో ఉంది. దేశం కోసం సైన్యం అక్కడ సరిహద్దుల్లో పోరాడుతుంటే, వారికి అండగా నిలబడాల్సిన కాంగ్రెస్ నేతలు తమ బాధ్యతలను విస్మరించి సైనికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా మన రాఫెల్ యుద్ధవిమానాలెన్ని కూలిపోయాయని ప్రశ్నిస్తూ పాకిస్తాన్ అజెండాను మోయడం ముమ్మాటికీ దేశ ద్రోహ చర్యనే.

# వెలుతురు

ఎడిటోరియల్

https://epaper.velthuru.com


## సంపాదకీయం..

# తెలంగాణ గుండెపై గులాబీ కుంపటి !

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా తెలంగాణ ఎప్పుడూ ఇంతగా దోపిడీకి గురికాలేదు. ఉమ్మడి ఏపిని పాలించిన నేతలు ఎప్పుడూ ఇంతగా అడ్డంగా తెలంగాణను దోచుకోలేదు. అలాగే రాష్ట్రం అప్పులపాలు కాలేదు. ఒక్క కుటుంబం గుప్పిట్లోనే అధికారం ఉండిపోలేదు. ప్రజల ధనమానప్రాణాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం చేతిలో దగాపడ్డది. దోపిడీకి గురయ్యింది. ఇది ముమ్మాటికీ నిజం. కళ్లకు కనిపిస్తున్న నిజం. తెలంగాణ కోసం రోడ్డున పడ్డ ఎందరో మోసపోయారు. ఓ కుటుంబ తెలంగాణను అప్పులపాటు చేసి, తమ బతుకుల బాగుచేసుకుని దర్జాగా వెలుగుతోంది. ఇంతగా డబ్బులు ఎక్కడివి. తెలంగాణను దోచుకున్నారని బిజెపి అంటోంది. కాంగ్రెస్ అంటోంది. కానీ దోపిడీని రుజువు చేసి ఆ కుటుంబ ఆస్తులను జప్తు చేసే కార్యక్రమం మాత్రం జరగడం లేదు. కాళేశ్వరం కెసిర్‌కు ఎటిఎం లాగా మారిందని ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలు పదేపదే ఆరోపించినా చర్యలు మాత్రం తీసుకోలేదు. అంటే రాజకీయ పార్టీలన్నీ ఒక్కటే. పరస్పరం దూషించు కుంటాయే తప్ప తప్పులు చేసిన వారిని దోషిగా నిలబెట్టలేరు. కెసిఆర్ కుటుంబం ఉద్యమకారులకు ద్రోహం చేసింది. ప్రాణాలు త్యాగం చేసిన కుటుంబాలను మోసం చేసింది. అప్పులు చేసి ప్రజలను కూడా దగా చేసింది. ఇంతగా తెలంగానను దోపిడీ చేసిన పార్టీ టిఆర్ఎస్, బిఆర్ఎస్ తప్ప మరోటి కాదు. ఇప్పుడు ఆ పార్టీలో అధికారం కోసం లేదా పెత్తనం కోసం జరుగుతున్న పోరాటమే కవిత తిరుగుబాటు తప్ప మరోటి కాదు. ఇది ఏమాత్రం ప్రజలకు సంబంధం లేనిది. ఇకపోతే సొంత ఇల్లునే చక్కబెట్టుకోలేని కెసిఆర్ గత పదేళ్లుగా తెలంగాణను ఎలా పాలించారో తెలుసు కోవచ్చు. ఆయన ఓ అసమర్థ నేత అని అప్పుడూ.. ఇప్పుడూ రుజువు అవుతోంది. సిఎంగా కెసిఆర్ ప్రజలను ఎందుకు కలవాలని, తండ్రిని ఇంట్లోనే మూలన కూర్చుండబెట్టిన కెటిఆర్ పెత్తనం చేసేందుకు చేసిన ప్రయత్నాలే ఇప్పుడు పంచాయితీకి కారణమని భావించాలి. కెసిఆర్ నాయకత్వాన్ని కెటిఆర్ గుప్పిట్లో పెట్టుకున్న కారణంగానే సహించలేక సోదరి కవిత తిరుగబాటు ప్రకటించింది. ఇక్కడ తనకూ కొంత పెత్తనం దక్కక పోవడంతో పాటు, ఉమ్మడి ఆస్తుల విషయంలోనూ పంచాయితీ ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఎన్నికల్లో అధికారం కోల్పోయాక అసెంబ్లీకి రాకుండా, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా కెసిఆర్ చేసిన తప్పిదం వల్ల కెటిఆర్ చెలరేగి పోతున్నారు. ఇప్పుడు ఆయన కెసిఆర్ నాయకత్వాన్ని సవాల్ చేసే విధంగా తనకు అనుకూలంగా కోటరీని మలచుకున్నారు. పార్టీని తన గుప్పిట్లో పెట్టుకున్నారు. హరీష్ రావును దూరం పెట్టారు. ఇదో రకంగా కెసిఆర్ అసమర్థతకు నిదర్శనంగా చూడాలి. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతోందని కవిత ఇప్పుడు చెప్పడం కాదు..ఎప్పుడో జరిగింది. బిఆర్ఎస్ కోసమే ఎంపి ఎన్నికల్లో సైలెంట్ అయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. కేసుల భయంతోనే ఇదంతా చేస్తున్నారని ప్రజలు ఎప్పుడో గమనించారు. లిక్కర్ కేసులో అడ్డంగా బుక్కయిన కవిత ఇప్పుడు నీతులు మాట్లాడితే ప్రజలు నమ్మరు. ఈ కుటుంబంలో అందరూ అవినీతిపరులే అనడానికి ఎలాంటి సందేహం అక్కర్లేదు. తమ కులం వారికే పదవులు కట్టబెట్టడం, తెలంగాణతో సంబంధం లేని వారికి అధికారాలు కట్టబెట్టడం,కాంట్రాక్టులు కట్టబెట్టడం, తెలంగాణ పోరాటం చేసిన వారిని దూరం పెట్టడం అన్నీ ఓ క్రమపద్దతిలో తమ దోపిడీకి అనుకూలంగా తీసుకున్న నిర్ణయాలే అని చెప్పకతప్పదు. జయశంకర్ సార్ నుంచి కోదండరామ్ సార్ వరకు అందరూ దగాపడ్డవారే. ఎందుకంటే బిఆర్ఎస్ అన్నది కేవలం ముగ్గురు వ్యక్తుల ఆధిపత్యంలో నడిచింది. కెసిఆర్, కెటిఆర్, కవితలే దానికి బాస్‌లు. మిగీ ఎవరున్నా వారంతా పైకి కనిపించే దమ్మీలే. తనకు, కేసీఆర్ మధ్య దూరం పెంచే కుట్ర జరుగుతోందని కవిత అంటున్నారు. తనను  దూరం చేస్తే ఎవరికి లాభమో అందరికీ తెలుసునని, కావాలనే తనను ఎంపి ఎన్నికల్లో ఓడించారని కూడా కవిత భగ్గుమన్నారు. ప్రజలను వెన్నుపోటు పొడిచిన వారికి కటుఉంబంలో కూడా వెన్నుపోట్లు పొడవడానికి వెరవరని కవిత వ్యాఖ్యలే చెబుతున్నాయి. తెలంగాణను అడ్డంగా నిలువునా దోచుకున్న తరవాత ఇప్పుడు కవిత  సామాజిక తెలంగాణ సాధన కోసం తాను పోరాడుతానని అంటే నమ్మడానికి తెలగాణ ప్రజలు సిద్దంగా లేరని గుర్తించడం మంచిది. దోచుకుంది చాలు. ఇక సొంత రాజకీయాలు తేల్చుకుని తెలంగాణను ప్రశాంతంగా బతకనీయాలి. ఎందుకంటే కెసిఆర్ కుటుంబం చేసిన అప్పుల కారణంగా తెలంగాణ వందేళ్లు వెనక్కి పోయింది. బంగారు తెలంగాణ అంటూ కెసిఆర్ తన కుటుంబాన్ని 24 క్యారట్ల గోల్డ్‌గా మార్చుకున్నారు. ఈ క్రమంలో తాజా ఎపిసోడ్ అన్నది కేవలం అధికారం కోసం రాజకుటుంబంలోజరిగే పోరాటం లాంటిదే.  సొంత కుటుంబ సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకుంటున్నారని చెప్పక తప్పదు. అధికారంలోకి వచ్చేందుకే ఇలాంటి కుతంత్రాలకు వారు తెగగబడతారని కూడా అనుకోవాలి. ఉద్యమకారుల గొంతులను కొడుకు, బిడ్డలు కోశారు.  అందులో కవిత పాత్ర కూడా ఉంది. ఎంతో మంది రాజకీయ జీవితాలతో ఆడుకున్న కుటుంబం వాళ్ళది. సొంత కుటుంబాన్ని మేనేజ్ చేసుకోలేని వ్యక్తి కెసిఆర్. అలాంటి కెసిఆర్ తెలంగాణను మళ్ళీ ఎలా పాలిస్తారని ప్రశ్నించుకోవాల్సిన సమయమిది.  కేసీఆర్ చేతుల్లో రాష్ట్రం ఉంటే తెలంగాణ నాశనం అవుతుందని రుజువు అయ్యింది. కాళేశ్వరం లాంటి పనికి రాని ప్రాజెక్టులు కట్టి.. అప్పులు తెచ్చి ప్రజలపై భారం మోపారు. అధికారం లేకపోతే ఒక్క నిముషం కూడా ఉండలేని కుటుంబం అని.. తేల్చేసారు. సొంత కుటుంబం సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకోవడానికి వెనకాడరని కవిత రుజువు చేశారు. అందుకే కవిత ఎపిసోడ్‌తో ప్రజలకు ఎలాంటి సంబంధం లేదన్నది నూటికినూరుపాళ్లు నిజం. టీఆర్ఎస్ పెట్టడానికి, అధికారంలోకి రావడానికి కృషి చేసిన వేలమంది గొంతులు తడిగుడ్డతో కోసిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబానిది. అధికారం కోసం మాత్రమే వీరు రాజకీయం చేస్తున్నారు.కేసీఆర్‌ను మరోసారి అధికారంలో కూర్చోబెట్టడానికి ప్రజలు సిద్ధంగా లేరని తేలింది. కాంగ్రెస్ విఫలం అయితే...ప్రజలు మరో ప్రత్యామ్నాయం చూసుకుంటారే తప్ప కెసిఆర్‌ను, ఆయన కుటుబాన్ని మాత్రం ఇక నమ్మరు.

# కంటితుడుపు మద్దతు ధరలు

- **ఉత్పత్తి వ్యయం పెరిగినా పట్టించుకోని కేంద్రం**
- **స్వామినాధన్ కమిషన్ సిఫార్సులపై చర్చించాలి**



**న్యూఢిల్లీ,మే30( వెలుతురు):**
వ్యవసాయ రంగం సంక్షోభం నుంచి బయటపడ్డానికి 2006లో స్వామినాథన్ కమిషన్ కొన్ని విలువైన సూచనలు చేసింది. పంట ఉత్పత్తి వ్యయానికి 50 శాతం అదనంగా కలిపి గిట్టుబాటు ధర కల్పించాలని సిఫార్సు చేసింది. పాలకులు దానిని పట్టించుకున్నదే లేదు. పదకొండేళ్ళుగా మోడీ ప్రభుత్వం రైతులను ఉద్ధరిస్తున్నామంటూ..గా గొప్పలు చెప్పుకుంటూ, ఆచరణలో తీవ్ర ద్రోహానికి పాల్పడుతోంది. ఈ ఏడాది వరి మద్దతు ధర కేవలం రూ.69 పెంచింది. సాగు వ్యయం చాంతాడులా పెరిగితే  అది అందించిన సాయం లేషమాత్రమే. మొక్కజొన్న, కంది, మినుము, వేరుశనగ వంటి పంటలకు నిజమైన వృద్ధి రేటు- ఒక శాతం కన్నా తక్కువగానే ఉంది. ఒక క్వింటా వరి ఉత్పత్తికి జాతీయ సగటు- వ్యయం రూ.3135 కాగా, మోడీ ప్రభుత్వం ఇప్పుడు ఘనంగా ప్రకటించిన మద్దతు ధర రూ.2369. పత్తికి రూ.16 వేల మేర కనీస మద్దతు ధర ఉండాలని తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది ప్రతిపాదించింది. కేంద్రం తన మద్దతును రూ.7710కే పరిమితం చేసింది. రాగులు, జొన్న, నువ్వులు, కంది వంటి పంటల విషయంలోనూ ఇదే దుస్థితి! మోడీ ప్రభుత్వ మద్దతు ధరల ప్రహసనం కేవలం కంటితుడుపునకే తప్ప - రైతుల కష్టనష్టాలను, కన్నీరునూ అరికట్టటానికి కాదని అర్థమవుతోంది. దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయరంగం కీలకమైన భూమిక వహిస్తోంది. కోట్లాది మంది రైతుల, వ్యవసాయ కార్మికుల, కౌలుదారుల అమూల్యమైన శ్రమ తగిన ప్రతిఫలం పొందకుండానే దేశంలోని అన్ని తరగతుల ప్రజలకు ఆహారంగా సమకూరుతోంది. వ్యవసాయం కార్పొరేటీకరణ చెందితే- మధ్య తరగతి ప్రజలు సైతం ఆహార ధాన్యాలను కొనుక్కోవటానికి పెద్దఎత్తున ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. భారతదేశపు లక్షలాది గ్రామాల్లో ఉన్న రైతులను, వ్యవసాయ కార్మికులను, వారంతా ఆధారపడే వ్యవసాయరంగాన్ని కాపాడుకోవడం దేశంలోని ప్రజలందరి కర్తవ్యం. అందుకోసం ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ ప్రతిపాదించిన సిఫార్సులు అమలు చేయాలని రైతులూ, రైతు సంఘాలూ చాలా ఏళ్లుగా సాగిస్తున్న పోరాటంలో నిజాయితీపై చర్చించాలి. రైతుకు మద్దతు ఇవ్వడం అంటే దేశపు వెన్నెముకకు అండగా నిలబడడమేనని గుర్తించాలి. మద్దతు ధరల విషయంలో కేంద్ర ప్రభుత్వం అన్నదాతలకు మళ్లీ అన్యాయం చేసింది. ఉత్పత్తి వ్యయంతో సంబంధం లేకుండా బుధవారం 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలు ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిపాదనలను, రైతు సంఘాల విజ్ఞప్తులను బుట్టదాఖలు చేసి, కంటితుడుపు తతంగంగా ధరల నిర్ణయం చేసింది. రైతులను ఆదుకోవడంలో తమ ప్రభుత్వం అద్భుతంగా పనిచేస్తుందని స్వీయభజన చేసుకునే బిజెపి దగాకోరుతనానికి కనీస మద్దతులో కొరవడ్డ చిత్తశుద్ధే ఒక ఉదాహరణ. ఏటేటా పెరుగుతున్న పెట్టు-బడికి, మద్దతు ధరకీ లంగరు అందక తీవ్ర నష్టాల్లో కూరుకుపోతున్న రైతాంగం దాదాపు నాలుగు దశాబ్దాలుగా రక్షణ కోసం గావుకేక వేస్తోంది. 1995 - 2022 మధ్య దేశంలో 3 లక్షల 96 వేల 438 మంది రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. వ్యవసాయం బతుకు భరోసా ఇవ్వక ప్రతిరోజూ దేశంలో 33 మంది అన్నదాతలు ప్రాణాలు తీసుకుంటున్నట్టు లెక్కలు చెబుతున్నాయి. రైతు కన్నీరు కార్చిన చోట అభివృద్ధికి, ఆధునికతకీ అర్థమే లేదని సామాజికవేత్తలు తరచూ ఉటంకిస్తారు. మరి ఏటా ఇంతమంది రైతుల ఉసురు తీసుకుంటున్నా పాలకులు సీరియస్‌గా ఆలోచించడం లేదు.కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణ పథకాన్ని కొనసాగించటం గురించి గొప్పగా చెబుతూనే- దీనివల్ల ఖజానాపై రూ.15 వేల 640 కోట్ల భారం పడుతుందని కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ వాపోయారు. కొన్ని లక్షల కోట్ల వ్యయప్రయాసలను నిత్యం మోస్తున్న రైతులకు అందించే రుణ సహాయాన్ని 'భారం'గా భావించటం లోనే ఈ పాలకుల మొసలి కన్నీరు బయటపడుతుంది. కేంద్ర ప్రభుత్వం అరకొరగా అందిస్తున్న రూ.6 వేల పిఎం కిసాన్‌లో నమోదైన రైతుల సంఖ్య 9 కోట్ల 70 లక్షలు మాత్రమే! కార్పొరేట్లకు ఏటా లక్షల కోట్ల లబ్ధి చేకూర్చే మోడీ ప్రభుత్వం ఈపాటి సహాయానికే గొప్పలు చెప్పుకోవడం సరికాదు.

# కూటమి అరాచక పాలనకు ఏడాది

- **జూన్ 4న వెన్నుపోటు దినంగా నిరసన**
- **జగన్ పిలుపు మేరకుకార్యక్రమాలు: సజ్జల**



**అమరావతి,మే 30( వెలుతురు):**
రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ అరాచక, మోసపూరిత పాలనకు జూన్ 4కు ఏడాది అవుతుందని వైసీపీ రాష్ట్ర  కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణ రెడ్డి అన్నారు.. ఆ రోజు వైసిపి నిరసన దినంగా పిలుపునిచ్చిందని అన్నారు. అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ..ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిన చంద్రబాబు పాలనకు నిరసనగా జూన్ 4న వెన్నుపోటు దినం కార్యక్రమానికి జగన్ పిలుపునిచ్చినట్లు తెలిపారు. ప్రతీ జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు..ఏడాదిలో ఒక్కటంటే ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించారు. ప్రశ్నించే గొంతులు లేవకుండా భయోత్పాతాన్ని సృష్టించిన ప్రభుత్వం దేశ చరిత్రలోనే ఉండదన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి ఏడాది లోనే 95 శాతం హామీలు అమలు చేశారని కొనియాడారు. ఏడాదిలో ఎంత విధ్వంసం చేయాలో చంద్రబాబు చూపించారని ఎద్దేవా చేశారు.. అధికారం చేతిలో ఉంటే ఎన్ని దాడులు చేయొచ్చనేది చేసి చూపించారన్నారు. సంపద సృష్టిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చారని.. ఇప్పుడు పీ4 అంటున్నారని వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణ రెడ్డి తెలిపారు. ఎవర్నో తీసుకువస్తాను.. మీరు మీరు చూసుకోండి అంటున్నారని.. ఈ మధ్య మరీ బరితెగించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు.. ఎవరూ ప్రశ్నించకుండా హింసాకాండ క్రియేట్ చేస్తున్నారన్నారు.. గతంలో మామకు వెన్నుపోటు- పొడిచారు.. ఇప్పుడు రాష్ట్ర ప్రజలందరికీ పొడుస్తున్నారని విమర్శించారు.. వెన్నుపోటుకు పేటెంట్ అంటే చంద్రబాబే గుర్తుకు వస్తారన్నారు.. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏడాది కాలంలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు- పొడిచిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో జూన్ 4న పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన వెన్నుపోటుదినం పోస్టర్‌ను నేతలతో కలసి సజ్జల ఆవిష్కరించారు. చంద్రబాబు సీఎంగా తొలి ఏడాదిలోనే రూ.1.49 లక్షల కోట్లు అప్పులు చేశారు. ఆ సొమ్ము దేనికి వినియోగించారో తెలియదు. ఆనాడు మామాకు వెన్నుపోటు- పొడిస్తే, ఈ రోజు నేరుగా తనను నమ్మి ఓటు- వేసిన ప్రజలకే వెన్నుపోటు- పొడిచారు. దీనిని ప్రశ్నిస్తూ వైయస్‌ఆర్‌సీపీ వెన్నుపోటు-దినంను నిర్వహిస్తోంది. నియోజకవర్గ స్థాయిలో పార్టీ శ్రేణులు ర్యాలీలుగా వెళ్ళి స్థానికంగా ఉన్న అధికారులకు మెమోరాండంలు సమర్పిస్తాయి. ఎన్నికల హామీలను అమలు చేయాలని, ఈ ఏడాది కాలంగా ప్రజలకు ఇస్తామన్న అన్ని పథకాల లబ్ధిని దానిని తక్షణం విడుదల చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో పాటు- మోసపోయిన ప్రజలు కూడా పాల్గొని, ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిస్తున్నామని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.

**(ఆధ్యాత్మిక చింతన )**

# శనీశ్వర అనుగ్రహం పొందాలి !



**కాకినాడ,మే30( వెలుతురు):**
శనిప్రభావం వల్ల మంచీచెడూ రెండూ జరుగుతాయి. శనీశ్వరుడి వల్ల మంచే ఎక్కువగా జరుగుతుంటుంది. అలాగే శనీశ్వరుడిని ఆరాధిస్తే పరిహారం కూడా అవుతుంది. అందుకే శని అని పిలువకూడదు... శనీశ్వరుడు అనే పిలవాలని అంటారు.  ఎందుకంటే.. శనీశ్వరుడి ప్రభావం వద్దే వద్దు అనుకునే వారే అధికంగా ఉంటారు. ఏలినాటి శని, అష్టమ శని, అర్ధాష్టమ శని అనే ఈ పేర్లు వింటేనే చాలామంది వణికి పోతారు. కానీ శనీశ్వరుడు ఇచ్చే విశేషాలను గురించి తెలుసుకుంటే.. శనిప్రభావంతో ఏర్పడే నష్టాలను చూసి జడుసుకోము. శనీశ్వరుడిని ఆరాధిస్తాం. అదెలా గంటే? నీలాంజన సమాభాసం రవిపుత్రం యమాగ్రజం ఛాయా మార్తాండ సంభూతం తం నమామి శనైశ్చరం' అంటారు.నీలాంజనం- అంటే నల్లటి కాటుక రూపంలో ఉండే వాడని, రవిపుత్రం అంటే.. సూర్యుని పుత్రుడని, యమాగ్రజం-అంటే యమునికి సోదరుడని, ఛాయా మార్తాండ సంభూతం .ఛాయాదేవికి మార్తాండుడికి అంటే సూర్యునికి జన్మించిన వాడైన శనీశ్వరునికి నమస్కరిస్తున్నానని అర్థం.ఈ శ్లోకాన్ని స్మరిస్తే శనీశ్వరుడు మిమ్మల్ని అనుగ్రహిస్తాడు. శనీశ్వరుడిని మనం ఎప్పుడు శని శని శని అని పిలవకూడదు. 'శనీశ్వరుడు' అని మాత్రమే అనాలి.ఈశ్వర శబ్దం ఎక్కడైతే ఎక్కువగా ఉందో అక్కడ ఐశ్వర్యం ఉంటుంది. శివుడిని ఈశ్వరుడు అంటాం. మహేశ్వరుడు అని కూడా అంటాం. అలాగే వేంకటేశ్వర స్వామి వారి పేరులో కూడా వెంకట ఈశ్వరుడు అని వుంది. ఈశ్వర శబ్దం ఉండబట్టే వెంకన్న కలియుగ దైవంగా మారాడు. కోరిన కోరికలు నెరవేరుస్తున్నాడు. అలాగే శనినామధేయంలోనూ ఈశ్వరుడు అనే శబ్దం రావడంతో శనీశ్వరుడు కూడా శివునిలా, వెంకటేశ్వరుడిలా మనల్ని అనుగ్రహిస్తా డని విశ్వాసం. శనీశ్వరు డంటే భయపడాల్సిన అవసరం లేదు.నవగ్రహాలను పూజించేటప్పుడు శనీశ్వరుడిని భక్తిగా నమస్కరిం చుకుంటే సరిపోతుంది. అలాగే ఆయనకు నీలం రంగు, నలుపు రంగు వస్త్రాలను ఎక్కువగా ధరించడం.. శనీశ్వరునికి ప్రీతికరమైన చిమ్మిలి...ని ( నువ్వులు వేయించి ,బెల్లంతో కలిపి దంచిన ఆహార పదార్ధము ...అదే నువ్వుల పిండి ...దీనిని నాగుల చవితి రోజున కూడా తయారు చేస్తారు.. వేయించ కుండా తయారు చేస్తే ఎక్కువ కాలము నిల్వ వుండదు). నివేదనం చేయడం ద్వారా, శివారాధన చేయడం ద్వారా శనీశ్వరుని అనుగ్రహం పొందవచ్చు. తద్వారా శనిగ్రహ ప్రభావంతో ఏర్పడే దోషాలు.. యోగ ఫలితాలను ఇస్తాయి. శనీశ్వరుని ప్రభావంతో కొన్ని కష్టాలు కలిగినా.. ఆయనను పూజించడం, గౌరవించడం ద్వారా ఆయన అనుగ్రహం లభిస్తుంది.కానీ శనిప్రభావం రావాలని మనం కోరుకోవాలి. ఎందుకంటే శనీశ్వరుడు మిమ్మల్ని కొద్దిగా పీడించాడంటే దానికి వందరెట్లు యోగాన్ని, ఐశ్వర్యాన్ని కలిగించి వెళ్తాడు. శనీశ్వరుడి ప్రభావం వద్దనుకుంటే.. యోగం, ఐశ్వర్యం కూడా వద్దనుకోవాల్సిందే. శనీశ్వరుడిని చక్కగా నీలిరంగు పుష్పాలతో అలంకరణ చేయించి.. పూజించండి. శివారాధన చేయాలి. హనుమంతారాధన, అయ్యప్ప స్వామి ఆరాధన చేయడం ద్వారా శనీశ్వరుని అనుగ్రహం పొందవచ్చునని జ్యోతిష్య నిపుణులు సూచిస్తున్నారు.

# రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుంది ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి మే 30 వెలుతురు:**
బిఆర్ఎస్ పార్టీ నిరుపేదలకు ఎప్పుడూ అండగా ఉంటుందని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే నియోజకవర్గ కార్పొరేటర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా కాంగ్రెస్ నాయకులు ప్రజలను ఎంతో వేదిస్తున్నారు అని....వీరి అరాచకాలకు ప్రజలు బలి అవుతున్నారు అని...వారికి అండగా ఉండాలి అని తెలిపారు. బిఆర్ఎస్ పరిపాలనలో కేసీఆర్ నాయకత్వంలో ఎపుడు కూడా ఇలాంటి అరాచకాలు జరగలేదు అన్నారు. ఎప్పటికీ ప్రజలు కాంగ్రెస్ పాలనలో విసుగెత్తి పోయారు అని ...నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ధైర్యం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు ముద్ద%శీ% నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసుద్దీన్, మహేశ్వరి శ్రీహరి, పగడాల శిరీష బాబురావు, మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# దేవపూర్ సిమెంట్ ఫ్యాక్టరీల్లో కార్మికుల ఎన్నికలు

- ఎన్నికలపై ముగ్గురు ఎమ్మెల్యేల పై విచారణ



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 30**
బెల్లంపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మీడియా సమావేశం నిర్వహించారు. జూన్ నెలలో జరిగే దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికలలో ముగ్గురు ఎమ్మెల్యేలు బలపరుస్తున్న కాసిపేట మండలానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ విక్రమ్ రావు. ఆదివాసి కార్మిక సంఘం తరఫున బరిలో ముగ్గురు ఎమ్మెల్యేల ఉమ్మడి అభ్యర్థి విక్రమ్ రావు అని తెలిపిన ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, గడ్డం వివేక్ వెంకటస్వామి, వెడ్మా బొజ్జు పటేల్ బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ....కాసిపేట మండలం దేవపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీలో జరగనున్న లోకల్ ఓరియంట్ సిమెంట్ ఎంప్లాయిమెంట్ వర్కర్స్ యూనియన్ ఎన్నికలలో పుస్కూరి విక్రమ్ రావు ను బలపరుస్తున్నాం అన్నారు ఎన్నికలలో విక్రమ్ రావు ఇన్ని బారి మెజార్టీ తో గెలిపించాలి కార్మిక సోదరులను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం ఓరియంట్ కంపెనీ కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం నుడి నిధులు తీసుకొస్తాం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ఓరియంట్ సిమెంట్ కంపెనీ ఎన్నికలలో బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ బలపరుస్తున్న విక్రమ్ రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు విక్రం రావు ఆదివాసి యూనియన్ నుండి నిలబడుతున్నాడన్నారు ఆ రోజుల్లో లక్ష మంది ఉద్యోగాలు కాపాడింది మా నాన్నగారైన స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి (కాకా) వెంకటస్వామి బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ చెన్నూర్ ఎమ్మెల్యేగా మేము గెలిచిన తర్వాత హింస లేకుండా పాలన చేస్తున్నాము కార్మికుల కోసం కొట్లాడిన ఫ్యామిలీ మాది నేను చెన్నూరు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత భూ దందా ఇసుక దందా సెటిల్మెంట్ మాఫియాను దూరం పెట్టాను దేవాపూర్ సిమెంట్ కంపెనీ ఎలక్షన్ కోసం బెల్లంపల్లి, చెన్నూరు ఎమ్మెల్యే ల మాట్లాడతూ... దేవాపూర్ సిమెంట్ కంపెనీ ఆవరణంలో ఆదివాసులు ఎక్కువ ఉంటారు మా వాళ్ళను గౌరవించి న్యాయం చేయండన్నారు. ఆదివాసి యూనియన్ అధ్యక్షునిగా పోటీ చేస్తున్న విక్రమ్ కు సపోర్ట్ చేయాలని ఆదివాసి నాయకులకు పిలుపునిచ్చారు. ఆదివాసి నాయకులు అందరూ ఐక్యతతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 30**
నిరుపేదలకు గూడు కల్పించాలనే ఉద్దేశ్యంలో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని కన్నెపల్లి మండలం టేకులపల్లిలో నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణంతో పాటు గొల్లగట్టు, కన్నెపల్లి గ్రామాలలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ





పనులను తహశిల్దార్ శ్రావణ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శంకర్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేద ప్రజల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల జాబితాలో పారదర్శకంగా వ్యవహరించాలని, జాబితాలో అర్హత గల వారి వివరాలు మాత్రమే ఉండాలని తెలిపారు. టేకులపల్లి గ్రామంలోని నర్సరీని సందర్శించి మొక్కల సంరక్షణపై తగు చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. సకాలంలో మొక్కలకు నీటిని అందించి జిల్లాలో నాటేందుకు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు సిద్ధం చేయాలని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఇంటికి నిరంతరాయంగా త్రాగునీటిని అందించాలని, మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్లు లేని ప్రాంతాలకు నీటి ట్యాంకులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని సరఫరా చేయాలని తెలిపారు. కన్నెపల్లి మండల కేంద్రంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. స్థానిక ప్రజలకు మరింత అందుబాటులో మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత నిస్తూ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అనంతరం తహశిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. వివిధ ధృవపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిశీలించి నిబంధనలకు లోబడి ధృవపత్రాలు జారీ చేయాలని తెలిపారు. కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్దిదారుల జాబితా రూపకల్పన పకడ్బంధీగా చేపట్టాలని, అనర్హుల వివరాలు జాబితాలో ఉండకూడదని తెలిపారు. నూతన రేషన్ కార్డులు, చేర్పులు, మార్పుల కొరకు అందిన రేషన్ కార్డుల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్హుల వివరాలతో జాబితా తయారు చేయాలని తెలిపారు. మండలంలోని ప్రతి ఇంటికి నిరంతరాయంగా త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారులకు సకాలంలో రేషన్ బియ్యం పంపిణీ చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 30**
అర్హులైన లబ్దిదారులకు సకాలంలో రేషన్ బియ్యం పంపిణీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి రేషన్ డీలర్లు, ఈ-పాస్ ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత అకాల వర్షాల పరిస్థితుల దృష్ట్యా రాబోయే 3 నెలల కాలంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రేషన్ సన్న బియ్యం పంపిణీకి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో రేషన్ డీలర్లు తమ చౌకధరల దుకాణాలను సమాయానుసారం తెరిచి ఉంచాలని, సమయపాలన ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. గోదాము, ఎం.ఎల్.ఎస్ పాయింట్ నుండి చౌకధరల



దుకాణాల వరకు చేరే దాకా ధాన్యం తూకం విలువలో ఎలాంటి తేడాలు ఉండకూదని, చౌకధరల దుకాణాలకు చేరుకున్న ధాన్యం నిల్వలను ఉంచేందుకు సరిపడా స్థలం సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. రాష్ట్ర, జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తారని, చౌకధరల దుకాణాల డీలర్లు స్టాక్ నిల్వలు, చౌకధరల దుకాణం నంబర్, డీలర్ పేరు, మొబైల్ నంబర్, రేషన్ షాప్ నిర్వహించే సమయం పూర్తి వివరాలతో నోటీస్ బోర్డు ఉండాలని, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, గోనె సంచులు జాగ్రత్తగా నిర్వహించాలని, తూకం యంత్రాల నిర్వహణ సక్రమంగా ఉండాలని, ఇతర నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఇంజనీర్లు ఈ-పాస్ మిషన్ పని చేసే విధానాన్ని రేషన్ డీలర్లకు వివరించారు. కేటాయించిన ప్రకారం రేషన్ సన్నబియ్యం అర్హులైన ప్రతి లబ్దిదారుడికి అందే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఈ-పాస్ ఇంజనీర్లు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# నేడే జిల్లాకు ఇన్చార్జ్ మంత్రి రాక

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 30**
మంచిర్యాల జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నేటి ఉదయం 9.30 గం?లకు నిర్వహించనున్న సమావేశానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ-శిశు సంక్షేమశాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) హాజరు కానున్నారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. వరిధాన్యం కొనుగోలు, వ్యవసాయ అవసరాలు (విత్తనాలు, ఎరువులు), ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి కార్యక్రమాల పురోగతిపై పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. జిల్లా రెవెన్యూ, పౌరసరఫరాలు, గ్రామీణాభివృద్ధి, సహకార, వ్యవసాయ శాఖ అధికారులు, గృహ నిర్మాణ శాఖల అధికారులు, రాజస్వ మండల అధికారులు తమ శాఖల పురోగతిపై పూర్తి వివరాలతో సకాలంలో సమావేశానికి హాజరు కావాలని తెలిపారు.

# ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 30**
ప్రజలతో మమేకమై సేవలు అందించే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ



ఉపసంచాలకులుగా పని చేస్తూ పని చేస్తూ ఈ నెల 31వ తేదీ పదవీ విరమణ పొందుతున్న నేపథ్యంలో పోటు రవీందర్రెడ్డి దంపతులను జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా అధికారులతో శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోటు రవీందర్రెడ్డి విధులలో నిబద్ధతతో సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని, పదవీ విరమణ పొందిన అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.





https://epaper.velthuru.com

హైదరాబాద్ వెలుతురు

# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 30**

నిరుపేదలకు గూడు కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలం షెట్పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని శివ్వారం, కిష్టాపూర్, వేలాల, పౌనూర్, కుందారం, నర్సింగాపూర్, షెట్పల్లి, బెజ్జాల గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వివేకానంద, గృహ నిర్మాణశాఖ పి.డి. బన్సీలాల్, తహశిల్దార్ వనజారెడ్డి లతో కలిసి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా







కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జైపూర్ మండంలో 588 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా మండలంలోని బెజ్జాలలో 16 మంది, కిష్టాపూర్లో 21 మంది, కుందారంలో 41 మంది, నర్సింగాపూర్లో 15 మంది, పౌనూర్లో 24 మంది, షెట్పల్లిలో 34 మంది, శివ్వారంలో 25 మంది, వేలాలలో 22 మంది మొత్తం 198 మంది లబ్ధిదారులకు పట్టాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు మంజూరు కావడం జరిగిందని, పైలెట్ ప్రాజెక్టు చేపట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం విడతల వారిగా కొనసాగుతుందని, అర్హత గల ప్రతి ఒక్కరికి పథకం ఫలాలు అందుతాయని తెలిపారు. 2వ విడతలో సొంత ఇంటి స్థలం కలిగి ఉండి పథకం కొరకు అందిన దరఖాస్తులను కమిటీ ద్వారా పరిశీలించి అర్హులైన నిరుపేదలను ఎంపిక చేసి ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. పథకం మంజూరైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణం చేపట్టాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుకను అవసరం మేరకు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగి ఉండి పథకానికి ఎంపిక కాని అభ్యర్థులు పూర్తి వివరాలతో తమ దృష్టికి తీసుకువస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకొని ఇందిరమ్మ ఇండ్ల పథకం ఫలాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.


## పంచాదశ (15వ) వార్షికమహొత్సవ వేడుకలకు

# ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం


- **వేడుకలకు రానున్న హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి**
- **పాల్గొననున్న కేంద్ర హొం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్ వెలుతురు మే 30:**

కరీంనగర్ పట్టణం చైతన్యపురిలోని మహిమాన్విత శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల దివ్య క్షేత్రం పంచాదశ (15వ) వార్షికోత్సవ వేడుకలకు ముస్తాబైంది. తేదీ : 17 /6 /2010న శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహాసరస్వతి, శ్రీ మహాలక్ష్మీ, నవగ్రహ సహిత అనంత నాగేంద్ర స్వామి వార్ల ప్రతిష్టాపన శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి వారిచే జరగగా , శ్రీ మహాశక్తి దేవాలయం నేడు ఒక పుణ్యక్షేత్రంగా, భక్తుల పాలిట కొంగుబంగారంగా




దేవాలయము సమస్త భక్తజనుల నీరాజనాలను అందుకుంటుంది. నిష్టతో కొలిచిన భక్తులకు ఇక్కడి అమ్మవార్లు కొంగుబంగారంగా నిలిచారు. శ్రీ మహాశక్తి దేవాలయంలో ఏం మహొత్సవం చేసిన కన్నుల పండగ



మారింది. ఆలయ నిర్వాహకులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలతో దేవాలయానికి ప్రత్యేక గుర్తింపు వచ్చింది. దేవాలయంలో జరిగే ప్రతి వేడుకకు, కార్యక్రమాలకు వేలాదిగా భక్తులు తరలివచ్చే ఏకైక దివ్య క్షేత్రంగా శ్రీ మహాశక్తి దేవాలయం ప్రసిద్ధికేక్కింది. ప్రధానంగా ముగ్గురమ్మలు కొలువుదీరిన ఇక్కడి దేవాలయం మహిమాన్విత క్షేత్రమైంది. విజయానికి ప్రతిరూపంగా నిలిచే శ్రీ మహా దుర్గా అమ్మవారు, భోగభాగ్యాలు , సకల సిరిసంపదలు అందించే శ్రీ మహాలక్ష్మి అమ్మవారు , జ్ఞానానికి విద్యకు ప్రధానిగా నిలిచే శ్రీ మహా సరస్వతి అమ్మవారు ఒకే చోట కొలువుదీరిన దివ్య క్షేత్రం గా శ్రీ మహాశక్తి అంగరంగ వైభవంగా నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకత అని చెప్పుకోవచ్చు. ఆలయంలో శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలకు ఎంతో విశిష్టత ఉంది. అమ్మవారి దీక్ష స్వీకరణకు, వేలాది భవాని దీక్షాపరులకు శ్రీ మహాశక్తి దేవాలయం సెంటిమెంట్ గా మారింది. ప్రతి ఏటా దీక్షపరులతో, భక్తజనుల కోలాహలం మధ్య శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా జరుగుతున్నాయి. అలాగే చదువుల తల్లిగా, జ్ఞాన దేవతగా ప్రసిద్ధికెక్కి, చిన్నారుల అక్షరాభ్యాసానికి కొంగుబంగారంగా ఇక్కడి శ్రీ మహాసరస్వతి అమ్మవారు ప్రసిద్ధి గావించింది. హైందవ పర్వదిన వేడుకలన్నీ శ్రీ మహాశక్తి దేవాలయంలో ఎంతో వైభవంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా శ్రీ మహాశక్తి దేవాలయంలో విజయదశమి , శివరాత్రి, వసంత పంచమి, శ్రీరామ నవమి, నాగ పంచమి నాగ చవితి, ఉగాది, దీపావళి, వినాయక నవరాత్రులు, శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల తో పాటు ఇతర పర్వదినాలన్నీ ఎంతో వైభవంగా జరుగుతున్నాయి. అలాగే ప్రతి నెల సంకష్ట హర చతుర్థి, లక్ష్మీ గణపతి హొమం, చండీ హొమ కార్యక్రమాలు ను ఘనంగా నిర్వహించి, అన్న ప్రసాద వితరణ చేపడుతున్నారు. అలాగే కార్తీక మాసంలో సామూహిక సత్యనారాయణ వ్రతం, శ్రావణమాసంలో ప్రతి శుక్రవారం కుంకుమార్చనలు, ఒడి బియ్యం సమర్పణ, వరలక్ష్మీ వ్రతం కార్యక్రమాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు.

శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి ఆశీస్సులతో జూన్ 1వ తేదీ ఆదివారం రోజున శ్రీ మహాశక్తి దేవాలయ పంచాదశ (15 వ) వార్షికోత్సవ మహొత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడానికి ఆలయ నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

కార్యక్రమముల వివరములు:

ఉదయం 4 .30గంటలకు శ్రీలక్ష్మీ గణపతి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు జగద్గురువుల కరకములచే పంచామృతాభిషేకం.

ఉదయం 8 గంటలకు స్వస్తి పుణ్య హవచనము, గణపతి పూజ, అఖండ దీపారాధనము, సర్వతో భద్ర మండలం, లక్ష్మీ గణపతి హొమము, రుద్ర సహిత చండీ హొమము, పూర్ణాహుతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం, జగద్గురువుల అనుగ్రహ భాషణం, అనంతరం అన్న ప్రసాద వినియోగం చేపట్టనున్నారు.

శ్రీమహాదుర్గ, శ్రీమహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల పంచాదశ (15 వ) వార్షికోత్సవ వేడుకలకు కేంద్ర హొమ్ శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ హాజరుకానున్నారు. వార్షికోత్సవ మహొత్సవ వేడుకలకు అశేష సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విధాలుగా నిర్వాహకులు ఏర్పాట్లు చేపట్టారు. వార్షికోత్సవ వేడుకల సందర్భంగా దేవాలయంలో జరుగుతున్న పూజా కార్యక్రమాలకు సమస్త హిందూ బంధువులందరూ పాల్గొని అమ్మవార్లకు కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

### లింకు రోడ్లకు నిధులు మంజూరు చేయడంలో వివక్షత పై ధర్నా

**మునుగోడు,మే 30 (వెలుతురు):**

ఇటీవల నియోజకవర్గం లోని వివిధ గ్రామాలను కలుపుతూ లింక్ రోడ్ల ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా మండల పరిధిలోని చీకటిమామిడి నుండి చొల్లేడు,చీకటిమామిడి నుండి పలివెల గ్రామాలను కలిపే లింకు రోడ్లకు



నిధులు మంజూరు చేయడంలో వివక్షత చూపడంతో చీకటి మామిడి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సింగం సైదులు ఆధ్వర్యంలో చీకటిమామిడి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,రైతులతో కలిసి రాస్తారోకో నిర్వహించి రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు.ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ లింకు రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగిందని ఇప్పటి ప్రభుత్వం ఆ రోడ్లను పట్టించుకోకపోవడం చాలా బాధాకరమన్నారు.అధికార పార్టీ త్వరితగతిన ఈ రెండు గ్రామాల లింకు రోడ్లకు నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు అనంత లింగయ్య,మాజీ వార్డ్ నెంబర్ కొమ్మినేని పద్మారావు,మాధగోని సైదులు,పగిళ్ల శ్రీశైలం, పగిళ్ల లింగయ్య,పగిళ్ల శాంతమ్మ,చింతల లోకేష్,రైతులు బొడ్డు దేవరాజు,బొడ్డు శేఖర్, మద్ది శంకర్,ఏరుకొండ రాములు,ఏరుకొండ వెంకన్న,ఏరుకొండ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 1న (ఆదివారం) హైద్రాబాద్‌లో

# బీసీల రాష్ట్ర స్థాయి సమావేశం

## - జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు మే 30:**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% బీసీ రిజర్వేషన్ల అమలు, దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన, భవిష్యత్తు బీసీ ఉద్యమ కార్యాచరణపై చర్చించేందుకు జూన్ 1న హైదరాబాద్ లోని బంజారాహిల్స్ లో ఉన్న కళింగ భవన్ లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు.ఆదివారం నాడు ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి బీసీ సంక్షేమ సంఘంతో పాటు అనుబంధ సంఘాల ప్రతినిధులు, నియోజకవర్గ నేతలు హాజరు కావలసిందిగా ఆయన కోరారు. అలాగే రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, స్థానిక సంస్థల్లో 42% బీసీ రిజర్వేషన్ అమలు, త్వరలో దేశవ్యాప్తంగా జరిగే జనగణనలో



సమగ్ర కులగణన అమలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను ఈ సమావేశంలో ప్రకటించనున్నట్లు లింగంగౌడ్ తెలిపారు.

## అర్హులైన లబ్ధిదారులకు

# 588 ఇందిరమ్మ ఇండ్లు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 30**

జైపూర్ మండలం శెట్ పల్లి గ్రామం లో 588మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్‌ను చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి అందచేశారు. ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కేసీఆర్ బంగారు తెలంగాణ చేస్తా అని చెప్పి బంగారు తెలంగాణను దోచుకున్నారన్నారు.వంద ఎకరాల్లో ఫాం హౌస్ కట్టుకున్నాడు కానీ పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వలేదని ఆరోపించారు. గరీబి హటావో అనే నినాదాన్ని తీసుకువచ్చింది ఇందిరా గాంధీ అని,కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అని పేర్కొన్నారు.ఇచ్చిన గ్యారంటీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో ముందుకు వెళుతుందని తెలిపారు.ఆరు కోట్ల రూపాయలతో చెన్నూరు నియోజకవర్గం లో స్కూల్స్ కు మరమ్మతుల నిధులు మంజూరు,రెండు కోట్ల తో కస్తూర్బా స్కూల్స్ లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు, 50 వేల మంది స్కూల్ టీచర్లను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసిందన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ప్రజలను మోసం చేసిందన్నారు.

## రక్తదానం లో భాగస్వాములవ్వండి

**మునుగోడు,మే 30 (వెలుతురు):**

రక్తదానంతో ప్రాణాలను కాపాడే మహత్తర సేవలో భాగస్వాములు అవ్వాలని యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి నియోజకవర్గంలోని యువతకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న శాసనసభ్యులు, ప్రజానాయకులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి జన్మదినాన్ని



పురస్కరించుకొని జూన్ 01వ తేదీ ఆదివారం ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించబోతు న్నామని అన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని యువత, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ముందుండి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించాలన్నారు.

## రాష్ట్రపతి అవార్డు గుండేటి యోగేశ్వర్ కు సన్మానం

**కరీంనగర్ వెలుతురు మే 30:**



రాష్ట్రపతి అవార్డు గ్రహీత, పర్యావరణవేత్త, అంతర్జాతీయ జీవవైద్య సదస్సు అవార్డు గ్రహీత,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం(నీరు చెట్టు నేల) వాల్టా ఆక్ట్ అథారిటీ రాష్ట్ర సభ్యుడు గుండేటి యోగేశ్వర్ ను సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ గద్దె రవికుమార్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు బూట్ల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవికుమార్, బూట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గుండెటి యోగేశ్వర్ కవి, రచయిత, వ్యాఖ్యాత, బహుముఖ ప్రజ్ఞాశాలి. ప్రకృతి ప్రేమికుడు రచయిత కవిగా అమూల్యమైన సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. వారి ప్రతిభను భారత ప్రభుత్వం గుర్తించి అప్పటి మాజీ రాష్ట్రపతి రాంనాథ్ గోవింద్ గారి చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారనీ గుర్తు చేశారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ ను తాము కలవడం అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా చిరు సత్కారం చేయడం మర్చిపోలేని అనుభూతి కలిగించిందని వారు తెలిపారు. రాబోయే రోజుల్లో ఆయన ప్రజలకు మరింత సేవలు అందించి గొప్ప పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు.

# కార్మికుల పక్షాన నిరంతరం నిలిచే గొంతుక సీఐటీయు

**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 30**

నిరంతరం కార్మికుల పక్షాన నిలిచే నిజమైన గొంతుక సీఐటీయు అని సీఐటీయు మండల కన్వీనర్ గొరిగే సోములు అన్నారు సీఐటీయు ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా మండల కేంద్రంలో హమాలి, గ్రామ పంచాయంతి, భవన నిర్మాణ కార్మిక సంఘం వివిధ కార్మిక రంగాలలో ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణలు జరిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ సీఐటీయు దేశ వ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పాటుపడుతుం దన్నారుదకార్మికుల శ్రమకు తగ్గ ప్రతిఫలం దక్కాలని, ఆరోగ్య భద్రత కల్పించాలని పోరాడుతుంది.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం సంఘాటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల కార్మికులు సీఐటీయూ సంఘంలో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బందెల బిక్షం,నకిరేకంటి రాము,మేడి కిరణ్, లింగస్వామి, సత్తయ్య, బొడ్డు రమేష్, కాలిమేర లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ వెలుతురు

# రైతులకు అండగా మోదీ ప్రభుత్వం

- బిజెపి జిల్లా కార్యదర్శి ఇస్లావత్ శీను నాయక్



**వెలుతురు న్యూస్, అమ్రాబాద్:**
మండల కేంద్రంలో వివేకానంద విగ్రహం వద్ద భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పూలాభిషేకం చేసిన బిజెపి నాయకులు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా కార్యదర్శి ఇస్లావత్ శీను నాయక్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరము రైతులకు మద్దతు ధర పెంచుతూ ఆర్థిక భరోసా కల్పిస్తూ ఖరీఫ్ రబ్బీ పంటలకు మద్దతు ధర పెంచి రెండు లక్షల 70 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తూ అదేవిధంగా క్రాప్ లోన్ పై రాయితీ ప్రకటించిన సందర్భంగా రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని అదే మాదిరిగా మన తెలంగాణలో అత్యధికంగా సాగు చేస్తున్న పత్తి పంటకు క్వింటాలుకు 589 రూపాయలు మద్దతు ధర పెంచడంతో తెలంగాణ లో ఉన్న సన్న చిన్న కారు రైతులకు సాగు నీరు వసతిలేని రైతులకు లబ్ది చేకూరే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయం చాలా సంతోషకరమైన విషయమని తెలంగాణ రైతుల పక్షాన ఆయన సంతోషం వ్యక్తం చేశారు తెలంగాణలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులు రైతులకు నాణ్యమైన పత్తి విత్తనాలు ఇచ్చి రైతుల ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే తమ అభిమతం అని అన్నారు. ప్రధానమంత్రి జన్ మన్ యోజన పథకం నుండి తెలంగాణ ప్రాంతంలో ఉన్నటువంటి ఆదివాసి చెంచు బిడ్డలకు ప్రతి ఒక్క కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలని సంకల్పంతో నరేంద్ర మోడీ ఈ పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కావున అధికారులు ఎవరీ ప్రలోభాలకు గురికాకుండా నిజమైన లబ్ధిదారులను గుర్తించి చెంచు బిడ్డల కండ్లలో ఆనందం చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భారతీయ జనతా పార్టీ తరపున రాబోయే రోజుల్లో ప్రతి చెంచుపెంట సందర్శిస్తామని అన్నారు.ఏ ఒక్క లబ్ధిదారునికి అన్యాయం జరిగిన సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు మాజీ అధ్యక్షులు గోలి రాజు కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు నోముల చంద్రయ్య గౌడ్ కిసాన్ మోర్చా సీనియర్ నాయకులు నోముల శంకర్ గౌడ్ ఎర్ర గిన్నెల వెంకటేష్ చారి కుందేల మహేష్ యాదవ్ కంచర్ల అజయ్ నాగరాజు యాదవ్ నోముల పరమేష్ ఎలిజాల గణేష్ ప్రశాంత్ రాకి శంకర్ గౌడ్ అక్షయ్ అరవింద్ యాదవ్ నోముల తిరుపతయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల తిరుపతి బ్రహ్మోత్సవాలు అట్టహాసంగా జరుపుకునేనట్టు ఏర్పాట్లు

- సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి రామన్ గౌడ్





**హైదరాబాద్ వెలుతురు మే 30:**
ప్రతి ఏడాది జరిగే తిరుమల తిరుపతి బ్రహ్మోత్సవాలు లో భాగంగా ఏడాది కూడా అట్టహాసంగా జరుపుకునేనట్టు ఏర్పాట్లలో భాగంగా బాలాజీ భవన్ మరియు హిమాయత్ నగర్ స్ట్రీట్ నెంబర్ వన్ లో ఉన్న వీధిదీపాలను మరియు మానవోలు మరియు షర్టు అడ్డంగా రాకుండా దాన్ని చేస్తూ హిమాయత్ నగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి రామన్ గౌడ్ అన్ని ఏర్పాట్లను పర్యవేక్షణ ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆ శ్రీవారి ఆశీస్సులతో అన్ని మంచి జరిగేలా కోరుకుంటున్నామని అన్నారు.

# కరీంనగర్ నుంచే నాపై దాడి

- బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలు
- కవిత వ్యాఖ్యలకు సమర్థన



**హైదరాబాద్,మే 30( వెలుతురు):**
బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. సొంత పార్టీ నేతలను ఉద్దేశించిన మాట్లాడిన ఎమ్మెల్యే.. ఎమ్మెల్సీ కవిత ఎపిసోడ్‌లో తన అభిప్రాయం చెప్పినందుకు కరీంనగర్ నుంచి తన మీద యుద్ధం స్టార్ట్ అయిందని పరోక్షంగా బండి సంజయ్‌ను ఉద్దేశించి కామెంట్స్ చేశారు. గతంలో కిషన్ రెడ్డికి రాజాసింగ్‌కు మధ్య బండి సయోధ్య కుదిర్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా బండి సంజయ్‌ను టార్గెట్ చేస్తూ రాజాసింగ్ వ్యాఖ్యలు చేయడం కమల దళంలో మరోసారి చర్చకు దారి తీసింది.కవిత చేసిన వ్యాఖ్యలను బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సమర్థించారు. బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనమంటూ కవిత చెప్పిన మాటలు నిజమేనేమో అని అన్నారు. పెద్ద ప్యాకేజీ దొరకితే తమ వాళ్లు ఎప్పుడో బీఆర్ఎస్‌తో కలిసిపోయేవారని అన్నారు. ప్రతీ ఎన్నికల్లో బీజేపీ నేతలు కుమ్మక్కయ్యారని అందువల్ల పార్టీ చాలా నష్టపోయిందంటూ రాజాసింగ్ సంచలన కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే.

# లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు

- నిబంధనలు ఉల్లంఘించిన స్కానింగ్ సెంటర్ పై కేసు నమోదు, 2లక్షల జరిమానా
- అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాలలో డేకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలి
- జిల్లాలో స్కానింగ్ సెంటర్ల పనితీరును పరిశీలించేందుకు 15 ప్రత్యేక బృందాలు ఏర్పాటు
- లింగ నిర్ధారణ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- లింగ నిర్ధారణ ఫిర్యాదులకై టోల్ ఫ్రీ నెంబర్ 1800-599-3366
- 84 కొత్త మరియు రెన్యువల్ పిఅండ్ పిఎన్డిటి
- దరఖాస్తులకు ఆమోదం
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**హైదరాబాద్ వెలుతురు మే 30:**
లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని స్కానింగ్ సెంటర్లో అర్హులైన డాక్టర్లు రికార్డులు రిపోర్టులు అనుమతి పొందిన స్కానింగ్ మిషన్లు మాత్రమే ఉండాలని మార్పులు ఉంటే వెంటనే జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి హైదరాబాద్ కు తెలియజేయాలని అతిక్రమించిన వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేసిజరిమానా విధిస్తామని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హెచ్చరించినారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ గారి ఛాంబర్ లో నిర్వహించిన జిల్లా అప్రోప్రీట్ అథారిటీ కమిటీ పిసిపి ఎన్డిటి చట్టము సమీక్ష సమావేశంలో, జిల్లాలో ఉన్న అన్ని స్కానింగ్ కేంద్రాలు విధిగా నిర్దేశించిన రూల్స్ ప్రకారము నిర్వహించాలని స్కానింగ్



చేయించుకున్న గర్భిణీ స్త్రీల వివరాలు తప్పనిసరిగా రిజిస్టర్ లో నమోదు చేసి అదే రోజు ఆన్లైన్లో వారి వివరాలు ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. జిల్లాలో స్టేట్ మానిటరింగ్ మరియు జిల్లా తనిఖీ బృందాలు నిర్వహించిన తనిఖీలో సికింద్రాబాద్ లోని న్యూ లైఫ్ ఆసుపత్రిలో అనుమతి లేని స్కానింగ్ మిషన్ ను గుర్తించి సీజ్ చేసి యాజమాన్యంపై చట్టరీత్య కోర్టులో కేసు నమోదు చేయాలని, సైదాబాద్ లోని వివేకాసుపత్రిలో అనుమతి లేకుండా ఉన్న రెండు స్కానింగ్ మిషన్లు గుర్తించినందుకు 2లక్షల రూపాయలు జరిమానా విధించాలని ఆదేశించినారు. జిల్లాలో సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్లు నిర్వహించిన తనిఖీలో నిబంధనలు ఉల్లంఘించిన 26 స్కానింగ్ సెంటర్లకు 50 వేల రూపాయల చొప్పున జరిమానా విధించి వసూలు చేయాలన్నారు. తిరిగి అదే విధంగా నిబంధనలు అతిక్రమించినట్లయితే స్కానింగ్ సెంటర్ల యొక్క రిజిస్ట్రేషన్ రద్దు చేయాలన్నారు. సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్లు మరియు జిల్లా ప్రోగ్రాం అధికారులు జిల్లాలోని అన్ని స్కానింగ్ సెంటర్లను నిరంతరము తనిఖీ చేసి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా కేసులు నమోదు మరియు జరిమానా విధించుటకు తోడ్పాటు అందించాలని ఆదేశించినారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాలు, వీటికి సంబంధించిన సమస్యలపై టోల్ ఫ్రీ నెంబర్ 1800..599..3366 ద్వారా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి పిర్యాదు చేయాలని, దీనిపై మరియు చట్టముపై విరివిగా అవగాహన సదస్సులు, ప్రచారము నిర్వహించాలన్నారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమము, విద్యాశాఖ మరియు స్వచ్ఛంద సంస్థల సహకారముతో చట్టముపై అన్ని ప్రభుత్వ కళాశాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె. వెంకటి జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టము అమలుపై, నిర్వహిస్తున్న కార్యక్రమాలపై, నిబంధనలు ఉల్లంఘించిన స్కానింగ్ సెంటర్ల పై తీసుకోనున్న చర్యలపై, స్వచ్ఛంద సంస్థల సహకారంతో నిర్వహించిన అవగాహన సదస్సులపై నివేదిక సమర్పించి నివేదించినారు.ఈ సమీక్షా సమావేశంలో సహాయ పోలీస్ కమిషనర్ వెంకటేశ్వర రెడ్డి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి వందన, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్లు, జిల్లా మీడియా అధికారి జక్కుల రాములు, టి నరసింహ మరియు అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొనినారు.

# తెలంగాణ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల సెక్రెటరీ ఐఏఎస్ అధికారిని అలుగు వర్షినిని వెంటనే సస్పెండ్ చేయాలి

## యురేనియం వ్యతిరేక జేఏసీ అధ్యక్షులు కలుముల నాసరయ్య



**వెలుతురు న్యూస్, అమ్రాబాద్:**
సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యార్థుల గురించి అల్గు వర్షిని మాట్లాడుతూ ఈ విద్యార్థులు ఉన్నతమైన సొసైటీ నుండి వచ్చిన వారేం కారు కదా మూడు పూటలా తిండి కూడ లేనటువంటి కుటుంబాల నుంచి వచ్చిన వారే కదా విద్యార్థుల నుండి ల్యాట్రిన్ బాతురూంలు కడిగించండి రూములు ఊడిపించి బూజు దులిపించండి వంతుల వారిగా వంట చేయించండి అని సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్స్ కి అనుమతులు ఇవ్వడం ఏమిటని సో సెల్ వెల్ఫేర్ సెక్రెటరీ వర్షిని లోపల ఇంకా ఆధిపత్య బ్రాహ్మణ బావాజాలం పోయినట్టూ లేదు బ్రాహ్మణులలో అభ్యుదయ భావాలు కల్గినవారు కూడ ఉండవచ్చు కాని అలుగు వర్షిని మాత్రం ఐఏఎస్ చదివిన కూడా ఆమె మైండ్ సెట్ మారడంలేదు ఆమేకు రాజ్యాంగం పట్లా చట్టాల పట్లా గౌరవం ఉన్నట్లు కనిపించడం లేదని ఆయన మండిపడ్డారు. ఆమె కూడ ఐఏఎస్ చదివినప్పుడు ల్యాట్రిన్ బాత్ రూములు కడిగి రూములు బూజు దులిపి ఈ స్థాయికి వచ్చిందా అని నిలదీశారు. దళితులు దళిత విద్యార్థులు అంటే ఆమెకు ఇంత చులకన భావం ఉన్నది. ఆమెకు దళితులంటే ఇంక బానిసలన్నా భావనలోనే ఉంది ఇలాంటివారు సొసైటీలో మార్పు తేవడం దేవుడేరుగు కాని ఈలాంటీ వారి వలన సమజానికి పెను ప్రమాదం పొంచిఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె ఎప్పుడైతే సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ సెక్రటరీగా బాద్యాతలు చేపట్టిందో అప్పటి నుండి సొసైటీలో ఒక్కొక్కరిని దెబ్బతీస్తూ వస్తుంది. కక్ష సాధింపు చేస్తూ సొసైటీని బ్రస్టు పట్టించింది అయినా దేశంలో దళితులలో ఎవ్వరు ఐఏఎస్ లు లేనట్లు ఒక ఆదిపత్య బ్రాహ్మణ బావజాలం కల్గిన వర్షిని లాంటి వారిని నియమించడమేందని సోషల్ వెల్ఫేర్ సొసైటీలలో సెకరెటరీ జోనల్ ఆపీసర్ లు ప్రిన్సిపల్స్ లేద టీచర్స్ ను దళితులనే నియమించాలాని డిమాండ్ చేశారు. ఆదిపత్య అగ్రకులాల వారిని నియమిస్తే విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన వసతుల చూచి కూడ జీర్ణించూకోలేక పోతున్నారు. కక్ష సాధింపు చేస్తున్నారు. అందుకొరకే సోషల్ వెల్ఫేర్ సొసైటీలో దళితులనే నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గతంలో ఆర్ఎస్ ప్రవీన్ కుమార్ సెక్రటరీగా ఉన్నప్పుడు జరిగినటువంటి విద్యాభివృద్ధి ఇప్పడు ఎందుకు జరగడం లేదంటే కుల బావాజాలమే కారణం అవుతుందని స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. కావున గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి సెక్రటరీ వర్షినిని వెంటనే తెలంగాణ సోషల్ వెల్ఫేర్ సొసైటీ సెకరెట్రీ నుండి తొలగించి సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలను ప్రక్షాళన చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కార్ సంఘం జిల్లా ఆద్యక్షులు జక్క బాలకృష్ణయ్య మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్ దళిత కళారత్నా ఆవుట రామకోటి దుమోల్ల ఎల్లస్వామి అంబేద్కర్ మండల మాజి అధ్యక్షులు దుమోల ఎల్లస్వామి , శేఖర్ మనోహార్ కాశిపాండీయన్ తదితర దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాగ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

- షిఫ్టింగ్ అనుమతులు లేకుండా రెండేళ్లుగా పాఠశాల నిర్వహణ.
- విద్యాశాఖ వెంటనే చర్యలు తీసుకోవాలి.
- శ్రీ రాగ స్కూల్ పర్మిషన్ను రద్దు చేయాలి.
- విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తే సహించబోము..
- విద్యార్థుల తల్లిదండ్రులు తస్మాత్ జాగ్రత్త...
- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పామర్తి అంకినీడు ప్రసాద్.



**కొత్తగూడెం వెలుతురు మే 30:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మేదర బస్తీలో నిర్వహిస్తున్న శ్రీ రాగ పాఠశాలకు ఎటువంటి బదిలీ పర్మిషన్లు లేకుండా రెండేళ్లుగా నిర్వహిస్తున్నారని వాటిపై విద్యాశాఖ వెంటనే చర్యలు తీసుకుని అనుమతులు రద్దు చేయాలని బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అంకినీడు ప్రసాద్ అన్నారు. శుక్రవారం శ్రీరాగ స్కూల్లో జరిగిన సమావేశంలో అంకినీడు ప్రసాద్ మాట్లాడుతూ విద్యాశాఖ నుండి స్కూల్ బదిలీ కోసం ఎలాంటి అనుమతులు తీసుకోకుండా మా బిల్డింగులో స్కూల్ నిర్వహిస్తున్నారని అటువంటి స్కూల్లో చదివే విద్యార్థులకు భవిష్యత్తులో ఇబ్బందులు కలుగుతాయని ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా గమనించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పామర్తి అంకినీడు ప్రసాద్ అన్నారు. గత కొన్నాళ్లుగా మేదరబస్తీ ప్రాంతంలో నిర్వహిస్తున్న శ్రీ రాగ పాఠశాలకు అనివార్య కారణాల వల్ల అకస్మాత్తుగా ఖాళీ చేసే పరిస్థితి ఏర్పడిందని అందులో చదువుతున్న విద్యార్థుల దుస్థితిని గమనించి మానవతా దృక్పథంతో తాను నిర్మించుకున్న భవనాన్ని శ్రీ రాగ పాఠశాల యాజమాన్యానికి అద్దెగా ఇచ్చానని అన్నారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని శ్రీ రాగ స్కూల్ యాజమాన్యానికి తన భవనాన్ని అద్దెగా ఇచ్చినప్పటికీ అద్దె చెల్లింపులో కాలయాపన చేయటమే కాకుండా నిర్లక్ష్య పూరితంగా వ్యవహరించారని పేర్కొన్నారు. బకాయిలు ఉన్న తన భవనానికి సంబంధించిన అద్దెను అడిగే క్రమంలో పాముకు పాలు పోస్తే కాటేసినట్లుగా తనపై ఎలా కేసులు పెడతారని ఆరోపించారు. పాఠశాల నిర్వహణ తీరుపై అనుమానాలు కలిగిన తాను పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి సంబంధిత విద్యాశాఖ అధికారిని అడిగితే ఆ భవనంలో నిర్వహిస్తున్న శ్రీ రాగా పాఠశాలకు ఎలాంటి అనుమతి లేవని అధికారులే స్వయంగా తెలిపారు. ఇంతకాలం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఒక బీసీ సంఘం నేతగా శ్రీ రాగ పాఠశాల నిర్వహకులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా అద్దె చెల్లింపు విషయంలో అడిగినందుకు దౌర్జన్యాలకు దిగారని తెలిపారు . ఇప్పటికైనా మేదర బస్తీలో నిర్వహిస్తున్న శ్రీ రాగ పాఠశాల అనుమతులు రద్దు చేయాలని అనుమతి లేని పాఠశాలను సీజ్ చేసి విద్యార్థుల భవిష్యత్తుకు అధికారులు కృషి చేయాలని ఆయన అన్నారు. లేనిపక్షంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. రాబోయే విద్యా సంవత్సరానికి విద్యార్థుల తల్లిదండ్రులు తక్షణమే మేల్కొని అనుమతి లేని శ్రీ రాగ పాఠశాలలో చేర్చవద్దని ప్రాధేయపడ్డారు. జిల్లాలో అనేక పాఠశాలలు విద్యాశాఖ అనుమతి లేకుండానే విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారని లోతుగా విచారించిన నేపథ్యంలో తెలిసింది. ఈ విషయంపై బీసీ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ఉద్యమాన్ని లేవదీస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ బీసీ సంఘం జాతీయ సలహాదారులు మిట్టపల్లి సాంబయ్య ఉమ్మడి ఖమ్మం జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు సోమేశ్వర గౌడ్ , జిల్లా మహిళా అధ్యక్షురాలు కొదురుపాక మీనాక్షి , నాయకులు శంకర్, ప్రభాస్ గూడా విజయ్, పొదిల సర్వేశ్, తోటమంగా తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో ఎవరికి వారే యమునా తీరే

- పరస్పర విరుద్ధంగా వ్యాఖ్యలు..ఆరోపణలు
- కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చినా కానరాని మార్పు

**హైదరాబాద్,మే 30( వెలుతురు):**
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత నిన్న మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. జైల్లో ఉన్న సమయంలోనే ఈ ప్రతిపాదన వచ్చిందని తెలిపారు. తాను పార్టీలో ఉన్నంత కాలం అది కుదరదన్న ఉద్దేశంతోనే తనను కేసీఆర్‌కు దూరం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. తనను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేసీఆరే తన నాయకుడుని, ఇతరుల నాయకత్వంలో తాను పనిచేయనంటూ కవిత చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. అయితే బీజేపీ హైకమాండ్ నుంచి ఆదేశాలు వచ్చినప్పటికీ తెలంగాణ బీజేపీ నేతల తీరు మారడం లేదు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి వ్యాఖ్యలను పార్టీ నేతలే పట్టించుకోని పరిస్థితి. పార్టీకి నష్టం కలిగించేలా నేతలు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. గతంలో ఎన్వీఎస్ ప్రభాకర్ కూడా జూన్ 2న బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కాబోతోందంటూ సంచలన కామెంట్స్ చేశారు. అంతేకాకుండా దుబ్బాక ఎంపీ రఘునందన్ కూడా జూన్ 2న ఎమ్మెల్సీ కవిత కొత్తపార్టీ పెట్టబోతుందంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో



తెలంగాణ బీజేపీ నేతల కామెంట్స్ సొంత పార్టీకి నష్టం చేకూర్చే విధంగా ఉన్నాయి. నేతల మధ్య ఏదైనా అభిప్రాయాలు ఉంటే మీడియాకు చెప్పే ముందు రాష్ట్ర నాయకత్వంతో పాటు-జాతీయ నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లాలని, ఇవి చేయడకుండా ఎవరి తోచిన విధంగా వారు మీడియా ముందుకు వెళ్లి మాట్లాడితే పార్టీకి నష్టం వాటిల్లే అవకాశం ఉందంటూ పార్టీ నేతలకు రెండు రోజుల క్రితం కిషన్ రెడ్డి చెప్పారు. అయితే కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను పార్టీ నేతలు పట్టించుకోవడం లేదా లేక పార్టీలో ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయా అనే దానిపై పెద్ద ఎత్తున బీజేపీలో చర్చ జరుగుతోంది.


# సిటీలో మరో రెండు ఫ్లై ఓవర్లు



హైదరాబాద్, మే 30, ( వెలుతురు)

తెలంగాణలోని రేవంత్ సర్కార్ హైదరాబాద్ నగరం అభివృద్ధి కోసం అనేక చర్యలు తీసుకుంటుంది. భాగ్యనగరంలో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలని భావించిన రేవంత్ సర్కార్.. సుమారు 7 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చుతో.. హై సిటీ (హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) ప్రాజెక్ట్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా దాదాపు రూ.1740 కోట్ల ఖర్చుతో.. ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు, రోడ్డు డెవలప్‌మెంట్ పనుల కోసం జీహెచ్ఎంసీ.. ఇప్పటికే టెండర్లు పిలిచింది. ఇక ఇప్పటికే నగరంలో పలు ఫ్లైఓవర్లు ప్రారంభం కాగా.. మరి కొన్ని నిర్మాణంలో ఉన్నాయి.ఇదిలా ఉండగా తాజాగా జీహెచ్ఎంసీ హైదరాబాదీలకు మరో శుభవార్త చెప్పింది. నగరంలో బాగా రద్దీ ఉండే రెండు ప్రాంతాల్లో.. మరో రెండు ఫ్లై ఓవర్లు, ఒక అండర్‌పాస్ నిర్మాణ పనుల కోసం తాజాగా టెండర్లను ఆహ్వానించింది. ఈ మూడింటి నిర్మాణ పనులకు.. ఒకే ప్యాకేజీ కింద టెండర్లు ఆహ్వానించింది. వీటి నిర్మాణానికి సుమారు రూ.368 కోట్లుగా జీహెచ్ఎంసీ అంచనా వేసింది. వీటికి జూన్ 18న టెండర్లు సమర్పించడానికి చివరి తేదీగా అధికారులు ప్రకటించారు. ఈ మూడింటి నిర్మాణంతో.. హైసిటీ పనుల్లో మరో అడుగు ముందుకు పడినట్లయింది.జీహెచ్ఎంసీ తాజాగా నిర్మించదలిచిన రెండు ఫ్లైఓవర్ల విషయానికి వస్తే.. ఒకటి బంజారాహిల్స్ ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ నుంచి జీవీకే మాల్ రోడ్డు వైపు రెండు లేన్లతో కాగా.. మరోకటి  జంక్షన్ వద్ద 2 లేన్ల అండర్‌పాస్, 3 లేన్లతో ఫ్లై ఓవర్ నిర్మించనుంది. ఇప్పుడు ఈ పనులకు జీహెచ్ఎంసీ టెండర్లు ఆహ్వానించింది. ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ వద్ద నిర్మించ తలపెట్టిన ఫ్లై ఓవర్ నిర్మాణం బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 3 మీదుగా అటు నుంచి జీవీకే మాల్‌వైపు కొనసాగుతంది. రెండు లేన్లతో ఒక అండర్‌పాస్ నిర్మించేందుకు జీహెచ్ఎంసీ ప్రణాళికలకు రచిస్తోంది. ఇది అందుబాటులోకి వస్తే.. ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ నుంచి శ్రీనగర్ కాలనీ రూట్‌లో వెళ్లే వారికి చాలా ఉపయోగకరంగా ఉండనుంది. పది మీటర్ల వెడల్పుతో ఈ అండర్‌పాస్ నిర్మించనున్నారు. అంతేకాక ఇక్కడ ఫుట్‌పాత్‌లతోపాటు రెండు లక్షల నీటి సామర్థ్యంతో భూగర్భ సంప్ నిర్మాణం కూడా చేపట్టనున్నారు.బంజారాహిల్స్ ముగ్ధ జంక్షన్ నుంచి మీదుగా ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ వైపు 3 లేన్లతో దీన్ని నిర్మించనున్నారు. ఈ ఫ్లైఓవర్ వెడల్పు 12 మీటర్లుగా ఉండనుంది. ఈ ప్యాకేజీలో నిర్మాణం చేపట్టబోయే ఈ ఫ్లైఓవర్లు ప్రయాణ మార్గం ఒకే దిశగా సాగనుంది. ఇవి అందుబాటులోకి వస్తే.. ఈ రద్దీ ఏరియాల్లో ట్రాఫిక్ కష్టాలు తీరతాయంటున్నారు.ఈ పనుల ప్రారంభం కోసం జీహెచ్ఎంసీ టెండర్లను ఆహ్వానించింది. దీనిలో ఎంపికయ్యే ఏజెన్సీయే.. ఈ ఫ్లైఓవర్ల నిర్మాణానికి సంబంధించిన సర్వే, డిజైన్‌తో సహా మొత్తం పనులు చేయాల్సి ఉంటుంది. రెండేళ్ల వరకు ఏవైనా మరమ్మతులు అవసరమైతే చేయాల్సి ఉంటుంది.

# వివాదంలో సినిమా అవార్డులు




హైదరాబాద్, మే 30, ( వెలుతురు)

తెలంగాణలో రాజకీయ వేడి రాజుకుంది. గద్దర్ పేరుతో అవార్డులు ప్రకటిస్తూ.. 'పుష్ప 2' హీరో అల్లు అర్జున్‌కు ఉత్తమ నటుడిగా పురస్కారం ఇవ్వడంపై బీజేపీ కాంగ్రెస్‌ను ఎండగడుతోంది. ఒకవైపు పోలీసులకు వ్యతిరేకంగా ఉన్న సినిమాను విమర్శిస్తూనే.. మరోవైపు అదే వ్యక్తికి అవార్డు ఇవ్వడం ఏమిటని ప్రశ్నిస్తోంది. ఇది కాంగ్రెస్ ద్వంద్వ నీతికి నిదర్శనమని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ వివాదం ఎటు దారి తీస్తుందో చూడాలి. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.తెలంగాణలో రాజకీయ విమర్శలు నానాటికీ తీవ్రమవుతున్నాయి. తాజాగా.. తెలంగాణ బీజేపీ తన సోషల్ మీడియా ఎక్స్ ఖాతాలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడింది. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది. తెలంగాణ ప్రభుత్వం తాజాగా ప్రజా గాయకుడు గద్దర్ పేరుతో అవార్డులను ప్రకటించింది. ఈ పురస్కారాల్లో భాగంగా, 'పుష్ప 2' సినిమా హీరోగా చేసిన అల్లు అర్జున్‌కు ఉత్తమ నటుడి అవార్డు వరించింది. అయితే.. ఈ నిర్ణయంపై ఇప్పుడు రాజకీయ వర్గాల్లో, ముఖ్యంగా బీజేపీ నుండి పరోక్ష విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.నిజానికి, 'పుష్ప' సినిమాలో పోలీసులు, ప్రభుత్వ వ్యవస్థలకు వ్యతిరేకంగా హీరో వ్యవహరించడంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ గతంలో తీవ్ర విమర్శలు చేసింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి పాత్రలను ప్రోత్సహించడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇటీవల జరిగిన సంధ్యా థియేటర్ ఘటనలో కూడా అల్లు అర్జున్ తీరుపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు గుప్పించారు. ఇప్పుడు అదే కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసులకు వ్యతిరేకంగా సాహసం చేసిన పాత్రకు అవార్డు ఇవ్వడం, అంతేకాకుండా పోలీసుల ఊచకోతకు కారణమైన నక్సల్ నేపథ్యం ఉన్న గద్దర్ పేరుతో అవార్డులు ప్రకటించడంపై బీజేపీ పరోక్షంగా అభ్యంతరం వ్యక్తం చేస్తోంది.బీజేపీ తెలంగాణ తన సోషల్ మీడియా ఖాతాలో "రంగు రంగుల జండాలు మార్చిన రంగోలి రేవంత్ నాయకత్వంలో... అసలు రంగు కాంగ్రెస్ నాయకులు మర్చిపోయినట్టున్నారు" అంటూ వ్యంగ్యంగా పోస్ట్ చేసింది. దీని ద్వారా.. ఒకవైపు పోలీసులకు వ్యతిరేకంగా ప్రచారం చేసే సినిమాలను, వ్యక్తులను విమర్శిస్తూనే, మరోవైపు అటువంటి వారికి అవార్డులు ఇవ్వడం, గతంలో నక్సల్ ఉద్యమ నేపథ్యం ఉన్న వారికి పురస్కారాలు ప్రకటించడం కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిని స్పష్టం చేస్తుందని బీజేపీ పరోక్షంగా ఆరోపిస్తోంది. ఇది తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.ఈ విమర్శలకు మరింత పదును పెడుతూ.. 'పోలీసులపై ఇంత ప్రేమ ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు... అదే పోలీసుల ఊచకోతకు కారణమైన గద్దర్ పేరును ఉత్తమ అవార్డులకు పెడతారు' అని బీజేపీ ఆరోపించింది. అమాయక ప్రజల, పోలీసుల ప్రాణాలను కబళించే నక్సలైట్లను కేంద్ర ప్రభుత్వం అణచివేస్తుంటే.. కాంగ్రెస్ నాయకులే అడ్డుపడతారని బీజేపీ మండిపడింది.అంతా మీ ఇష్టమేనా.. మీరే విమర్శించి.. మీరే అవార్డులు ఇస్తారా'.. సంచలన పోస్ట్ వైరల్..కల్పిత పాత్ర అయిన పోలీసును సినిమాలో అవమానిస్తే బాధపడుతున్న మంత్రి అనసూయ (సీతక్క), నిజ జీవితంలో పోలీసులను ఊచకోత కోసిన నక్సలైట్లకు శ్రద్ధాంజలి ఘటిస్తారని, వారి ఆశయ సాధనకు పాటు పడతామని అనడం విడ్డూరమన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ కపట బుద్ధిని చూపుతుందని.. 'ఊసరవెల్లి కూడా ఉరేసుకుంటుంది' అని బీజేపీ ఎద్దేవా చేసింది. నక్సలిజంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉన్న వైరుధ్యపూరిత వైఖరిని ఈ వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి.

# తెలంగాణ కాంగ్రెస్‌ను లైట్ తీసుకుంటున్న అధిష్ఠానం



హైదరాబాద్, మే 30, ( వెలుతురు)

దేశంలో బిజెపి జోరును తట్టుకుని మూడే మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అందులోనూ తెలంగాణలో మరే ఇతర పార్టీలతో పొత్తు లేకుండా రేవంత్ ప్రభుత్వం ఏర్పడింది. కూటమి కుంపట్లకు దూరంగా తెలంగాణలో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ పరిస్దితి ఇప్పుడు ఢిల్లీ పెద్దల చుట్టూ ప్రదక్షణలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రేవంత్ పగ్గాలు చేపట్టిన తరువాత ఆరు గ్యారంటీలలో ఉచిత బస్సు,గ్యాస్ సబ్సిడీ, రైతు రుణమాఫీ ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారు. కానీ ఆ పథకాల నుంటి ఆశించిన స్దాయిలో అటు పార్టీకి, ఇటు ప్రభుత్వానికిక మైలేజ్ పొందలేక పోయారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. దీనికి ప్రధాన కారంణం క్షేత్రస్థాయిలో పార్టీకి బ్రాండ్ అంబాసిడర్లుగా చెప్పుకునే పిసిసి కార్యవర్గమే ఇంకా ఏర్పాటు కాలేదు. పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు తీసుకుని తొమ్మిది నెలలు దాటినా, నేటికీ క్షేత్రస్థాయిలో కమిటీల నియామకం జరగలేదు.  అలా అని తప్పు రాష్ట్ర పార్టీదా అంటే కాదు, ఇక్కడ లైట్లు వెలగాలంటే అక్కడ స్విచ్ నొక్కాలి. అలా ఢిల్లీలో స్విచ్ ఆన్ చేయించేందుకు హైదరాబాద్ నుంచి సిఎం రేవంత్ రెడ్డి, పిసిసి ఛీఫ్ అనేక సార్లు ఢిల్లీ చుట్టూ తిరిగి తిరిగి విసిగిపోవాల్సిన పరిస్థితులొచ్చాయి. ఒక్కమాటలో చెప్పాలంటే తెలంగాణ కాంగ్రెస్ ను ఢిల్లీ పెద్దలు లైట్ తీసుకున్నారనే స్థాయిలో పరిస్థితులు చేరాయి.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పిసిసి కార్యవర్గంలో తమకూ చోటు దక్కుతుందని ఎన్నో ఆశలు పెట్టుకున్నవారి లిస్ట్ చాంతాడంత ఉంది. అయితే



అందులో ఇప్పటికే వడపోతల తరువాత ఒక్కో పదవికి మూడు పేర్లు చప్పున లిస్ట్ సిద్దం చేసింది పిసిసి. మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి రేపో మాపో పదవులు ప్రకటన రాబోతుందని కోటి ఆశలు పెట్టుకున్నవారు ఇప్పుడు నీరసించి విసిగిపోయారు. స్థానిక సంస్థల  ఎన్నికలు దగ్గరపడుతున్నా కనీసం ప్రచార కమిటీ నియామకం కూడా జరగలేదు. ఆర్టీసీ, సివిల్ సప్లయ్ కార్పొరేషన్లు వంటి రాష్ట్ర స్దాయి పదవుల నుంచి మార్కెటింగ్ కమిటీ చైర్మెన్లు, లైబ్రరీ చైర్మన్లు ఇలా నామిటేడెట్ పోస్టుల ఊసేలేదు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సర్పంచి టూ జెడ్ పీ చైర్మన్ వరకూ ఏ ఒక్కరి పేర్లు ఖరారు చేయలేదు. సిఎం రేవంత్ రెడ్డితోపాటు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సైతం అనేకసార్లు ఢిల్లీ పెద్దలను కలిసేందుకు వెళ్లారు. పిసిసి కార్యవర్గం లిస్ట్‌కు ఆమోదం కోసం అందుబాటులో ఉన్న పెద్దలను కలిసినా ఫలితం లేదు. ఇంకా స్విచ్ నొక్కాలంటే సమయం పడుతుందని ఢిల్లీ నుంచి వెనక్కి పంపేశారు. రేవంత్ రెడ్డి సిఎం పదవి చేపట్టి ఏడాదిన్నర దాటినా, మంత్రివర్గ విస్తరణ మాత్రం అతి పెద్ద టాస్క్‌గా మారింది. తెలంగాణలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చినప్పుడు పడ్డ కష్టాలకంటే మంత్రివర్గ విస్తరణ కోసం పడుతున్న ఇబ్బందులు, ఎదుర్కొంటున్న అవమానాలే ఎక్కువైయ్యాయనే టాక్ నడుస్తోంది. తెలంగాణ క్యాబినెట్‌లో మొత్తం 18 మంత్రి పదవులకుగానీ సిఎంతో కలపి మొత్తం 12 మంత్రి పదవులు భర్తీ అయ్యాయి. మరో ఆరు శాఖలు ఏడాదిన్నరగా ఎదురు చూస్తున్నాయి. ఇప్పటికే ఆశావాహుల లిస్ట్ తో ఢిల్లీ చుట్టూ సిఎం రేవంత్ రెడ్డి ఎక్కే ఫ్లైట్, దిగే ఫ్లైట్ అంటూ ఎంత తిరిగినా అధిష్ఠానం పెద్దల నుంచి రేవంత్ లిస్ట్‌కు ఆమోదం దొరకలేదు. తాజాగా ఖర్గే అందుబాటులో లేరని వెనక్కు పంపించేశారు. గతంలో వెళ్లినా రాహుల్ ఉంటే కేసీ వేణుగోపాల్ ఉండరు, వాళ్లిద్దరూ ఉంటే మరొకరు ఉండరు. ఇప్పటికే ప్రతిపక్షాలు రేవంత్ ఢిల్లీ పర్యటనపై సెటైర్లు వేస్తూ ఓ రేంజ్ లో మాటల తూటాలు పేలుస్తున్నారు. వారి మాటలకు మరింత బలం చేకూరేలా ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలూ వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు విపిస్తున్నాయి. ఈ పరిణామాలు చూస్తుంటే, తెలంగాణ కాంగ్రెస్ ను ఢిల్లీ పెద్దలు లైట్ తీసుకున్నారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉంటే పదేళ్ల పాటు పార్టీ కోసం శ్రమించి, తీరా అధికారంలోకి వచ్చినా ఆశించిన పదవులు అందకపోవడంతో కింది స్థాయి క్యాడర్ లో నిస్తేజం నెలకొటుందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# పార్టీలో మూడు కుంపట్లు..



హైదరాబాద్, మే 30, ( వెలుతురు)

తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మౌనం ఇప్పుడు అనేక ప్రశ్నలకు దారి తీస్తోంది. ఆయన నిర్ణయాల్లోని ఊగిసలాట, స్పష్టత లేకపోవడం వల్ల పార్టీ శ్రేణులు మూడు గ్రూపులుగా విడిపోయినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. కుమారుడు కేటీఆర్, మేనల్లుడు హరీశ్ రావు, కూతురు కవిత – ఈ ముగ్గురికీ పార్టీలో సొంత బలగాలున్నాయి. నిజానికి, ఈ మూడు శక్తులు కలిసికట్టుగా ఉంటేనే బీఆర్ఎస్ బలంగా ఉంటుంది. కానీ, ప్రస్తుత పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. ప్రతిపక్షంలో ఉండి ప్రభుత్వాన్ని సమర్థంగా ఎదుర్కొని పార్టీని పటిష్టపరచాల్సిన సమయంలో, అంతర్గత గ్రూపు రాజకీయాలతో బీఆర్ఎస్ బలహీనపడుతోందిఇటీవలే కవిత రాసిన ఒక లేఖ బహిర్గతం కావడంతో పార్టీలోని విభేదాలు రచ్చకెక్కాయి. బీఆర్ఎస్ లో ఏదో జరుగుతోందనే వార్తలు, కథనాలు మీడియాలో తీవ్ర చర్చకు దారితీశాయి. పార్టీలో ఈ విభేదాలను నిలువరించడం పార్టీ పెద్దగా కేసీఆర్ కే సాధ్యం. ఆయన చొరవ తీసుకుంటేనే ఈ పరిస్థితికి ముగింపు పడుతుంది. లేదంటే, ఈ అంతర్గత కలహాలు పార్టీని పూర్తిగా ముంచే ప్రమాదం ఉంది.అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పరాజయం తర్వాత పార్టీ గాడి తప్పినట్లు, అంతర్గత లుకలుకలు బయటపడినట్లు స్పష్టంగా అర్థమవుతోంది. కేసీఆర్ కుటుంబ సభ్యుల మధ్యనే ఆధిపత్య పోరు నడుస్తుండడంతో పార్టీలోని కీలక నేతలతో సహా కార్యకర్తలు అయోమయంలో పడిపోయారు. కవిత రాసిన లేఖ ఈ గ్రూపు తగాదాలకు కొత్త మలుపునిచ్చింది. కవిత అమెరికా పర్యటనకు వెళ్లి తిరిగి వచ్చే సమయంలో నాటకీయంగా ఈ లేఖ లీక్ కావడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఈ లీకు వెనుక ఎవరున్నారనేది పక్కన పెడితే, అసలు కవిత పార్టీకి సంబంధించిన అంశాలపై లేఖ రాయాల్సినంత తీవ్రమైన పరిస్థితులు బీఆర్ఎస్ లో ఏర్పడ్డాయనేదే ఇక్కడ కీలకం. ఈ లేఖ తానే రాశానని కవిత స్వయంగా అంగీకరించడం పార్టీలో విభేదాలు ఎంత తీవ్రంగా ఉన్నాయో తెలియజేస్తోంది.పార్టీ బలోపేతం కోసమే తాను ఈ లేఖ రాశానని కవిత చెప్పినప్పటికీ, దీనికి మీడియాలో, సోషల్ మీడియాలో లభించినంత విస్తృతమైన చర్చ క్షేత్రస్థాయిలో జరగలేదు. ప్రజలు కూడా ఇదంతా ఒక కుటుంబ డ్రామాగానే ఉందని, కేసీఆర్ జోక్యం చేసుకుంటే అంతా సమిసిపోతుందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పార్టీలో కూడా కవితకు ఆశించిన మద్దతు లభించలేదు. ఈ లేఖ వెనుక అదృశ్య శక్తులు ఉన్నాయనే అభిప్రాయం బీఆర్ఎస్ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.ఎయిర్‌పోర్ట్‌లో కవిత విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని చెప్పడంపై పార్టీ కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారు. ఎయిర్‌పోర్ట్‌లో 'కవిత సీఎం సీఎం' అంటూ ఆమె అనుచరులు చేసిన నినాదాలను కవిత వారించి ఉంటే, ఆమె కేసీఆర్‌ను ధిక్కరించలేదనే అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో కలిగి, ఆమెకు కొంత మద్దతు లభించేది.బీఆర్ఎస్ లో కేటీఆర్, కవిత, హరీశ్ మధ్య ఆధిపత్య పోరుపై భిన్నమైన అభిప్రాయాలున్నాయి. కేటీఆర్ ఇప్పటికే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉండడంతో పార్టీలో ఆయనది ప్రత్యేక స్థానం. ఇదే సమయంలో పార్టీలో హరీశ్ రావుకు కూడా కీలక ప్రాధాన్యతే ఉంది. ఉద్యమ సమయం నుంచి పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్న హరీశ్ రావుపై ఎవరూ ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఉంటే బాగుంటుందనే అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో ఉంది. పార్టీలో కుటుంబ సభ్యుల మధ్యే పోరు నడుస్తుండడంతో కేసీఆర్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారని పార్టీ వర్గాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి.హరీశ్ బలమేంటో, తనయుడి బలహీనత ఏంటో బాగా తెలిసిన కేసీఆర్ కొడుకు కేటీఆర్ ను ఒక మెట్టు ఎక్కించడానికి, మేనల్లుడు హరీశ్ ను ఒక మెట్టు దించే ప్రయత్నాలు గతంలో అనేకసార్లు చేశారు. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ భారీ విజయం సాధించిన తర్వాత హరీశ్ కి మంత్రి పదవి ఇవ్వకుండా దూరం పెట్టారు. దీంతో ఆయన సిద్దిపేటకే పరిమితమయ్యారు. ఆ తర్వాత ఏకపక్షంగా కేటీఆర్ కి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి కట్టబెట్టారు.అప్పుడు కూడా కేటీఆర్ నాయకత్వంలో పని చేయడానికి తాను సిద్ధమని హరీశ్ తన విధేయతను ప్రకటించారు. అనంతరం ఇంటా బయట తీవ్ర ఒత్తిడి రావడంతో హరీశ్ కి మంత్రి పదవి ఇచ్చినా... అంతకు ముందు నీటిపారుదల మంత్రిగా మంచి పేరు తెచ్చుకున్న హరీశ్ కు ఆ శాఖ కాకుండా ఆరోగ్య శాఖ బాధ్యతలు ఇచ్చారు. పార్టీలో ట్రబుల్ షూటర్ గా పేరున్న హరీశ్ కు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో, ఇతర ఉప ఎన్నికల్లో ప్రాధాన్యత తగ్గించడంతో అప్పుడు బీఆర్ఎస్ బలహీనపడగా, బీజేపీ బలపడింది.కవిత ఎదురు తిరగడానికి అనేక కారణాలున్నాయి. తనను లిక్కర్ కేసులో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అరెస్టు చేస్తే కేసీఆర్ ఆ పార్టీపై వెనకడుగు వేస్తున్నారనే అభిప్రాయం కవితలో ఏర్పడింది. రజతోత్సవ సభలో కేసీఆర్ బీజేపీపై తేలికపాటి విమర్శలు చేయడం వల్ల పార్టీపై ప్రజల్లో అనుమానాలు పెరిగాయని ఆమె తండ్రికి రాసిన లేఖలో చెప్పడానికి ఇదే ప్రధాన కారణం. రాజకీయంగా బీజేపీ కోసం తనను బలిపశువు చేశారనే ఆగ్రహం ఆమెలో ఉంది. తనను అరెస్టు చేస్తే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించిన పార్టీ తాను జైలు పాలైనా పట్టించుకోలేదనే బాధా కవితలో ఉంది.లిక్కర్ స్కాంలో జైలు నుంచి వచ్చిన తర్వాత కవిత ఇంటికే పరిమితం అవుతారని బీఆర్ఎస్ వర్గాలు భావిస్తే ఆమె సామాజిక తెలంగాణ నినాదంతో ప్రజల్లోకి వచ్చారు. తెలంగాణ తల్లి విగ్రహం, రాష్ట్ర గేయంపై ఆమె తెలంగాణ జాగృతి తరఫున పలు నిరసనలు చేపట్టినా పార్టీ నుండి ఆమెకు మద్దతు లభించలేదు. దీనికి కేసీఆర్, కేటీఆర్ కారణమని భావన ఆమెలో ఏర్పడింది.పార్టీలో ఇంత గందరగోళానికి ప్రధాన కారణం బీఆర్ఎస్ లో కేసీఆర్ తర్వాత ఎవరు అనే అనవసర ప్రశ్న రావడమే. పార్టీ రజతోత్సవ సభను కూడా అంతా తానై నడిపించిన కేసీఆర్ పై ఇలాంటి సందేహాలు రావడం పార్టీకి కీడు చేస్తున్నాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకైనా పార్టీలో ఇలాంటి ప్రశ్నలు మళ్లీ తలెత్తకుండా కేసీఆర్ మౌనం వీడి కచ్చితమైన సందేశాన్ని పార్టీకి ఇస్తే బీఆర్ఎస్ కు అదే శ్రీరామరక్ష.

# ఈ నెల్లో 3 నెలల రేషన్



వరంగల్, మే 30, ( వెలుతురు)

పేదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతీనెల రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ చేస్తున్నాయి. తెలంగాణలో రెండు నెలలుగా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. దీంతో చాలా మంది బియ్యం తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ తరుణంలో కేంద్రం కీలక ఆదేశాలు జారీ చేసింది. మూడు నెలలకు సంబంధించిన రేషన్ ఒకేసారి పంపిణీ చేయాలని రాష్ట్రాలను ఆదేశించింది.వర్షాకాలంలో ఆహార ధాన్యాల సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ కోటాను ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు జూన్ నెల 1 నుంచి 30 వరకు రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీకి ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ కార్యక్రమం సజావుగా సాగేందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.రేషన్ పంపిణీలో పారదర్శకత, జవాబుదారీతనం నిర్ధారించేందుకు బయోమెట్రిక్ ధ్రువీకరణ విధానాన్ని కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించింది. ప్రతీనెల కోటాకు వేర్వేరుగా బయోమెట్రిక్ ద్వారా గుర్తింపు చేయాలని ఆదేశించింది. ఈ విధానం ద్వారా రేషన్ లబ్ధిదారుల గుర్తింపు ఖచ్చితంగా జరుగుతుంది, దుర్వినియోగాన్ని నివారించవచ్చు. అధికారులు రేషన్ దుకాణాల్లో సరైన నిల్వలు, పంపిణీ వ్యవస్థలను సిద్ధం చేయాలని సూచనలు వచ్చాయి.వర్షాకాలంలో రవాణా, నిల్వ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. గతంలో వర్షాల కారణంగా రేషన్ సరఫరాలో జాప్యం జరిగిన సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో, మూడు నెలల రేషన్‌ను ఒకేసారి అందించడం ద్వారా లబ్ధిదారులకు ఆహార భద్రతను నిర్ధారించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణలో 2024లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన నేపథ్యంలో, ఈ నిర్ణయం సమయోచితమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.తెలంగాణలో దాదాపు 90 లక్షల రేషన్ కార్డు దారులు ఉన్నారు, వీరికి నెలకు 6 కిలోల సన్న బియ్యం అందించబడుతుంది. ఈ కొత్త నిర్ణయం ద్వారా ఒక్కో లబ్ధిదారుకు 18 కిలోల బియ్యం మూడు నెలల కోసం ఒకేసారి అందుబాటులో ఉంటుంది. రాష్ట్రంలో 35,000 రేషన్ దుకాణాలు ఈ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తాయి. గతంలో ఇలాంటి ఒకేసారి పంపిణీ కోవిడ్–19 సంక్షోభ సమయంలో చేపట్టబడింది, అది విజయవంతంగా అమలైంది. నిల్వ సమస్యలు: మూడు నెలల రేషన్‌ను ఒకేసారి నిల్వ చేయడానికి రేషన్ దుకాణాల వద్ద తగిన గిడ్డంగులు, సౌకర్యాలు అవసరం. ప్రభుత్వం ఈ దిశగా అధికారులను ఆదేశించింది. రవాణా సమస్యలను అధిగమించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సమన్వయ వ్యవస్థను బలోపేతం చేయాలి. అవగాహన: లబ్ధిదారులకు ఈ కొత్త విధానం గురించి సమాచారం అందించేందుకు SMS, స్థానిక మీడియా, గ్రామ సభల ద్వారా ప్రచారం చేయాలి.ఈ నిర్ణయం వర్షాకాలంలో ఆహార భద్రతను నిర్ధారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. బయోమెట్రిక్ ధ్రువీకరణ విధానం దుర్వినియోగాన్ని తగ్గించి, సమర్థవంతమైన పంపిణీని సాధ్యం చేస్తుంది. అయితే, రేషన్ దుకాణాల వద్ద సరైన నిల్వ సౌకర్యాలు, రవాణా వ్యవస్థలు లేకపోతే ఈ కార్యక్రమం అమలులో సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ప్రభుత్వం ఈ సవాళ్లను పరిష్కరించడానికి సమగ్ర ప్రణాళిక, అధికారులతో సమన్వయం చేయాలి. గత కోవిడ్ సమయంలో ఇలాంటి విధానం విజయవంతం కావడం ఈ కార్యక్రమం సాఫల్యానికి సానుకూల సంకేతం.ఈ చర్య రాష్ట్ర ప్రభుత్వం దూరదృష్టి, లబ్ధిదారుల శ్రేయస్సు పట్ల దాని నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. అదే సమయంలో ఆహార సరఫరా వ్యవస్థలో సాంకేతికత వినియోగాన్ని బలోపేతం చేస్తుంది.

వెలుతురు జనరల్ వార్తలు https://epaper.velthuru.com

# ఆయుష్మాన్ స్కీంలో ఇంపార్ట్ టెంట్ అప్ డేట్




**హైదరాబాద్, మే 30, ( వెలుతురు)**

ఆదాయంతో సంబంధం లేకుండా అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులలో సీనియర్ సిటిజన్స్ చికిత్స పొందవచ్చు. అయితే 70 ఏళ్ళు పైబడిన ఈ కార్డు కోసం ఆయుష్మాన్ భారత్ యాప్ ద్వారా 10 సులభమైన దశలలో ఎలా దరఖాస్తు చేసుకోవాలో అలాగే ఈ కేవైసీ ప్రక్రియ ఎలా పూర్తి చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. 70 ఏళ్ళు పైబడిన సీనియర్ సిటిజన్స్ కి కేంద్ర ప్రభుత్వం ఒక శుభవార్త తెలిపింది. పై వారికి ఎటువంటి అనారోగ్య సమస్యలు వచ్చినా కూడా ఆసుపత్రి ఖర్చుల గురించి భయపడాల్సిన అవసరం ఉండదు. సీనియర్ సిటిజన్స్ కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆయుష్మాన్ వయా వందన యోజన పథకం ద్వారా సీనియర్ సిటిజన్స్ ఉచితంగా ఐదు లక్షల వరకు బీమా పొందవచ్చు. మీరు సంపాదించిన దానితో సంబంధం లేకుండా అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులలో ఈ కార్డుతో సీనియర్ సిటిజన్స్ ఉచితంగా చికిత్స చేయించుకోవచ్చు.దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అక్టోబర్ 2024లో ప్రారంభించిన ఈ పథకం ఆయుష్మాన్ భారత్ లో ఒక భాగం అని చెప్పొచ్చు. ఈ పథకం కింద 70 ఏళ్ళు భయపడిన ప్రతి ఒక్కరు కూడా ఐదు లక్షల వరకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆరోగ్య భీమా కవరేజ్ పొందవచ్చు. సీనియర్ సిటిజన్స్ కి ఈ కార్డు ఉంటే చాలు వాళ్ళు అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులలో కూడా ఉచితంగా వైద్య సేవలు పొందవచ్చు. వీరికి ఇంతకుముందు ఉన్న వ్యాధులు అన్నిటికీ కూడా కార్డు తీసుకున్న తొలి రోజు నుంచి ఆసుపత్రిలో చికిత్స అందుతుంది. వెయిట్ చేయాల్సిన అవసరం కూడా ఉండదు. ఈ కార్డు కోసం మీ ఫోన్లోనే దరఖాస్తు చేసుకోవచ్చు. ముందుగా మీరు ఆయుష్మాన్ భారత్ యాప్ను డౌన్లోడ్ చేసుకోవాలి. ఇందులో బెనిఫిషియరీగా లాగిన్ అవ్వాలి. మొబైల్ నెంబర్ ఇచ్చి ఓటిపి ద్వారా లాగిన్ అవ్వండి.ఆ తర్వాత మీ రాష్ట్రం పేరుతో పాటు ఆధార్ నెంబర్ కూడా ఎంటర్ చేయండి. ఒకవేళ ఈ జాబితాలో మీ పేరు కనిపించకపోతే వెంటనే ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయండి. ఓటిపి పొందిన తర్వాత అనుమతి ఇవ్వండి. అందులో వివరాలన్నీ పూర్తిగా నింపి డిక్లరేషన్ను సమర్పించండి. చివరకు మీ మొబైల్ ఫోన్కు వచ్చే ఓటీపీ నెంబర్ను ఎంటర్ చేయండి. అలాగే క్యాటగిరి పిన్కోడ్ వంటి వివరాలు కూడా ఇవ్వండి. ఒకవేళ మీ ఇంట్లో 70 ఏళ్ళు పైబడిన ఇతర కుటుంబ సభ్యులు కూడా ఎవరైనా ఉన్నట్లయితే వాళ్ల వివరాలను కూడా యాడ్ చేసి చివరకు సబ్మిట్ చేయండి. ఈ దరఖాస్తు ఆమోదం పొందిన తర్వాత మీరు యాప్ నుంచే ఈ కార్డును డౌన్లోడ్ చేసుకోవచ్చు.

# కుటుంబ కథా చిత్రమ్...




**హైదరాబాద్, మే 30, ( వెలుతురు)**

నిజమే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రావాల్సిన కష్టం కాదు ఇది. ఒకవైపు కుమారుడు. మరొకరు కుమార్తె. ఇద్దరూ రక్తం పంచుకుపుట్టిన వారే. పేగు తెంచుకున్న వారే పీకలు కోసేందుకు సిద్ధమవ్వడం అదీ తన కళ్ల ముందే జరుగుతుండటం ఏ తండ్రికీ రాకూడని కష్టం. ఆస్తిపాస్తులంటే...అటో ఇటో పంచి ఇవ్వవచ్చు. కానీ పార్టీని పంచి పెట్టడమంటే ఆచరణలో సాధ్యం కాదు. ఇందులో తూనికలు.. కొలతలు... బరువులకు తావుండదు. ఒకే లెక్క. ప్రాంతీయ పార్టీలో ఒకరి నాయకత్వమే ఉంటుంది. అందులో ఎలాంటి సందేహం లేదు. నెంబర్ వన్, నెంబర్ 2 అనేది ఉంటే అది పార్టీ పతనానికి దారి తీస్తుంది. అందుకే నెంబర్ 2 ప్రాంతీయ పార్టీల్లో ఉండనే ఉండవు. అందుకే ఇప్పుడు కేసీఆర్ కు పెద్ద కష్టమే వచ్చిపడింది. ఏ తండ్రికీ రాని రాజకీయ నష్టం సొంత కుటుంబ సభ్యుల నుంచి వచ్చింది. బయట వ్యక్తులనయితే కేసీఆర్ అస్సలు లెక్క చేయరు. వెనువెంటనే పార్టీ నుంచి బయటకు పంపేవారు. కానీ ఇప్పుడు తన కుమార్తె కల్వకుంట్ల కవితను బయటకు పంపలేని పరిస్థితి. అలాగని కేటీఆర్ కు కాదని కవిత కు ప్రాధాన్యత ఇవ్వలేని స్థితి. గత కొంతకాలంగా కేటీఆర్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పార్టీలో యాక్టివ్ గా ఉన్నారు. క్యాడర్ నుంచి నేతలు కేటీఆర్ కు దగ్గరయ్యారు. తన రాజకీయ వారసత్వం కేటీఆర్ కు ఇవ్వాలని భావించి అధికారంలో ఉన్నప్పుడే కేసీఆర్ కేటీఆర్ ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా చేశారు. అప్పుడే అందరికీ వారసత్వం విషయంలో కేసీఆర్ క్లారిటీ ఇచ్చారు. బహుశ కవితకు కూడా అప్పుడే అర్థమయి ఉండాలి. కానీ ఇన్నేళ్లు ఆగి ఇప్పుడు రివర్స్ అయ్యారంటే కేవలం రాజకీయమొక్కటే కాదనే వారు కూడా ఉన్నారు.అడ్డంగా దొరికారు ముందే తెలిసినా కేసీఆర్. బీజేపీతో బీఆర్ఎస్ ను విలీనం చేయాలన్న ప్రతిపాదనను తాను వ్యతిరేకించినందునే తనపై పెయిడ్ ఆర్టిస్టుల చేత కొందరు అసభ్యకరమైన పోస్టులు పెడుతున్నారంటూ కవిత ఫైర్ అయ్యారు. ఇంతకీ కవిత ఏం ఆశిస్తున్నారు. కేసీఆర్ బీఆర్ఎస్ అధినేత. ఆయనతో నేరుగా కలసి చెప్పుకునే అవకాశం ఉంది. ఒకవేళ చెప్పినా కేసీఆర్ కవిత ప్రతిపాదనలకు అంగీకరించకపోయి ఉండాలి. అందుకే కవిత బహిరంగంగానే తన సోదరుడు కేటీఆర్ పై నేరుగా బాణాలు గురిపెట్టారని అనుకోవాలి. కేసీఆర్ కు కూడా ఇది ముందే తెలిసి ఉంటుంది. కవిత తాను స్పష్టంగా లేఖల ద్వారా తెలియజేసినప్పుడే కేసీఆర్ కు అర్థమయి దానిని మొదట్లోనే తుంచి వేసే ప్రయత్నం చేయాల్సింది. కానీ కల్వకుంట్ల కవిత నుంచి ఇలాంటి రియాక్షన్ రాదని గులాబీ బాస్ ఊహించి ఉండవచ్చు. . అయితే బీఆర్ఎస్ లో అన్నా చెల్లెళ్ల వివాదం కారు పార్టీ క్యాడర్ లో అయోమయం నెలకొంటుంది. సహజంగా కేటీఆర్ వైపు కేసీఆర్ మొగ్గు చూపే అవకాశాలున్నాయి. కేటీఆర్ ను కాదని కవిత వైపు కేసీఆర్ చూడకపోవచ్చని కూడా అంటున్నారు. మేనల్లుడు హరీశ్ రావు నుంచి ఈ ప్రమాదం ఎప్పుడైనా వస్తుందని భావించిన కేసీఆర్ కు కుమార్తె నుంచి రావడం మింగుడుపడని విషయమే. ఇద్దరినీ కలసి కూర్చోబెట్టి కేసీఆర్ రాజీ ప్రయత్నం చేసినా అది అతుక్కోలేనంత దూరం వెళ్లిపోయినట్లే కనిపిస్తుంది. అందుకే ఇప్పుడు కేసీఆర్ కు వచ్చిన కష్టం మామూలుది కాదు. వదిలేసేది కాదు. కవితను ఇలానే వదిలేస్తే ఆమె చేసే వ్యాఖ్యలు పార్టీని మరింత డ్యామేజ్ చేస్తాయి. అందుకే కేసీఆర్ ఏం చేయనున్నారన్నది ఇప్పుడు గులాబీ పార్టీలో జరుగుతున్న చర్చ. మరి ఏం జరుగుతుందన్నది చూడాలంటే కొంత సమయం వెయిట్ చేయక తప్పదు.

# యూపీలో దారికొస్తున్న నేరస్తుల ముఠాలు



**లక్నో, మే 30, ( వెలుతురు)**

యూపీ పోలీసులు మరోసారి నేరస్థులపై తమ వైఖరిని కఠినతరం చేశారు. గత 24 గంటల్లోనే పోలీసులు 14 ఎన్‌కౌంటర్‌లు నిర్వహించారు. వీటిలో లారెన్స్ బిష్ణోయ్ ముఠాకు చెందిన ఒక పేరు మోసిన నేరస్థుడిని పోలీసులు హతమార్చగా, మిగిలిన 13 కేసుల్లో నేరస్థులను కాళ్లపై కాల్చి పట్టుకున్నారు. పోలీసుల ఈ చర్య కారణంగా నేరస్థులలో భయాందోళనలు నెలకొన్నాయి. పరిస్థితి ఎలా ఉందంటే, పదుల సంఖ్యలో నేరస్థులు చేతులు పైకెత్తి పోలీసుల ముందు లొంగిపోయారు.లారెన్స్ గ్యాంగ్ దుండగుడు నవీన్‌ను ఉత్తరప్రదేశ్ పోలీసుల ఎస్‌టిఎఫ్, ఢిల్లీ పోలీసుల స్పెషల్ సెల్ సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో ఎన్‌కౌంటర్ జరిగింది. నవీన్ లారెన్స్ గ్యాంగ్‌లో షార్ప్ షూటర్. అతనిపై ఢిల్లీ, యుపిలో అర డజనుకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ క్రమంలోనే యుపి ఎస్టీఎఫ్ కు ఒక సమాచారం అందింది. ఆపై ఢిల్లీ పోలీసులతో కలిసి ఎస్టీఎఫ్ హాపూర్ లోని కొత్వాలి ప్రాంతంలో ఈ నేరస్థుడిని చుట్టుముట్టింది. ఈ సమయంలో, నవీన్ పోలీసు బృందంపై కాల్పులు జరిపాడు. కానీ అప్పటికే అప్రమత్తమైన పోలీసు బృందం ప్రతీకారం తీర్చుకుని అతన్ని చంపింది. యుపి పోలీసులు రాజధాని లక్నో నుండి ఎన్‌కౌంటర్ ప్రారంభించారు. ఇక్కడ పోలీసులకు ఒక రహస్య నేరస్థుడు కమల్ కిషోర్ గురించి ఒక సమాచారం అందింది. అతను 5 సంవత్సరాల అమాయక బాలికపై అత్యాచారం చేసి పరారీలో ఉన్నాడు. అందించిన సమాచారం ప్రకారం, మదేగంజ్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో పోలీసులు అతన్ని చుట్టుముట్టడానికి ప్రయత్నించారు. ఈ సమయంలో, ఈ నేరస్థుడు పోలీసులపై కాల్పులు జరుపుతూ పారిపోయేందుకు యత్నించాడు. ఈ పరిస్థితిలో, పోలీసులు కూడా ప్రతీకార కాల్పులు జరిపి అతన్ని పట్టుకున్నారు. సీతాపూర్ జిల్లాలోని కామియాపూర్ నివాసి అయిన ఈ నేరస్థుడు ఇక్కడి ఆనకట్ట సమీపంలోని మురికివాడల్లో నివసిస్తున్నాడు. మరోవైపు, ఘజియాబాద్ పోలీసులు ముఖాముఖి ఎన్‌కౌంటర్‌లో పేరుమోసిన దొంగను కూడా పట్టుకున్నారు.జలౌన్ నేరస్థులలో పోలీసుల భయం కనిపించింది. ఇక్కడ కొంచ్‌లోని నవీన్ జ్యువెలర్స్ దుకాణంలో దోపిడీకి పాల్పడిన ఇద్దరు నేరస్థులను పోలీసులు చుట్టుముట్టారు. పోలీసులు ఈ నేరస్థులను లొంగిపోవాలని కోరారు. కానీ రాజేంద్ర కుష్వాహా కుమారుడు గోలు అలియాస్ అజయ్ కుష్వాహా అనే నేరస్థుడు పోలీసులపై కాల్పులు జరిపాడు. అటువంటి పరిస్థితిలో, పోలీసులు కూడా కాల్పులు జరిపారు. అయితే అజయ్ కాలిపై తూటా దిగింది. అతనిపై కాల్పులు జరపడం చూసి, అతని స్నేహితుడు రాము కుష్వాహా వణికిపోయాడు. అతనే చేతులు పైకెత్తి లొంగిపోయాడు.యుపి పోలీసుల అనేక ఇతర జిల్లాల్లో ఎన్‌కౌంటర్ కు పాల్పడ్డారు. ఉన్నావ్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పోలీసులు ఒక నేరస్థుడిని అరెస్టు చేశారు. అయితే మరో ఇద్దరు నేరస్థులు తప్పించుకోగలిగారు. అదే విధంగా, బులంద్‌షహర్‌లో, 6 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిని ఖుర్జా దేహత్ పోలీసులు ఎన్‌కౌంటర్ సమయంలో అరెస్టు చేశారు. బాగ్‌పత్ పోలీసులు ఇద్దరు చైన్ స్నాచర్లను అదుపులోకి తీసుకున్నారు. బుధవారం రాత్రి, ఆగ్రా పోలీసులు ఒక నేరస్థుడిని కాలిపై కాల్చి పట్టుకున్నారు. మరోవైపు, ఝాన్సీలో, మాత్ కొత్వాలి పోలీసులు రూ. 25,000 బహుమతిని ప్రకటించిన నేరస్థుడిని ఎదుర్కొన్నారు. అదే సమయంలో, బల్లియా పోలీసులు ఒక గంట వ్యవధిలో రెండు ఎన్‌కౌంటర్లలో ఇద్దరు నేరస్థులను అరెస్టు చేశారు.సహారన్‌పూర్ భట్టా మునిమ్‌ను దోచుకున్న దుండగులను ఉత్తరప్రదేశ్‌లోని షామ్లి యూనిట్ పోలీసులు ఎన్‌కౌంటర్‌లో పట్టుకున్నారు. ఇదిలా ఉండగా, ఎన్‌కౌంటర్ సమయంలో హాపూర్ పోలీసులు నలుగురు దుండగులను అరెస్టు చేశారు. నేరస్థులలో ఒకరి కాలులో బుల్లెట్ దిగింది. కాగా, మరో నేరస్థుడు కాల్చి చంపారన్న భయంతో లొంగిపోయాడు. మరోవైపు, ముజఫర్ నగర్‌లో, పోలీసులు ముగ్గురు దుండగులను కాలిపై కాల్చి అరెస్టు చేశారు. అదే క్రమంలో, లక్నోలోని అలంబాగ్ పోలీసులు ఎన్‌కౌంటర్‌లో ఒక నేరస్థుడిని అరెస్టు చేశారు.

# విజయనగరంలోని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో యోగాంధ్ర

- **రామధనుస్సు ఆకృతిలో 1500 మంది యోగాసనాలు ప్రదర్శన**
- **పాల్గొన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, జె.సి. సేతుమాధవన్**
- **మన పూర్వీకులు అందించిన గొప్ప ఆస్తి యోగ**
- **యోగపై అందరిలో అవగాహన కల్పించేందుకే యోగాంధ్ర - మంత్రి కొండపల్లి శ్రీనివాస్**





**విజయనగరం, మే 30, ( వెలుతురు)**

పర్యాటక ప్రదేశాల్లో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా జిల్లాలోని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో శుక్రవారం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ క్షేత్రంలో కొలువుదీరిన రామనారాయణుని పాదాల చెంత రామధనుస్సు ఆకృతిలో రాష్ట్ర మంత్రి శ్రీ కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్ సహా సుమారు 1500 మంది ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, పరిసర గ్రామాల ప్రజలు భక్తి ప్రపత్తులతో యోగాసనాలు వేశారు. ఉదయాన్నే ఏడు గంటలకు పెద్ద ఎత్తున ప్రజలు, యోగ పట్ల ఆసక్తి గల వారంతా తెల్లని దుస్తులు ధరించి యోగాంధ్ర కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని యోగాసనాలు ప్రదర్శించారు. ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో యోగ గురువులు డా.ఆరిశెట్టి ఇందుమతి, ఆరి సుందరశివరావులు కార్యక్రమంలో పాల్గొన్న అందరితో సుమారు 45 నిముషాల పాటు పలు యోగసనాలు వేయించారు. యోగాసనాల ప్రదర్శన అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ రామనారాయణ దర్శనాన్ని కల్పించడంతోపాటు తీర్థ ప్రసాదాలను ఎన్.సి.ఎస్.ట్రస్టు ఆధ్వర్యంలో అందజేశారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జె.సి. సేతుమాధవన్, డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్టు డైరక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, పర్యాటక అధికారి కుమారస్వామి, డి.ఎస్.డి.ఓ. వెంకటేశ్వరరావు, డి.ఎం.హెచ్.ఓ. జీవనరాణి, ఆయుష్ అధికారి ఆనందరావు తదితరులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ సేతుమాధవన్ తదితరులను ఎన్.సి.ఎస్.ట్రస్టు ప్రతినిధులు దుశ్శాలువతో సత్కరించారు. తొలుత యోగాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యోగ ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేసే ఉద్దేశ్యంతో ఈనెలను యోగ మాసంగా ప్రకటించి అన్ని ప్రాంతాల్లో యోగ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నట్టు చెప్పారు. యోగ మన పూర్వీకులు మనకు అందించిన గొప్ప ఆస్తి అని పేర్కొంటూ దీనిని సాధన చేయడం ద్వారా మన శరీరాన్ని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడంలో శ్రద్ధ తీసుకోవడంలో ప్రతి ఒక్కరినీ ప్రోత్సహించడం దీని లక్ష్యమని చెప్పారు. జూన్ 21న అంతర్జాతీయ దినోత్సవంలో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడి విశాఖ వస్తున్నారని ఆరోజున రాష్ట్రమంతటా ప్రతి గ్రామంలో యీ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా ప్రపంచానికి యోగ విశిష్టతను తెలియజేసే ఉద్దేశ్యంతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నెలరోజుల యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని నాలుగు పర్యాటక ప్రదేశాల్లో కార్యక్రమం నిర్వహిస్తున్నామని మొదటగా రామనారాయణంలో నేడు యోగాసనాల ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. జూన్ నెలలో చింతపల్లి బీచ్, రామతీర్థం, తాటిపూడి రిజర్వాయరు తదితర ప్రదేశాల్లోనూ యోగాంధ్రలో భాగంగా కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. జూన్ 10వ తేదీన జిల్లాకు చెందిన 5 వేల మంది ఉపాధి పథకం వేతనదారులతో యోగాసనాలు ప్రదర్శించే కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరిరక్షణ కోసం జీవితంలో యోగను భాగంగా చేసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ సేతుమాధవన్ మాట్లాడుతూ నెలరోజుల యోగాంధ్ర కార్యక్రమంలో జిల్లాలో 7.8 లక్షల మందిని భాగస్వాములను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో యోగపై వివిధ వర్గాల వారికి పలు అంశాల్లో పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్.సి.ఎస్.ట్రస్టు ప్రతినిధులు చంద్రకళ, రామనారాయణం మేనేజర్ శ్రీనివాసరావు, ఆయుష్ జిల్లా అధికారి డా.బి.వరప్రసాద్, యోగాంధ్ర ప్రత్యేక అధికారి ఎం.ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# గులాబీలో అంతర్గత సంక్షోభం

**హైదరాబాద్, మే 30, ( వెలుతురు)**

బీఆర్ఎస్‌లో అంతర్గత సంక్షోభం నెలకొంది. పార్టీ అధినేత కేసీఆర్‌కు కవిత రాసిన లేఖ బహిర్గతం కావడం, ఆ తర్వాత కేటీఆర్,పార్టీ కార్యాలయంలో స్పందించడం, ఇద్దరు పార్టీ సీనియర్ నేతలను కేసీఆర్, కవిత వద్దకు రాయబారం పంపడం, కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు కవిత రాయబారం నడిపారని పత్రికల్లో వార్తలు రావడం, ఆ తర్వాత కవిత మీడియాతో చిట్ చాట్ చేయడం ఈ పరిణామాలన్నీ పార్టీలో నెలకొన్న అంతర్గత సంక్షోభ పరిస్థితులను తెలియజేస్తున్నాయి. అయితే వీటన్నింటికి కవిత అసంతృప్తే కారణం. పార్టీ అధినాయకత్వం నుంచి అసలు ఆమె ఏం కోరుకుంటున్నారు? అన్న ప్రశ్నలు ఇప్పుడు తలెత్తుతున్నాయి. ఉద్యమ సమయంలోను, పార్టీ కార్యక్రమాల్లో కేటీఆర్, హరీశ్ రావుతో సమానంగా తాను పాల్గొన్నప్పటికీ ప్రాధాన్యత ఇవ్వడం లేదన్న ఆక్రోశం తన లేఖ ద్వారా కవిత బయటపెట్టారు. తాను జైలుకు వెళ్లివచ్చినప్పటి నుంచి పార్టీకి దూరం పెడుతున్నారన్నది ఆమె వాదన. పార్టీ కీలకమైన నిర్ణయాల్లో తనను భాగస్వామిని చేయకుండా ఎందుకు దూరం పెడుతున్నారన్నది కవిత ఆవేదన. పార్టీలో తాను కోల్పోయిన వైభవాన్ని, ప్రతిష్టను తిరిగి పునరుద్ధరించాలన్నది కవిత ప్రధాన డిమాండ్ పార్టీలో కొందరు తామే కేసీఆర్‌ను నడిపిస్తున్నామని ప్రచారం చేసుకుంటున్నారని కవిత మీడియా చిట్ చాట్ లో ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ నాయకత్వం తప్ప మరేవరి నాయకత్వాన్ని ఒప్పుకునేది లేదని, ఈ విషయంలో పార్టీకి స్పష్టమైన సంకేతాలు పంపాలని పార్టీ అధినేత కేసీఆర్‌ను కవిత కోరుతున్నట్లు తెలుస్తోంది. పార్టీలో నిన్నటి మొన్నటి వరకు అగ్రనేతగా వెలుగొందిన తనపై ఆరోపణలు వస్తే కనీస మాత్రంగానయినా పార్టీ ఎందుకు స్పందించలేదన్నది ఆమె ప్రశ్న. పార్టీ అంతా కేసీఆర్ కనుసన్నల్లోనే నడవాలని, నిర్ణయాధికారం కేసీఆరే చేపట్టాలని కవిత తన లేఖ ద్వారా, మీడియాతో వ్యక్తీకరించిన అభిప్రాయాల ద్వారా డిమాండ్ చేస్తున్నారు.మైడియర్ డాడీ అని, కేసీఆరే తన దేవుడని లేఖలో కవిత సంభోధించడం ద్వారా ఆయనతో తనకు ఉన్న అనుబంధాన్ని కవిత చెప్పకనే చెప్పారు. ఆయన పట్ల తనకున్న స్పష్టమైన విధేయతను లేఖ ద్వారా బహిర్గతం చేశారు. తన తండ్రి పంపిన రాయబారులతో కూడా, నేరుగా కేసీఆర్ తో మీటింగ్ ఏర్పాటు చేయాలని వారిని కవిత కోరడం జరిగింది. లిక్కర్ కేసులో జైలుకు వెళ్లిన తర్వాతి నుంచి తన తండ్రి ద్వారా తనకు ఎలాంటి దిశానిర్దేశం లేనట్లు స్పష్టం అవుతుంది. తన రాజకీయ భవిష్యత్తుకు కేసీఆరే మార్గనిర్దేశనం చేయాలన్నది కవిత డిమాండ్. ప్రస్తుత పరిస్థితుల్లో కేసీఆర్ మద్దతును ఆమె కోరుకుంటున్నట్లు తెలుస్తోంది.బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేసే అంశంపై పార్టీకి స్పష్టత ఇవ్వాలన్నది కవిత మరో డిమాండ్. తాను జైలుకు వెళ్లేటప్పుడే ఈ కుట్రలకు తెరలేపారని ఆమె మీడియాతో చెప్పారు. బీజేపీతో కలవడం సరికాదన్న అభిప్రాయాన్ని లేఖ ద్వారా ఇప్పటికే కవిత చెప్పారు. పార్టీ స్వతంత్రంగా పని చేయాలని, విలీనం అనే అంశం ఏకపక్ష నిర్ణయం కాకూడదన్నది కవిత డిమాండ్. ఓ రకంగా చెప్పాలంటే పార్టీ నిర్ణయాలన్నీ పారదర్శకంగా ఉండాలని, అందులో తన భాగస్వామ్యం ఉండాలని కవిత డిమాండ్ చేస్తున్నట్లు అర్థమవుతోంది కొద్ది రోజులుగా బీఆర్ఎస్‌లో జరుగుతున్న పరిణామాలన్నీ చూస్తుంటే కవిత రాసి లేఖ, మీడియాతో ఆమె అభిప్రాయలను వ్యక్తం చేయడం, పార్టీలో నలుగుతున్న సమస్యను సూచిస్తోంది. తాను కోల్పోయన ప్రాధానత్యను తిరిగి పొందడం, కేసీఆరే పార్టీ రథసారథిగా వ్యవహరించాలని సూచించడం, తన రాజకీయ భవిష్యత్తుకు కేసీఆర్ నుంచి హామీ కోరడం, పార్టీ విలీనంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేయడం, ఇవన్నీ పార్టీలో రగులుతున్న సంక్షోభానికి నిదర్శనాలు. అయితే పార్టీ అధినేత కవిత ఆకాంక్షలకు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి. ఆయన స్పందనను బట్టే కవిత రాజకీయ లక్ష్యాలు ఉంటాయనడంలో సందేహం లేదు.



## ఎడారి నుంచి పచ్చటి మొక్కల వరకు.. అనంత కథ..



**అనంతపురం, మే 30, ( వెలుతురు)**

గత శతాబ్దంలో ఉష్ణోగ్రత 10 డిగ్రీలు పెరిగి, నేల రాతిపర్రగా మారడంతో వర్షం నిలవక, ఆహార కొరత తీవ్రమైంది. ఈ ఎడారీకరణ లక్షల మందిని ఆకలి చావులకు గురిచేసింది. దీనిని అడ్డుకునేందుకు, 2007లో ఆఫ్రికన్ యూనియన్ 'గ్రేట్ గ్రీన్ వాల్' (జీజీడబ్ల్యూ) ప్రాజెక్టును ప్రారంభించింది, ఈ ప్రాజెక్టు రూ.68 వేల కోట్ల రూపాయలతో 11 దేశాల్లో అడవులను పెంచే లక్ష్యం కలిగి ఉంది.సహారా, ప్రపంచంలోనే అతిపెద్ద వేడి ఎడారి, 92 లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో వ్యాపించి, దక్షిణ సరిహద్దులోని 11 దేశాల (సహేల్ బెల్ట్) భూమిని నిస్సారంగా మారుస్తోంది. గత 6 వేల ఏళ్లలో భూభ్రమణ మార్పుల కారణంగా ఈ ప్రాంతం పచ్చని అడవి నుంచి ఎడారిగా మారింది. గత శతాబ్దంలో ఉష్ణోగ్రత 10 డిగ్రీలు పెరిగి, నేల రాతిపర్రగా మారడంతో వర్షం నిలవక, ఆహార కొరత తీవ్రమైంది. ఈ ఎడారీకరణ లక్షల మందిని ఆకలి చావులకు గురిచేసింది. దీనిని అడ్డుకునేందుకు, 2007లో ఆఫ్రికన్ యూనియన్ 'గ్రేట్ గ్రీన్ వాల్' (జీజీడబ్ల్యూ) ప్రాజెక్టును ప్రారంభించింది, ఈ ప్రాజెక్టు రూ.68 వేల కోట్ల రూపాయలతో 11 దేశాల్లో అడవులను పెంచే లక్ష్యం కలిగి ఉంది. ఈ ప్రాజెక్టు సహారా వ్యాప్తిని తగ్గించి, జలస్థాయిని పెంచుతోంది.తెలుగు రాష్ట్రాల్లోని అనంతపురం జిల్లా కరవు, బోర్ల అతివినియోగం కారణంగా ఎడారీకరణ బారిన పడుతోంది. బొమ్మనహాల్, కనేకల్ వంటి ప్రాంతాల్లో భూమి నిస్సారమవుతోంది. శాస్త్రవేత్తలు ఈ సమస్యను గుర్తించి, ప్రభుత్వం, స్థానికులు చర్యలు చేపడుతున్నారు. సహారాలో విజయవంతమైన 'జాయ్' పద్ధతి అర్ధచంద్రాకార గుంతల్లో సహజ ఎరువులతో వర్షపు నీటిని నిల్వ చేసి మొక్కలు పెంచడం అనంతపురంలో స్ఫూర్తిగా నిలుస్తుంది. ఈ పద్ధతి ద్వారా భారత్‌లోని కరవు ప్రాంతాల్లో భూసారాన్ని పెంచే అవకాశం ఉంది. స్థానికంగా చెట్లు నాటడం, నీటి సంరక్షణ పథకాలు ఇందుకు దోహదపడతాయి.సహారాలో 'గ్రేట్ గ్రీన్ వాల్' ప్రాజెక్టు 8 ఏళ్లలో సెనెగల్, నైజీరియాలో లక్షల ఎకరాల్లో జొన్న, మునగ, టొమాటో, నారింజ పంటలను సాగు చేసింది. బుకీన ఫాసో రైతు యాకూబా సవడాగో రూపొందించిన 'జాయ్' పద్ధతి 50 ఎకరాలను పచ్చగా మార్చి, లక్షల మందికి ఉపాధి కల్పించింది. ఈ విజయం అనంతపురంలో స్థానిక రైతులకు, ప్రభుత్వాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. భారత్‌లో ఎడారీకరణను అడ్డుకోవడానికి జీజీడబ్ల్యూ వంటి ప్రాజెక్టులు, స్థానిక వ్యవసాయ పద్ధతులతో కలిసి అమలైతే, ఆహార భద్రత, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అయితే, నీటి సంరక్షణ, స్థానిక మౌలిక సదుపాయాల కొరతను అధిగమించడం సవాలుగా ఉంది.

## శ్రీవారిని దర్శించుకున్నఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా



**తిరుమల మే 30, ( వెలుతురు)**

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా దర్శించుకున్నారు. అభిషేక సేవలో కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితుల వేద ఆశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# సర్పంచ్ పదవి పై ఆశావాహుల కలలు

### గొప్పలకు పోయి అప్పులపాలు కాకండి



**కొడిమ్యాల, మే 30, ( వెలుతురు)**

గొప్పలకు పోయి అప్పుల పాలవుతూ తిప్పల. పడుతున్న కొంతమంది రాజకీయ ఆశావాహుల కన్నీటి గాథఇది పైసా ఖర్చు చేయనిదే అనుచరులు వెంటరారు సంవత్సరాల కొద్ది సాధన.. ఒక్కరోజు పెట్టకపోతే... వాడి నాయకుడి... బతుకు బస్టాండ్అవుతుంది. ఖద్దరు వెనుక కన్నీటి వ్యథ లెన్నోఉంటాయి బయటికి చెప్పుకోలేక ఎంతో మంది ఉంటారు. సర్పంచ్ ఎన్నికలపై గ్రామాల్లో జోరుగా చర్చమొదలయ్యింది. చిన్న గ్రామపంచాయతీ అయితే 15 నుండి 25 లక్షలు పెద్ద గ్రామపంచాయతీ అయితే 50 నుండి 60 లక్షలు ఖర్చుపెట్టి సర్పంచ్ గా గెలిచాకఅరకొర నిధులతో సతమత మవుతుంటారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అరకోర నిధులతో బుగ్గలు (వీధి దీపాలు) వేయడం,చెడిపోయిన బోర్లలనూ రిపేర్ చేయడం, ఉన్న నిధులతో సీసీ రోడ్ వేయడం అదనంగా బోర్లు వేయించడం మోరీలు తీయడం... రాష్ట్ర ప్రభుత్వం నుండి అభివృద్ధికి నిధులు రాక పొద్దుగాల 6 గంటలకు లేసి తయారు అయ్యి.ఊరంతా తిరిగి పనులు చూడాల్సింది ఎమ్మెల్యే గారింటికి పోయి రాత్రి పది దాకా ఎమ్మెల్యే ఏ ఊరికి ప్రోగ్రామ్ ఉంది అంటే ఆ ఊరికి పోయి రోజు మొత్తం ఛాయల మీద, సమోసల మీద బతికి రాత్రి పదింటికి ఇంటికి వచ్చి బుక్కె డంత బువ్వ తినాలి ఈ సర్పంచ్ మనోడే మన వర్గమే మన అభిమానే అని ఏ రెండు ఏండ్లకో,మూడు ఏండ్లకో ఒక్క పని ఇస్తే దానికి ఎం బి రీకార్డులకు పర్సెంటేజ్ లు కమిషన్ ఇచ్చి ఒక్క పని సీసీ రోడ్ లేదా ఇంకా ఏదైనా చిన్న పని ఇస్తే దానికి పైసలు బయట నుండి రెండు రూపాయలు కోన్ని గ్రామాల్లో అయితే రూ 5 కు వడ్డికి తెచ్చి ఆ పని చేపించినాక ఆ పని మొత్తం అయ్యాక ఆ పని పైసల కోసం మళ్ళీ ఆఫీసుల చుట్టూ తిరిగి ఏడాదికో వాడిని,వీడిని బతిలాడి చేసిన పని పైసలు మంజూరు చేస్కొని మిత్తి తెచ్చిన కాడా కట్టంగా సర్పంచికి మిగిలేది ఎం లేదు.. ఇక 5 ఏళ్లలో వచ్చే పండగలకు నవరాత్రులకీ తెల్లారితే ఎవరు ఏమీ అడుగు తారో తేలువది, సచ్చిన సర్పంచ్ బతికినా సర్పంచ్ అలుమగలు కోట్లాడుకున్న సర్పంచ్ పండుగలకు లైట్లు, కనీస వసతులు ఏర్పాటు చేపించడం కోసం జేబుల నుండి సొంత పైసలు తీసి పెట్టడం వాటికి సంబంధించిన బిల్ వస్తే తీసుకోవడం లేకపోతే వదిలెయ్యడం.. బజారులో మంచి మోరం పోయలేదని పిర్యాదు చేయడం లాంటివి వల్లవాటికి కూడా జేబుల నుండి సొంత పైసలు తీసి పెట్టడం మళ్ళీ రాత్రి ఎవడో ఒకడు తాగి వచ్చి కావాలని సర్పంచిని కుక్క బూతులు తిట్టడం ఇవన్నీ భరిస్తూ. ప్రభుత్వం నుండి పైసలు రాక భూమి ఉన్నోడు భూమి అమ్ముకొని, భూమి జాగా ఆస్తులు లేని వాడు ఎం పని చేస్తలేడు అని జనం చేతిలో తిట్లు తినుకుంటు బతుకుతున్నారు... ఇది తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గ్రామ సర్పంచుల రోజువారి 5 ఏళ్ల జీవితం పరిస్తితి ఇలాగే ఉంటే యువత రాజకీయాల్లోకి ఎలా వస్తది వ్యవస్థలో మార్పు ఎలా తెస్తది. డబ్బులు తీస్కొనిది జనం ఓటు వెయ్యరు కమిషన్ తీస్కొనిది ఏఈ , ఈ ఈ ఎంబీ ఇవ్వరు ఎంబి తెచ్చినంక గ్రామ పంచాయతి కార్యదర్శికి ఉపసర్పచి సిగ్నేచర్ చెక్ పైన పెట్టాలంటే 2% నుంచి 4% వరకు ఇవ్వాలి.. మల్లి ఉపసర్పంచికి 5% ఇవ్వాలి, అప్పుడప్పుడో, పండుగకో, ఎం పి వో కఎం పి డి వో కు కూడా ముట్టే జెప్పాలే లేకపోతే పల్లెప్రగతిలో మార్కులు ఎయడు ఇలాంటి పరిస్తితిలు పెట్టుకొని ఎలా ఒక ఆత్మభిమానం ఉన్న ఉన్న వ్యక్తి ప్రస్తుత రాజకీయాల్లోకి రాగలడా! పనులు చెయ్యకపోతే అధికారులు సస్పెండ్ చేస్తామని బెదిరింపులు, వేధింపులు... ఈ బెదిరింపులకు, వేధింపులకు పధివి పోతాధని భయంతో, బాధతో,పరువు పోతాదాని అప్పులు తెచ్చి పనులు చేసి, అప్పుల వాళ్ళకి అప్పులు కట్టలేక మిత్తిలు కట్టలేక కుటుంబాలకు దూరంగా,ఇటు గ్రామంలోని ప్రజలతో ఉన్నట్టు లేక కుటుంభం తో ఉన్నట్టు లేక అప్పుల్లోల్లకు సమాధానము చెప్పలేక మెంటల్ టెన్షన్ లోతో తిరుగుతున్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం సర్పంచ్ ల కుటుంబాలను రోడ్ ల మీదకు తెచ్చి బిల్లులు ఇవ్వలేక ఆగం చేసింది బి జె పి ప్రభుత్వం మాట ఇచ్చింది కానీ ఇంకా మాట నిలబెట్టుకోవట్లేదు, మాట నిలబెట్టుకోవాలని కోరుకుంటున్నాము... కాంగ్రెస్ ప్రభుత్వం మాటఇచ్చింది బిల్లులు ఇవ్వాలని వేడుకున్నాం. ఎద్దు ఏడ్చిన ఎవుసం ఏసుకు రాదు సర్పంచ్ లను ఏడిపించిన ప్రభుత్వ లు బాగుపడవు. ఆలోచన చేయవలసిన అవసరం ఉంది రాజకీయ పార్టీలు.

## స్లీపర్ సెల్‌లో యూ ట్యూబర్ బయ్యా యాదవ్

**హైదరాబాద్, మే 30, ( వెలుతురు)**

యూట్యూబ్ సెలబ్రిటీ గా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న వారిలో ఒకరు బయ్యా సన్నీ యాదవ్. ప్రపంచం మొత్తం బైక్ మీద తిరుగుతూ, అందుకు సంబంధించిన వీడియోస్ ని యూట్యూబ్ లో అప్లోడ్ చేయడం, అవి బాగా వైరల్ అవ్వడం వంటివి జరుగుతూ ఉండేవి. అయితే బెట్టింగ్ యాప్స్ ని ఒక రేంజ్ లో ప్రమోట్ చేయడం వల్ల ఇతనిపై కేసులు నమోదు చేసి గత కొంతకాలంగా పోలీసులు ఇతని ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ఎట్టకేలకు రీసెంట్ గా అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకొని ఇతన్ని విచారించగా కొన్ని సంచలన విషయాలు బయటపడ్డాయి. 'ఆపరేషన్ సింధూర్' సమయంలో ఇతను పాకిస్తాన్ లో ఉండేవాడట. దుబాయ్ లో ఉన్నప్పుడు ఈయనకు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. దీంతో ఆయన దుబాయి నుండి నేరుగా పాకిస్తాన్ కి వచ్చాడు. ఇప్పటి వరకు ఈయన 5 సార్లు పాకిస్తాన్ కి వెళ్లినట్టు సమాచారం.అసలు ఇరు దేశాల మధ్య రాకపోకలు ఆగిపోయిన సమయంలో ఇతను పాకిస్తాన్ కి ఎలా చేరాడు?, దేశం కష్టమైన పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఇతను శత్రు దేశం లో ఎందుకు తలదాచుకున్నాడు? అనే అంశాలపై ప్రస్తుతం పోలీసులు ఆరా తీస్తున్నారు.



రీసెంట్ గానే పాకిస్తాన్ గూఢచారి జ్యోతి మల్హోత్రా ని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆమె తో సన్నీ కి ఏమైనా సంబంధాలు ఉన్నాయా అనే కోసం లో కూడా విచారిస్తున్నారు పోలీసులు. ఇతని గురించి తెలిసిన ఈ కొత్త నిజాలను చూసి నెటిజెన్స్ నోరెళ్లబెడుతున్నారు. ఎదో బెట్టింగ్ స్కాం లో ఒక్కటే ఇరుకున్నాడని అనుకుంటే, ఇరు దేశాల మధ్య యుద్ధం జరుగుతున్న సమయం లో శత్రు దేశం లో తలదాచుకోవడం లో ఆంతర్యం ఏమిటి?, ఇతనికి కూడా పాకిస్తాన్ టెర్రరిస్ట్స్ తో సంబంధాలు ఉన్నాయా?, మన దేశం లో పాకిస్తాన్ స్లీపర్ సెల్స్ చాలా మంది ఉన్నారు.రీసెంట్ గానే వైజాగ్ లో కూడా ఒక స్లీపర్ సెల్ ని పోలీసులు గుర్తించి అరెస్ట్ చేసిన సంగతి మన అందరికీ తెలిసిందే. బన్నీ సన్నీ యాదవ్ కూడా ఆ కోవకు చెందిన వ్యక్తియేనా? అని అతన్ని అనుసరించే వాళ్ళు కూడా ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూ ప్రశ్నిస్తున్నారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు పోలీసులే తెలియచేయాల్సి ఉంటుంది. సన్నీ యాదవ్ ఒక విధంగా అరెస్ట్ అవ్వడానికి కారణం అన్వేష్ అనొచ్చు (నా అన్వేషణ, ప్రపంచ యాత్రికుడు). బెట్టింగ్ యాప్స్ పై ఆయన పెద్ద యుద్ధమే చేస్తున్నాడు. గతంలో ఈ అంశంపై వీళ్లిద్దరి మధ్య గొడవలు వేరే లెవెల్ లో జరిగాయి. అసభ్యకరమైన పాదయాజాలంతో దూషించుకున్నారు. అన్వేష్ వల్ల సన్నీ యాదవ్ బెట్టింగ్ యాప్స్ ని ప్రమోట్ చేయడం లో కింగ్ అని తెలిసి అతని పై కేసు ని నమోదు చేసాడు, ఎట్టకేలకు ఇప్పుడు అదుపులోకి తీసుకున్నారు.







# గత చిత్రాలకూ గద్దర్ అవార్డులు

## 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాల ఎంపిక



తెలంగాణ ప్రభుత్వం అందించనున్న గద్దర్ అవార్డులపై ప్రముఖ సినీనటుడు, జ్యూరీ ఛైర్మన్ మురళీమోహన్ వివరాలు వెల్లడించారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాలకు గద్దర్ అవార్డులను ప్రకటించారు. ఏడాదికి మూడు చిత్రాల చొప్పున ఉత్తమ సినిమాలకు అవార్డులను వెల్లడించారు. 2014 జూన్ 2 నుంచి సెన్సార్ అయిన సినిమాలను పరిగణనలోకి తీసుకున్నట్లు చెప్పారు. వీటితోపాటు- సినీ రంగానికి సేవలు అందించిన వారికి ఆరు ప్రత్యేక అవార్డులు ఇస్తున్నట్లు- తెలిపారు. ప్రజాకవి, దివంగత కాళోజీకి స్పెషల్ జ్యూరీ అవార్డును ప్రకటించారు. 2014 సంవత్సరానికి ప్రథమ ఉత్తమ చిత్రం: రన్ రాజా రన్, రెండో ఉత్తమ చిత్రం: పాఠశాల, మూడో ఉత్తమ చిత్రం : అల్లుడు శీనునడ



ఎంపిక చేశారు. 2015లో ప్రథమ ఉత్తమ చిత్రం: రుద్రమదేవి,రెండో ఉత్తమ చిత్రం: కంచె,మూడో ఉత్తమ చిత్రం: శ్రీమంతుడు, ఎంపికయ్యింది. 2016లో ప్రథమ ఉత్తమ చిత్రం: శతమానం భవతి,రెండో ఉత్తమ చిత్రం: పెళ్ళి చూపులు, మూడో ఉత్తమ చిత్రం: జనతా గ్యారేజ్ ఎంపికయ్యాయి. 2017లో ప్రథమ ఉత్తమ చిత్రం: బాహుబలి 2,రెండో ఉత్తమ చిత్రం: ఫిదా,మూడో ఉత్తమ చిత్రం: ఘాజీ ఎంపికయ్యాయి. 2018లో ప్రథమ ఉత్తమ చిత్రం: మహానటి రెండో ఉత్తమ చిత్రం: రంగస్థలం, మూడో ఉత్తమ చిత్రం: కేరాఫ్ కంచరపాలెం ఎంపికయ్యాయి.

2019లో ప్రథమ ఉత్తమ చిత్రం: మహర్షి, రెండో ఉత్తమ చిత్రం: జెర్సీ, మూడో ఉత్తమ చిత్రం: మల్లేశం ఎంపికయ్యాయి. 2020లో ప్రథమ ఉత్తమ చిత్రం: అల వైకుంఠపురములో..రెండో ఉత్తమ చిత్రం: కలర్ ఫొటో మూడో ఉత్తమ చిత్రం: మిడిల్ క్లాస్ మెలొడీస్‌ను ఎంపిక చేశారు. 2021లో ప్రథమ ఉత్తమ చిత్రం: ఆర్‌ఆర్‌ఆర్, రెండో ఉత్తమ చిత్రం: అఖండ, మూడో ఉత్తమ చిత్రం: ఉప్పెనలను ఎంపిక చేశారు. 2022లో

ప్రథమ ఉత్తమ చిత్రం: సీతారామం, రెండో ఉత్తమ చిత్రం: కార్తికేయ 2,మూడో ఉత్తమ చిత్రం: మేజర్ ఎంపికయ్యాయి. 2023లో ప్రథమ ఉత్తమ చిత్రం: బలగం ,రెండో ఉత్తమ చిత్రం: హనుమాన్.,మూడో ఉత్తమ చిత్రం: భగవంత్ కేసరి ఎంపికయ్యాయి.

ఆరు ప్రత్యేక అవార్డులివే..

ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డు: నందమూరి బాలకృష్ణ
పైడి జైరాజ్ ఫిల్మ్ అవార్డు: మణిరత్నం
బీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డు: సుకుమార్
నాగిరెడ్డి – చక్రపాణి ఫిల్మ్ అవార్డు: అట్లూరి పూర్ణచంద్రరావు
కాంతారావు ఫిల్మ్ అవార్డు: విజయ్ దేవరకొండ
రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డు: యండమూరి వీరేంద్రనాథ్

# ఒకే సినిమాకు రెండు రాష్ట్రాలు అవార్డులు సరికాదు

## జ్యూరీ ఛైర్మన్ మురళీమోహన్



తెలంగాణ ప్రభుత్వం దాదాపు పదకొండేళ్ల తర్వాత నంది అవార్డులను గద్దర్ అవార్డుల పేరుతో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎఫ్ డీసీ ఛైర్మన్ దిల్ రాజు, జ్యూరీ ఛైర్మన్ మురళీ మోహన్ ఆధ్వర్యంలో విజేతలను నిర్ణయించారు. 2024లో వచ్చిన సినిమాల్లోని అన్ని కేటగిరీలకు అవార్డులను ప్రకటించగా.. తాజాగా2014 నుంచి 2023 వరకు వచ్చిన సినిమాలకు బెస్ట్ ఫిలిం అవార్డులు ప్రకటించారు. ఈ సందర్భంగా మురళీ మోహన్ మాట్లాడుతూ.. ఒకే సినిమాకు ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాలు అవార్డులు ఇవ్వడం మంచిది కాదన్నారు. రెండు రాష్ట్రాలు ఒకే ఏడాది అవార్డులు ఇవ్వొద్దు. ఎందుకంటే ఒక రాష్ట్రం ఒక సినిమాకు అవార్డు ఇస్తే మరో రాష్ట్రం అదే కేటగిరీలో ఇంకో సినిమాకు అవార్డు ఇస్తే భిన్నాభిప్రాయాలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అందుకే ఒక ఏడాది ఒక రాష్ట్రం ఇస్తే ఇంకో ఏడాది ఇంకో రాష్ట్రం అవార్డు ఇవ్వాలి. తెలుగు సినిమాకు రెండు రాష్ట్రాలు ముఖ్యమే. ఎవరు ఎక్కువ కాదు.. ఎవరు తక్కువ కాదు. కాబట్టి రెండు రాష్ట్రాలు ఈ విషయంలో అవగాహనకు రావాలని మురళీ మోహన్ అన్నారు.

# బాలకృష్ణకు ఎన్టీఆర్ అవార్డు...

## అదృష్టగా భావిస్తున్నానన్న బాలయ్య

తెలంగాణ ప్రభుత్వం పదకొండేళ్ల తర్వాత సినిమా అవార్డులను గద్దర్ పేరుతో ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా 2014 నుంచి 2023 వరకు ఉత్తమ చిత్రాలకు అవార్డులను ప్రకటించారు. ఇందులోనే స్పెషల్ అవార్డులుగా ఆరు అవార్డులను ప్రకటించారు. అందులో ఎన్టీఆర్ జాతీయ అవార్డును నందమూరి బాలకృష్ణకు ప్రకటించారు. ఈ అవార్డుపై బాలకృష్ణ స్పందించారు. ఎన్టీఆర్ అవార్డు రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. 'ఓవైపు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇంకో వైపు ఎన్టీఆర్ నట ప్రస్థానానికి 75 ఏళ్లు పూర్తయిన అమృత ఘడియాలు ఉన్నాయి. ఇలాంటి అద్భుతమైన సమయంలో 'ఎన్టీఆర్ జాతీయ అవార్డు' నాకు రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఆ దేవుడి వరంగా, నాన్నగారి ఆశీస్సులుగా అనుకుంటు-న్నాను. ఇంతటి ప్రతిష్టాత్మకమైన అవార్డుకు నన్ను ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు. సీఎం రేవంత్ రెడ్డి గారికి, జ్యూరీకి ధన్యవాదాలు. ప్రపంచ నలమూలలా ఉన్న తెలుగు ప్రజలు నన్ను దీవించడం వల్లే నాకు ఈ అవార్డు వచ్చిందని అనుకుంటు-న్నాను. మీ ప్రేమ, అనురాగం నా మీద ఎప్పటికీ ఇలాగే ఉండాలని కోరుకుంటు-న్నాను' అని బాలకృష్ణ ఎమోషనల్ గా స్పందించారు.





# తప్పుచేస్తే..క్షమాపణ కోరేవాడిని - కమలహాసన్

స్టార్ యాక్టర్ కమల్ హాసన్ ఇటీవల తన కొత్త సినిమా థగ్ లైఫ్ ప్రమోషన్ కార్యక్రమంలో కన్నడ భాష గురించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. కన్నడ భాష తమిళం నుంచి పుట్టిందని ఆయన వ్యాఖ్యానించడంపై కన్నడిగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశం కర్ణాటకలో రాజకీయ రంగు పులుముకుంది. కమల్ హాసన్ సినిమాను రాష్ట్రంలో బ్యాన్ చేస్తామని రాజకీయ పార్టీలు హెచ్చరించాయి. అయితే, తాను చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పడానికి కమల్ హాసన్ నిరాకరించారు. తన వ్యాఖ్యలు తప్పు అని భావిస్తేనే క్షమాపణలు చెప్పేవాడిని సమర్థించుకున్నారు. 'నాకు గతంలో బెదిరింపులు వచ్చాయి. కానీ ప్రేమ ఎప్పుడూ గెలుస్తుంది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ పట్ల నాకు ఉన్న ప్రేమ నిజం. ఒక ఎజెండా ఉన్నవారు మాత్రమే వేరే విధంగా అనుమానిస్తారని ఆయన అన్నారు. ఇది ప్రజాస్వామ్యమని, తాను చట్టాన్ని, న్యాయాన్ని నమ్ముతానని చెప్పారు. మరికొన్ని రోజుల్లో డీఎంకే మద్దతుతో రాజ్యసభలో అడుగుపెట్టనున్న కమల్ హాసన్ ఈ వ్యాఖ్యలతో దుమారాన్ని రేపారు. భాషను అమితంగా ప్రేమించే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోఇది పెద్ద వివాదంగా మారింది. కన్నడ రక్షణ వేదిక అతడిపై కేసు నమోదు చేసింది. కర్ణాటకలో సినిమా బిజినెస్ కావాలి, అయినా కూడా కన్నడను అవమానిస్తారా..? అని కన్నడ ప్రజలు మండిపడుతున్నారు. కన్నడ కన్నా తమిళం గొప్పదనే ప్రయత్నం చేస్తున్నాడని కమల్ హాసన్‌పై విరుచుకుపడుతున్నారు.

# తుడురుమ్..క్రైమ్ థ్రిల్లర్ మూవీ

## మోహన్‌లాల్ నటనకు పరాకాష్ట

ప్రేక్షకులకు ఆద్యంతం థ్రిల్ పంచే చిత్రాల్లో క్రైమ్ థ్రిల్లర్స్‌కు ప్రత్యేక స్థానం ఉంది. అలాంటివాటిలో తాజాసెన్సేషన్ 'తుడరుమ్'. కేవలం రూ.28 కోట్లతో నిర్మించిన ఈ మూవీ ఇప్పటివరకూ దాదాపు రూ.230 కోట్లకు పైగా వసూలుచేసింది. తాజాగా జియో హాట్‌స్టార్ వేదికగా స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది. షణ్ముగం అలియాస్ బెంజ్ (మోహన్‌లాల్) ట్యాక్సీ డ్రైవర్. భార్య లలిత (శోభ), ఇద్దరు పిల్లలతో ఆనందంగా జీవిస్తుంటాడు. గంజాయి కేసులో షణ్ముగం కారును పోలీసులు సీజ్ చేస్తారు. ఎన్ని రకాలుగా ప్రయత్నించినా కారు ఇచ్చేందుకు ఎస్ఐ బెన్నీ (బిను పప్పు) అస్సలు ఒప్పుకోడు. అయితే, సీఐ జార్జ్ (ప్రకాశ్ ) మాత్రం బెంజ్ అడగ్గానే కారు తాళాలు ఇచ్చేస్తాడు. అయితే, తమని అడవిలో జరిగే ఓ జాతరకు తీసుకెళ్లమని అడుగుతాడు. అక్కడికి వెళ్లాక బెంజ్‌కు ఓ ఊహించని పరిస్థితి ఎదురవుతుంది. ఎలాగో దానినుంచి బయటపడి ఇంటికి తిరిగొచ్చేసరికి కొడుకు కనిపించకుండా పోతాడు. దీంతో షణ్ముగం పోలీసులకు ఫిర్యాదు చేస్తాడు. కనపడకుండా పోయిన తన కుమారుడిని వెతికే క్రమంలో విస్తుపోయే విషయాలు బయటకొస్తాయి. అటు- పోలీసులను, ఇటు- బెంజ్‌ను విస్మయానికి గురిచేసిన విషయాలేంటి? అసలు బెంజ్ కుమారుడు ఏమయ్యాడు? అన్నది తెరపై చూడాల్సిందే! మలయాళ చిత్ర పరిశ్రమ ప్రయోగాలకు పెట్టింది పేరు. అగ్ర కథానాయకుడు నటిస్తే ఒకలా.. కొత్త హీరో నటిస్తే మరోలా లెక్కలు వేసుకుని తీసే సినిమాలు తక్కువ. ఇందుకు 65ఏళ్ల మోహన్‌లాల్ మినహాయింపు ఏమీ కాదు. ఒకసారి ఎలివేషన్స్‌తో కూడిన'ఎల్2: ఎంపురాన్'లో మాస్ హీరోగా కనిపిస్తే, ఆ వెంటనే 'తుడరుమ్'లాంటి ఇద్దరు పిల్లలున్న కథలోనూ ఒదిగిపోయి ప్రేక్షకులకు థ్రిల్ పంచుతారు. దర్శకుడు తరుణ్ మూర్తి ఎంచుకున్న ఈ కథ రొటీన్ క్రై-మ్ థ్రిల్లరే అయినా, చివరివరకూ ప్రేక్షకుడికి ఉత్కంఠ పంచడంలో విజయం సాధించారు. అదే ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకునేలా చేసింది. ఆరంభ సన్నివేశాల్లోనే ట్యాక్సీ డ్రైవర్‌గా బెంజ్ జీవితం, అతడి కుటుంబం, స్నేహితులు ఇలా ప్రతి పాత్రను పరిచయం చేసుకుంటూ వెళ్లారు. బెంజ్ ప్రపంచాన్ని ప్రేక్షకుడికి చూపించటానికి కాస్త సమయం తీసుకున్నారనిపిస్తుంది. ఎప్పుడైతే బెంజ్ కారును పోలీసులు సీజ్ చేస్తారో అప్పటినుంచి కథలో అసలైన డ్రామా మొదలవుతుంది.దసీజ్ చేసిన కారును ఎస్సై బెన్నీ ఇవ్వననడం, ఆ మరుసటిరోజే వచ్చి అడగ్గానే సీఐ జార్జ్ కారును ఇచ్చేయడం చూస్తే, పోలీసులు ఏదో కుట్ర చేస్తున్నారని ప్రేక్షకుడికి ఇట్టే అర్థమైపోతుంది. అయితే, అదేంటి? వాళ్ల బెంజ్‌ను ఎందుకు పావుగా వాడుకుంటున్నారన్న విషయాలను మాత్రం చాలా తెలివిగా, ఆద్యంతం అలరించేలా ఆ సన్నివేశాలను తీర్చిదిద్దాడు దర్శకుడు. తన కుమారుడు కనిపించకుండా పోవడానికి పోలీసులే కారణమని తెలుసుకున్న తర్వాత కథ మొత్తం ఒకవైపు థ్రిల్ పంచుతూనే మరోవైపు యాక్షన్ మోడ్‌లోకి మారిపోతుంది. ద్వితీయార్ధంలో కథకు సంబంధించి ఒక్కొక్కటిగా చిక్కుముడిని విప్పుకొంటూ తెరపై ఆవిష్కరించిన విధానం మెప్పిస్తుంది. కనిపించకుండా పోయిన కొడుకు కోసం ఓ తండ్రి పడే ఆవేదనను, పోలీసులపై తన ఆవేశాన్ని చాలా సన్నివేశాల్లో కంటితోనే పలికించారు. బాధ, కోపం, వేదన ఇలా అన్ని ఎమోషన్స్‌ను ఆ పాత్రలో పలికించారు. కేవలం మోహన్‌లాల్‌లాంటి నటుడు మాత్రమే ఇలాంటి పాత్రలు చేయగలడని మరోసారి నిరూపించారు. షణ్ముగం భార్య లలిత పాత్రలో శోభన మెప్పించారు. ముఖ్యంగా ప్రకాశ్‌వర్మ నవ్వుతూనే క్రూరత్వం ప్రదర్శించే తీరు చూస్తే, అతడు కనిపిస్తే ప్రేక్షకుడికే కొట్టాలనిపిస్తుంది. సాంకేతికంగా సినిమా బాగుంది. ఒ. 'తుడరుమ్' అంటే ఇది కొనసాగుతుంది అని అర్థం..




# మీ హృదయాన్ని కదిలించేందుకు వస్తున్నాం

## కన్నప్పపై ప్రమోషన్స్ పెంచిన మంచు విష్ణు

మంచు విష్ణు ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహించారు. ప్రీతి ముకుందన్ కథానాయికగా పరిచయం కానున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పనులు పూర్తిచేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో విష్ణు (ఃశ-రష ÷ఎరష) ప్రచారం జోరు పెంచారు. తాజాగా ఎక్స్ వేదికగా కౌంట్‌డౌన్ పోస్ట్ పెట్టారు. 28రోజులు మాత్రమే మిగిలిఉంది. భక్తి, యాక్షన్, మీ హృదయాన్ని కదిలించే కథతో జూన్ 27న రానున్నాం' అని పోస్ట్ పెట్టారు. విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో విష్ణు ప్రచారాలను ముమ్మరం చేశారు.



ఇప్పటికే అమెరికాలో ప్రమోషన్ చేసిన ఆయన ఇప్పుడు ఇండియాలో వరుసగా ప్రచార కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ నెల ప్రారంభంలో న్యూజెర్సీ, డల్లాస్, లాస్ ఏంజిల్స్ సహా అమెరికాలోని పలు ప్రాంతాల్లో 'కన్నప్ప'ను ప్రచారం చేశారు. ఈ సినిమాలో కీలక సన్నివేశాలకు సంబంధించిన హార్డ్‌డ్రైవ్‌ను అనుమతి లేకుండా బయటకు తీసుకెళ్లడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో విష్ణు పోస్ట్‌కు నెటిజన్‌లు దీనిపై కామెంట్స్ పెడుతున్నారు. 'హార్డ్‌డ్రైవ్ దొరికిందా అన్నా ' అని అడుగుతున్నారు. మోహన్‌బాబు, శరత్‌కుమార్, ముకేశ్ రుషి, రఘుబాబు, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్, మోహన్‌లాల్, కాజల్, అక్షయ్‌కుమార్ అతిథి పాత్రల్లో కనిపించనున్నారు. దాదాపు రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ మూవీని తీర్చిదిద్దారు.

# కోవర్టులు వారేనా

గుంటూరు, మే 30, ( వెలుతురు)



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహానాడు వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో కొందరు ప్రత్యర్థులతో చేతులు కలిపి మన మధ్య కోవర్టులుగా ఉంటున్నారని అన్నారు. వాళ్ళ ప్రోత్సాహంతో హత్యా రాజకీయాలు చేస్తున్నారంటూ చంద్రబాబు మండిపడ్డారు. అందుకే తాను ఇప్పుడు ఎవరినీ నమ్మడం లేదన్నచంద్రబాబు నాయుడు ఇలాంటి తప్పుడు పనులు చేసే ఏ కార్యకర్తను కూడా వదిలిపెట్టనంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వార్నింగ్ ఇచ్చారు. ఎందుకంటే టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పార్టీకి చెందిన కార్యకర్తలు, నేతలే హత్యకు గురవుతుండటం పార్టీ అధినేతకు ఆందోళన కలిగించే విషయమే. ఎందుకంటే వైసీపీ హయాంలో కంటే తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే టీడీపీ కార్యకర్తలు వరసగా హత్యకు గురి కావడం పట్ల చంద్రబాబు ఆందోళన చెందుతున్నట్లు కనపడుతుంది. ప్రకాశం జిల్లాలో వీరయ్య చౌదరి హత్య కేసులోనూ టీడీపీకి చెందిన వారే ఉన్నారని తేలింది. దీంతో పాటు ఒకే సామాజికవర్గానికి చెందిన వారి మధ్య తలెత్తిన విభేదాలు హత్యకు దారి తీశాయి. వీరయ్య చౌదరిని హత్య చేసింది వైసీపీ నేతలంటూ తొలుత ప్రచారం జరిగినా తర్వాత వారంతా టీడీపీలో ఉన్న వారే అని తేలడంతో పార్టీ అధినాయకత్వం అవాక్కయింది. అయితే కేవలం వ్యాపారాలు, ఆర్థిక లావాదేవీలు, ఆధిపత్య పోరుతోనే ఈ హత్య జరిగిందని తెలిసిన తర్వాత మౌనం వహించక తప్పలేదు. చిన్న వయసులోనే వీరయ్య చౌదరి లాంటి నేతను కోల్పోవడంతో ఆవేదనలో ఉన్న అధినాయకత్వం నియోజకవర్గాల్లో మద్యం, ఇసుక, మైనింగ్ విషయాల్లోనే ఎక్కువ ఇబ్బందులు తలెత్తుతున్నాయని గుర్తించారు. ఇక ప్రత్యర్థులకు చుక్కలే పల్నాడు జిల్లాలో జంట హత్యలు... ఇక తాజాగా పల్నాడు జిల్లాలోనూ ఇద్దరు టీడీపీ కార్యకర్తలు హత్యకు గురయ్యారు. ఈ హత్యకు కారణం టీడీపీ వారేనని తొలుత జిల్లా ఎస్పీ ప్రకటించినప్పటికీ తర్వాత పల్నాడు ప్రాంత వైసీపీ నేతలు పిన్నెల్లి సోదరులపై కేసు నమోదు చేశారు. అయితే దీనిని దృష్టిలో ఉంచుకుని చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారంటున్నారు. తమ పార్టీకి చెందిన కార్యకర్తలు కోవర్టులుగా మారి ప్రత్యర్థి పార్టీల నేతలతో చేతులు కలుపుతూ హత్యా రాజకీయాలకు పాల్పడుతున్నారని చంద్రబాబు నమ్మారు. అందుకే ఈ హత్యల్లో నేరుగా వైసీపీ వారి ప్రమేయం లేకపోయినా పరోక్షంగా ఉందని భావించిన చంద్రబాబు పార్టీలో కోవర్టులున్నారంటూ వారికి వార్నింగ్ ఇచ్చే ప్రయత్నం చేశారు. కేవలం కార్యకర్తలకు వార్నింగ్ ఇస్తేనే సరిపోతుందా? లేక నేతలకు కూడా కాస్త జాగ్రత్తగా ఉండాలని చెప్పాలి కదా? అన్న కామెంట్స్ పార్టీ నేతల నుంచే వినిపిస్తున్నాయి.

# కృష్ణానదికి పోటెత్తున్న నీరు

విజయవాడ, మే 30, ( వెలుతురు)



నైరుతి రుతుపవనాలు ముందే రావడంతో పాటు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. నైరుతి రుతుపవనాలు రాక ముందే కర్ణాటక మహారాష్ట్రలో అకాల వర్షాలు దంచి కొట్టాయి. వీటికి తోడు రుతుపవనాలు రావడంతోవర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. దీంతో మే నెలలో కురిసిన అకాల వర్షాలు చెరువులు, నదులు ఎండిపోతున్నాయి. కొన్ని రోజులుగా కర్ణాటక, మహారాష్ట్ర,కర్నూలు, అనంతపురం జిల్లాల్లోని అనేక ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ భారీ వర్షాల కారణంగా కృష్ణానదికి వరద పోటెత్తుతోంది. ప్రస్తుతం కృష్ణా నది పై ఉన్న జూరాల డ్యామ్ శ్రీశైలం జలాశయానికి వరద కొనసాగుతుంది.వచ్చే ఎన్నికల్లోనూ మనదే జయం జూరాల ప్రాజెక్టుకు... తెలంగాణలోని మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్న జూరాల ప్రాజెక్టు కు గత మూడు రోజులుగా వరద నీరు పోటెత్తుతుంది. ప్రస్తుతం ఇన్ ఫ్లో 3,258 క్యూసెక్కులు ఉండగా ఔట్ ఫ్లో 805 క్యూసెక్కులుగా ఉంది. కంటిన్యూగా వరద వస్తుండటంతో ప్రాజెక్టు నీటి నిల్వలు క్రమంగా పెరుగుతున్నట్లు నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు. జూరాల పూర్తి స్థాయి నీటిమట్టం 318.516 మీటర్లు కాగా.. ప్రస్తుతం 318.490 మీటర్లకు చేరుకుంది. అలాగే పూర్తిస్థాయి నీటి నిల్వ 9.657 టీఎంలీలు కాగా.. ప్రస్తుతం 5.928 టీఎంసీలుగా కొనసాగుతోంది. ప్రస్తుతం వస్తున్న వరద ఇలానే కొనసాగితే మరో వారం రోజుల్లో జూరాల డ్యామ్ పూర్తి స్థాయికి నిండి గేట్లు ఎత్తే అవకాశం ఉందని అధికారులు వివరించారు. ఇక ప్రత్యర్థులకు చుక్కలే ఎగువన కురుస్తున్న వర్షాలకు... ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు తోడు ఉప నదులకు వరద నీరు పోటెత్తడంతో.. శ్రీశైలం జలాశయానికి వరద తాకిడి పెరిగింది. ప్రతి సంవత్సరం జులై నెలలో వరద ప్రారంభం అవ్వనుండగా ఈ సారి అకాల వర్షాల కారణంగా ముందస్తుగానే శ్రీశైలం డ్యామ్ కు వరద వచ్చి చేరుతుంది. నిన్న ఉదయానికి ఎగువ నుంచి 4,462 క్యూసెక్కుల వరద వస్తుండగా 19,070 క్యూసెక్కులు ఔట్ ఫ్లో దిగువకు వెళ్తుంది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 817.20 అడుగులకు చేరుకుంది. ఎగువ నుంచి ముందస్తుగానే వరద ప్రారంభం కావడంతో అప్రమత్తమైన అధికారులు ఎడమగట్టు విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తిని కొనసాగిస్తున్నారు. దీంతో ఎగువ నుంచి వస్తున్న వరద కంటే దిగువకు వెళ్తున్న ఔట్ ఫ్లో అధికంగా ఉందని అధికారులు తెలిపారు. మొత్తం మీద ఏపీ, తెలంగాణలలో ప్రాజెక్టులు జల కళను సంతరించుకున్నాయి.

# అతివేగంతో డివైడర్ ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి

విశాఖ మే 30, ( వెలుతురు)

రాష్ట్రంలో రోజురోజుకీ రోడ్డు ప్రమాదాలు ఎక్కువవుతున్నాయి ఈ ప్రమాదాల్లో అనేకమంది కుటుంబాలకు దూరం అవుతున్నారు త్వరగా వెళ్లిపోవాలని తాపత్రయంతో ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనదారులు గమ్యస్థానంలో చేరడానికి అతివేగంతో వెళు_న్నారు దీంతో అనేక ప్రమాదానికి గురై అక్కడకే మరణించిన సంఘటనలు చాలా చోటు చోటుచేసుకున్నాయి విశాఖ నగరంలో అర్ధరాత్రి ఘోర ప్రమాదం చోటుచేసుకుంది తెలుగు తల్లి ఫ్లైఓవర్ పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు డివైడర్ను ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు సంఘటన స్థలం చేరుకున్న పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

# కడప మహానాడు సూపర్ సక్సెస్- తెలుగు తమ్ముళ్లలో జోష్

కడప, మే 30, ( వెలుతురు)





పార్టీ పెట్టిన తర్వాత తొలిసారి కడప నగరంలో నిర్వహించిన మహానాడు సూపర్ సక్సెస్ అని తెలుగు తమ్ముళ్లు అంటున్నారు. రాష్ట్ర విభజన తర్వాత జరిగిన మహానాడులతో పోలిస్తే కడప మహానాడు బెస్ట్ అంటున్నారు వారు. కడపలో మహానాడు ఎనౌన్స్ చేసినప్పటి నుంచి చాలా వ్యూహాత్మకంగా వ్యవహరించిన తెలుగుదేశం అధిష్టానం కొన్ని కీలకమైన మార్పులను ఈసారి తీసుకొచ్చింది. దానికి తోడు వాతావరణ పరిస్థితులు కూడా కలిసి రావడంతో మహానాడు కారణం అంటున్నారు ఆర్గనైజర్స్. సాధారణంగా మహానాడు అంటేనే నేతల ప్రసంగాలతో నిండిపోతుంది. అధినేత దృష్టిలో పడాలని ప్రతీ నాయకుడూ వారిని పొగడ్తలతో ముంచుతూ ఊకదంపుడు ప్రసంగాలు చేస్తూ ఉంటారు. ఈసారి ఆర్గనైజర్స్ అలాంటి వాటికి చెక్ పెట్టారు. అధినేత చంద్రబాబు సహా వక్తలందరూ మహానాడు ఎజెండాకు మాత్రమే కట్టుబడి ఉన్నారు. మితిమీరిన పొగడ్తలు లేకుండా వారి ప్రసంగాలు సాగాయి.ఈసారి మహానాడు ఆర్గనైజింగ్ కమిటీల్లో ప్రధాన పాత్ర వహించింది ఎక్కువ శాతం యువకులే. ముఖ్యంగా లోకేష్ టీం ఈసారి ఆర్గనైజింగ్ బాధ్యతలు వహించింది. కడపలో తొలిసారి జరుగుతున్న మహానాడు కావడంతో ఎలాగైనా దీన్ని సక్సెస్ చేసేలా ఎక్కడా సమన్వయ లోపాలు లేకుండా జాగ్రత్త వహించారు. ఎక్కడికక్కడ వాలంటీర్లకు బాధ్యతలు అప్పజెప్తూ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ పెద్ద సంఖ్యలో వచ్చిన టిడిపి కార్యకర్తలకు ఇబ్బంది లేకుండా చూసుకున్నారు. దీనికోసం సాంకేతిక సహాయం ఎక్కువగా వాడుకున్నారు.ఈసారి మహానాడులో టెక్నాలజీని బలంగా వాడుకున్నారు ఆర్గనైజర్స్. ఎంతెలా అంటే సంప్రదాయబద్ధంగా ఎప్పుడూ ఏర్పాటు చేసే సీనియర్ ఎన్టీఆర్ ఫోటో గ్యాలరీ కూడా డిజిటల్ రూపంలో నిర్వహించారు. వాకీ టాకీలు డ్రోన్ల సాయంతో ఎక్కడ ఎవరికి ఇబ్బంది అనిపించినా వెంటనే అడ్రస్ చేస్తూ మూడు రోజుల పసుపు పండుగ సజావుగా సాగేలా జాగ్రత్తలు తీసుకున్నారు.ఇంతకుముందు జరిగిన వైజాగ్, రాజమండ్రి, విజయవాడ, ఒంగోలు మహానాడుల్లో ప్రధానంగా కనిపించిన సమస్య ట్రాఫిక్.అవన్నీ టౌన్‌కి దగ్గర్లోనో సిటీ మధ్యనో జరగడంతో సాధారణ ప్రజలు ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొనే వారు. కానీ కడపలో మాత్రం ఆ సమస్య ఎదురు కాలేదు. టౌన్‌కి ఏడు కిలోమీటర్ల దూరంలోని ఒక లూప్ లైన్‌లో మహానాడు ఏర్పాటు చేయడం వల్ల కడప ప్రజలు ఈ మూడు రోజులు ట్రాఫిక్ సమస్య వల్ల ఇబ్బందులు పడలేదు. ఈ మహానాడు ప్రత్యేకతల్లో ఇదొకటిగా చెప్పుకోవచ్చు.ఈ మహానాడులో కడప, రాయలసీమ అభివృద్ధికి పెద్దపేట వేసేలా నేతల ప్రసంగాలు సాగాయి. కడప స్టీల్ ప్లాంట్ పనులు మరో 10 రోజుల్లో మొదలుపెడతామని చంద్రబాబు స్వయంగా హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పోలవరం బనకచర్ల నదుల అనుసంధానంపై మరోసారి భరోసా ఇచ్చారు. అంతేకాదు మహానాడు సంప్రదాయానికి వ్యతిరేకంగా భోజనాల్లో రాయలసీమ ప్రజల కోసం నాన్ వెజ్ ను చేర్చారు. ఈసారి మహానాడు ఇంత సక్సెస్ కావడానికి ప్రధానమైన కారణం వాతావరణం. ఎన్టీఆర్ జన్మదినం మే 28 సందర్భంగా జరిగే మహానాడు ఎప్పుడూ వేసవి తాపానికి గురవుతూనే ఉంటుంది. రాజమండ్రి విజయవాడ ఒంగోలులో జరిగిన మహానాడు సమయంలో ఎండ వల్ల అందరూ తీవ్ర ఇబ్బందులు పాలయ్యారు. కానీ విచిత్రంగా ఈసారి కడప మహానాడుకు వాతావరణం పూర్తిగా అనుకూలించింది. 26వ తారీఖున వర్షం కురిసి నిర్వాహకులను భయపెట్టినా తర్వాత మూడు రోజులు ఆహ్లాదకర వాతావరణమే ఉండడంతో టిడిపి కార్యకర్తలు అందరూ చక్కటి వాతావరణంలో గడిపారు. వరుస స్పీచ్‌లు వినబడుతున్నా సభ ప్రాంగణం వదిలి ఎవరూ బయటికి వెళ్లలేదు. దానితో చివరి రోజున సభకు టిడిపి నేతలు ఊహించిన దానికంటే ఎక్కువ మంది పసుపు తమ్ముళ్లు బహిరంగ సభకు హాజరై మహానాడు ను సూపర్ సక్సెస్ చేశారని పార్టీ అధినాయకత్వం సంతృప్తి గా ఉంది.

# కడప కో రూల్.. విజయవాడ కో రూలా...






విజయవాడ, మే 30, ( వెలుతురు)

జిల్లాల పేర్ల వ్యవహారంలో వైసీపీ హయంలో జరిగిన పొరపాట్లే కూటమి ప్రభుత్వంలో కొనసాగుతున్నాయి. ప్రజల అభిప్రాయాలతో సంబంధం లేకుండా జిల్లాల విభజన, వాటి పేర్లను నిర్ణయిస్తూ గత ప్రభుత్వం చేసిన తప్పుల్ని కూటమి ప్రభుత్వం సరిచేసే ప్రయత్నాలు చేయడం లేదు.వైసీపీ హయాంలో జిల్లాల విభజన, జిల్లాల పేర్ల మార్పులు విషయంలో నాటి ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించింది. చారిత్రక నేపథ్యం, పురాతన వారసత్వం, స్థానిక ప్రజల మనోభావాలను పట్టించుకోకుండా రాజకీయ కారణాలతో జిల్లాల విభజన ఎడాపెడా చే సేశారు.ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో అప్పట్లో కొందరు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. కొత్త జిల్లాల ఏర్పాటుపై కసరత్తు ప్రారంభించినపుడు ప్రధానంగా లోక్‌సభ నియోజక వర్గాలను ప్రాతిపదికగా చేసుకున్నారు. కడపను వైఎస్సార్ కడపగా మార్చిన ప్రభుత్వం ఎన్టీఆర్ జిల్లాను మాత్రం విస్మరించింది.ఈ క్రమంలో జిల్లాలు, స్థానిక మండలాల్లోని గ్రామాల్లో ప్రజలకు ఉన్న అనుబంధాలను పోగొట్టుకోవాల్సి వచ్చింది. పార్లమెంటు నియోజక వర్గాలు వేర్వేరుగా ఉన్నా ఉమ్మడి జిల్లాలకు మాత్రం ఐదారు దశాబ్దాలుగా కొనసాగుతూ వచ్చాయి. జిల్లాల సరిహద్దుల విభజనలో ఏకపక్షంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి.ఒక్కో జిల్లాలో సగటున 16-17 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉండేవి. ఉదాహరణకు ఉమ్మడి కృష్ణా జిల్లాలో తూర్పు కృష్ణాలోని మచిలీపట్నం పార్లమెంటు నియోజక వర్గం పరిధిలో 7 సెగ్మెంట్లు, విజయవాడ పార్లమెంటు పరిధిలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉండేవి.జిల్లాల ఏర్పాటులో తూర్పు కృష్ణాను కృష్ణా జిల్లాగా, విజయవాడను ఎన్టీఆర్ జిల్లాగా విభజించారు. జిల్లాలోని కైకలూరు, నూజివీడు అసెంబ్లీ నియోజక వర్గాలు ఏలూరు పార్లమెంటు పరిధిలో ఉండేవి. దీంతో ఆ రెండు నియోజక వర్గాలను ఏలూరు జిల్లాలో కలిపేశారు. దీంతో కొల్లేరు ప్రాంతానికి కృష్ణా జిల్లాతో ఉన్న బంధం తెగిపోయింది. నూజివీడును విజయవాడకు దూరం చేసేశారు. చివరకు విజయవాడ నగరం పక్కనే ఉండే గన్నవరం విమానాశ్రయం కూడా కృష్ణా జిల్లాలో కలిసిపోయింది.విజయవాడ పార్లమెంటు నియోజక వర్గం పరిధిలో ఉన్న విజయవాడ తూర్పు, సెంట్రల్, పశ్చిమ నియోజక వర్గాలతో పాటు మైలవరం, తిరువూరు, జగ్గయ్యపేట, నందిగామ నియోజక వర్గాలతో ఎన్టీఆర్ జిల్లాగా కొత్త జిల్లాను వైసీపీ ప్రభుత్వం ప్రకటించింది.విజయవాడ నగరానికి ఉన్న ఘనకీర్తిని మసకబార్చేలా వ్యవహరించారు. చారిత్రకంగా నదీతీరాల్లో విలసిల్లిన నగరాల్లో విజయవాడ ఒకటి. అందుబాటులో ఉన్న శాసనాల్లో శాతవాహనుల కాలం నుంచి విజయవాడ ప్రస్తావన చరిత్రలో ఉంది. కృష్ణానదికి ఉత్తరం వైపున ఉన్న విజయవాడ నగరం ప్రస్తావన అనే శాసనాల్లో వెలుగు చూసింది. చరిత్రలో కృష్ణానదీ తీరంలో విలసిల్లిన విజయవాడ నగరం ఘనమైన వారసత్వాన్ని లేకుండా చేశారు. రాజకీయంగా ప్రత్యర్థుల్ని ఇరకాటంలో పెట్టడానికే ఎన్టీఆర్ పేరును జిల్లాకు పెట్టేశారు.ఆంధ్రప్రదేశ్ చరిత్రలో విజయవాడ ప్రస్తావన శాతవాహనుల కాలం నుంచి శాసనాల్లో కనిపిస్తుంది. అయా కాలాలను బట్టి రకరకాల పేర్లతో విజయవాడ నగరాన్ని శాసనాల్లో ప్రస్తావించారు.అందుబాటులో ఉన్న చరిత్ర ఆధారాలతో మధ్యాంధ్ర యుగంలో ప్రముఖ శైవమత క్షేత్రాల్లో ఒకటిగా విజయవాడ నగరం ప్రసిద్ధి పొందింది. బెజవాడ పేరును ప్రస్తావిస్తూ ఆయా కాలాల్లో పాలకులు, మాండలీకులు నుంచి సామాన్యుల వరకు వేయించిన శాసనాల్లో విజయవాడ పేరును పలు రకాలుగా పేర్కొన్నారు.ఇలా బెజవాడచారిత్రకంగా ఇన్ని విధాలుగా వ్యవహరించబడి, చివరికి విజయవాడగా ప్రసిద్ధిపొందింది.ఇవి కాకుండా అమ్మవారిని కొలువైన బెజవాడను బీజవాటిక, బీజపురి, బెజ్జంవాడ, చోళరాజేంద్రపురం, అర్జునపురి, ఆంగ్లేయుల పాలనలో బ్లేజ్‌వాడగా కూడా పేర్కొన్నారు. బెజవాడ ఎండల్ని తాళలేక ఆంగ్లేయులు బ్లేజ్‌వాడగా పేర్కొన్నప్పటికీ బెజవాడ నామానికి దానికి సంబంధం లేదు.జిల్లాల విభజన సమయంలో ప్రజాభిప్రాయాన్ని సేకరించిన సమయంలో విజయవాడ జిల్లాగా ప్రకటించాలని స్థానికులు, విద్యావంతులు పెద్ద ఎత్తున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అప్పట్లో దానిని వైసీపీ ఖాతరు చేయలేదు. రాజకీయ కారణాలతో టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరు తారక రామారావు పేరుతో జిల్లాను ఏర్పాటు చేశారు. అప్పటికే వైసీపీ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను తొలగించుకునే క్రమంలో ఎన్టీఆర్ పేరుతో జిల్లా పేరును ప్రకటించారనే విమర్శలు కూడా ఉన్నాయి. ఎన్టీఆర్ జన్మించిన కృష్ణా జిల్లాకు ఆయన పేరు పెట్టాల్సి ఉన్నా అప్పట్లో జగన్ ప్రభుత్వం అలా చేయలేదు.ఏపీలో టంగుటూరి ప్రకాశం పంతులు పేరుతో ప్రకాశం జిల్లా, అమరజీవి పొట్టి శ్రీరాములు పేరుతో ఎస్పీఎస్సార్ నెల్లూరు జిల్లాలు ఉన్నాయి. మాజీ సీఎం వైఎస్ మరణం తర్వాత కడప జిల్లా పేరుకు ముందు వైఎస్సార్ పేరును చేర్చారు. జిల్లాల పునర్విభజన సమయంలో వైఎస్సార్ కడప కాస్త వైఎస్సార్ జిల్లాగా మారింది. విజయవాడ పార్లమెంటు నియోజక వర్గం పరిధిలో ఏర్పాటైన జిల్లాకు మాత్రం ఎన్టీఆర్ పేరును పెట్టారు. మిగిలిన చోట్ల పార్లమెంటు నియోజక వర్గ కేంద్రాలతోనే జిల్లాలు ఏర్పాటు చేశారు. దీనిపై అభ్యంతరాలు వ్యక్తమైనా నాటి ప్రభుత్వం ఖాతరు చేయలేదు.కడపలో మహానాడు కార్యక్రమం ప్రారంభించడానికి ఒక్క రోజు ముందే వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడపగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్టీఆర్ జిల్లా పేరు విషయంలో మాత్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఒకప్పుడు విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న విజయవాడ విమానాశ్రయాన్ని కూడా పక్క జిల్లాలోకి వెళ్లిపోయింది. కూటమి ప్రభుత్వంలో జిల్లా సరిహద్దులు, పేరు విషయంలో చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తులు వచ్చినా పరిష్కృతం కాలేదు.జిల్లా పేర్లు మార్పు వెనుక ప్రభుత్వానికి దురుద్దేశాలు లేకుంటే,సెంటిమెంట్ ప్రకారం పాత జిల్లా పేర్లు కొనసాగించాలని కోరిక ఉంటే, విజయవాడ నగరానికి %చీ=% జిల్లాగా కాకుండా, ఎన్టీఆర్ విజయవాడ జిల్లాగా పేరు మార్చాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల డిమాండ్ చేశారు. వైఎస్సార్ జిల్లా వైఎస్సార్ కడప జిల్లాగా మార్చినప్పుడు .. ఎన్టీఆర్ జిల్లాను NTR విజయవాడ జిల్లాగా మారిస్తే తప్పేంటని షర్మిల ప్రశ్నించారు.

# 12లోపు 15 వేలు

ఒంగోలు, మే 30, ( వెలుతురు)

తల్లికి వందనం పథకం అమలుపై కడప మహానాడులో సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. బడులు తెరిచే లోపే ఈ స్కీమ్ ను అమలు చేస్తామన్నారాయన. ఇంట్లో ఎందరు పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం చెల్లిస్తామని మరోసారి స్పష్టం చేశారు చంద్రబాబు. ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక సీమ్స్ లో తల్లికి వందనం ఒకటి. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి 'తల్లికి వందనం' పథకం ద్వారా రూ.15వేల ఆర్థిక సాయం అందిస్తామంది. ఈ పథకాన్ని పాఠశాలల ప్రారంభానికి ముందే అమలు చేయాలని కూటమి సర్కార్ భావిస్తోందిజూన్ లో స్కూల్స్ తెరుచుకుంటాయి. ఆ లోపే అనగా జూన్ 12న ఈ పథకాన్ని అమలు చేయబోతున్నట్లు చంద్రబాబు స్పష్టం చేశారు. ఇన్నాళ్లు తల్లికి వందనం పథకం డబ్బులు ఎప్పుడు వస్తాయోనని ఎదురు చూస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఊరట లభించినట్లయింది. సీఎం చంద్రబాబే స్వయంగా జూన్ లో పథకాన్ని అమలు చేస్తామని చెప్పడంతో వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.తల్లికి వందనం స్కీమ్ ద్వారా ప్రతీ విద్యార్థికి సంవత్సరానికి రూ.15వేలు చొప్పున ఇస్తామని ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఇస్తామని చెప్పారు. దీంతో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకూ.. అంటే ఇంటర్ వరకూ చదివే పిల్లలందరికీ రూ.15వేలు చొప్పున వారి తల్లుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతుంది.తల్లికి వందనం పథకం అమలు కోసం 2025-26 బడ్జెట్‌లో ప్రభుత్వం.. రూ.9407 కోట్లు కేటాయింపులు చేసింది. 2024-25 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో దాదాపు 81 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇందులో సుమారు 69.16 లక్షల మంది ఈ పథకానికి అర్హులని విద్యాశాఖ తేల్చింది. తల్లికి వందనం పథకానికి అర్హులు కావాలంటే.. విద్యార్థులు కచ్చితంగా 75 శాతం అటెండెన్స్ నిబంధన పాటించాల్సి ఉంటుందని అధికారులు అంటున్నారు. వారికే దీన్ని వర్తింపజేయనున్నారని సమాచారం. వైసీపీ సర్కార్ అమ్మఒడి పేరుతో ఈ స్కీమ్ ను అమలు చేసింది. ఇంట్లో చదువుకునే విద్యార్థులు ఎంతమంది ఉన్నా.. ఒకరు మాత్రమే ఈ పథకానికి అర్హులు. తాము అధికారంలోకి వచ్చాక ఇంట్లో చదువుకునే విద్యార్థులు ఎంతమంది ఉన్నా వారందరికీ తల్లికి వందనం కింద రూ.15వేలు సాయం చేస్తామని హామీ ఇచ్చారు చంద్రబాబు. విద్యా వ్యవస్థను మెరుగుపరిచేలా, ఆర్థిక ఇబ్బందులతో విద్యార్థి చదువు ఆపేయకుండా ఈ స్కీమ్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com